అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నవతెలంగాణ 2015-2023 ANNIVERSARY CELEBRATIONS
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు 15th Aug
స్వాతంత్ర్య దినోత్సవ మరియు వార్షికోత్సవ ప్రత్యేక సంచిక - కరీంనగర్ జిల్లా
08 పేజీలు | మంగళవారం 15 ఆగస్టు 2023 | www.navatelangana.com

నిజాయితీ, నిబద్ధతతే పునాదులుగా పయనం

- ప్రజల దృష్టితోనే వార్తా విశ్లేషణలు, వ్యాఖ్యానాలు
- ప్రజాస్వామ్యం, లౌకికవిలువలకు కట్టుబడే వార్తాకథనాలు
- ఆర్థికంగా, అట్టడుగున్న ప్రజల గొంతుకగా నిలుస్తున్న వెలుగుదీపిక
- 'ప్రజాశక్తి' వారసత్వాన్నిపునికి పుచ్చుకుని 8వసంతాలు పూర్తి చేసుకున్న పత్రిక

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

నేటి పరిస్థితుల్లో మీడియా కొంతపుంతలు తొక్కుతోంది. ఒకప్పుడు పత్రికలంటే జనం గొంతును వినిపించి.. పాలకుల మెడలు వంచి ప్రజాస్వామ్య, లౌకికవిలువలకు రక్షణ కవచంగా నిలిచాయి. ఆ రోజుల నుంచి గుక్కతిప్పు కోలేనంత వేగంగా, పాత్రికేయత కంటే పెట్టుబడిదే పైచేయిగా మారిన మీడియా రంగం కార్పొరేట్ల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయింది. తమ బొక్కసాల్లో మూలుగుతున్న మూటలను, పలుకుబడిని రంగంలోకి దించి ఇతర మీడియా సంస్థలను దెబ్బకొట్టే ప్రక్రియ నుంచి ప్రజలను గ్లోబల్ ప్రచార మాధ్యమాల చట్రంలో ఇరికించేలా పాత్రికేయ నిబద్ధతను మృగ్యం చేస్తున్న రోజులకు తీసుకొచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లోనే 'ప్రతి అక్షరం.. ప్రజల పక్షం' అన్న నినాదంతో 40ఏండ్లపైబడి ప్రజల గొంతుకను వినిపించిన 'ప్రజాశక్తి' వారసత్వాన్ని పునికిపుచ్చుకుని 'అనుదినం.. జనస్వరం' అంటూ స్వరాష్ట్రంలో 'నవతెలంగాణ'గా బయలుదేరి జనం గొంతుక నిలుస్తోంది. ఆర్థికంగా, అట్టడుగున్న ప్రజల గొంతును వినిపిస్తూ నేడు 8 వసంతాలు పూర్తి చేసుకుంది.

పత్రికారంగంలో భీష్మ పితామహులైన ఎం.చలపతిరావులాంటి వారు పత్రికలను గొలుసుకట్టు వ్యాపార సంస్థల కబంధ హస్తాల నుంచి విముక్తి చేయాలని సూచించారు. అలా చేయలేకపోతే పత్రికా స్వేచ్ఛ బతికిబట్టకట్టజాలదని ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చారు. వారి మాటలు అక్షర సత్యాలు. వారి ఆశయాలకు, ఆకాంక్షలకు భిన్నమైన పరిణామాలు

2లో..

జెండా పండగ రోజు సగటు మనిషి ఆలోచనలు



స్వాతంత్ర్య వేడుకలు జరుపుకునే వేళ సగటు పౌరుడి మనసులో వుండే ఆలోచనలేమిటి? సాధారణ భారతీయుడు ఈ రోజును పండగగానే చూస్తున్నాడా? మనసు నిండా దేశభక్తి నిండి వుందా? ప్రధాన మంత్రి ఎర్ర కోట నుంచి హావభావాలతో చేసే ప్రసంగం సగటు పౌరుడికి అర్థమవుతుందా లేక ఊకదంపుడు ఉపన్యాసంగానే మిగిలిపోతుందా? సగటు పౌరుడు అంటే ఎవరు? ఎవరి మొఖానా సగటు పౌరుడు అని రాసి వుండదు. మీరు, నేను అందరం సగటు పౌరులమే (పండితులైనా, పామరులైనా, కిసాన్ అయినా, జవాన్ అయినా, ఆఫీసరైనా, గుమాస్తా అయినా). సంపాదనలో తారతమ్యాలు వుండొచ్చు. జీవన విధానంలో మార్పులు వుండవచ్చు. కానీ అందరం సామాన్య మనుషులమే. అందరి ఆశలు, ఆకాంక్షలు దాదాపుగా ఒకటే. అది ఎవరి స్థాయికి తగ్గట్టు వారు మెరుగైన జీవితం కోసం పడే ఆరాటం, చేసే పోరాటం. అదే జీవన తరంగం. కొద్ది మంది ఈ పోరాటంలో నెగ్గుతారు, ఈ ఆరాతో కోట్లతోనే అశువులు బాస్తున్నారు.

మన దేశంలో చాలా వరకు ప్రభుత్వమే శాసిస్తుంది. అభివృద్ధి కుంటుపడకుండా, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడమే ప్రధాన ధ్యేయంగా చెబుతుంది ప్రభుత్వం. సంక్షేమం అంటే ప్రభుత్వానికి పెద్ద పాత్ర ఉందని అర్థం. సంక్షేమం అనగానే మనకి గుర్తొచ్చేది బడుగు బలహీన వర్గాల ప్రజలు. ప్రజలందరి సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమే అయినా సంక్షేమం అనగానే సమాజంలో అట్టడుగు వర్గాల వారే మొదటి ధ్యేయం. ఈ వర్గాల వారికి కనీస అవసరాలు తీర్చుకునే శక్తి ఉండదు. ఎందుకంటే వీరు కడు పేదరికంలో బతుకు బండిని నెట్టుకొస్తుంటారు. చదువు వుండదు, ఆస్తిపాస్తులు వీరు ఎరుగరు. కడుపు నిండా తిండి, ఒంటి నిండా బట్ట, తల దాచుకోవడానికి నీడ అనేవి సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నెరవేరని కనీస కోరికలు. ఏ ప్రభుత్వమైనా వీరి సంక్షేమానికే పాటుపడుతున్నామనీ, వీరి అభివద్ధికి పెద్ద పీట వేస్తున్నామని చెబుతోంది. కానీ అది ఆచరణలో ఏ మాత్రం సాధ్యమైంది, ఎంత మందికి చేయూతనిచ్చింది ?

స్వతంత్ర దినోత్సవం నాడు పొద్దున్నే ప్రధాన మంత్రి ఎర్ర కోట మీద నుంచి దేశ ప్రజలనుద్దేశించి రాచరికాన్ని తలపించే రీతిలో ఉపన్యసిస్తారు. దేశం సాధించిన ప్రగతి, సాధించవలసిన లక్ష్యాలు, సమస్యల మీద మాట్లాడతారు. తన సారథ్యంలో ప్రభుత్వం సాధించిన ఘనత గురించి గొప్పగా చెబుతారు. కానీ ఈ ఉపన్యాసంతో ఎంతమంది కనెక్ట్ అవుతారు? సాధారణ పౌరుడు ఏమి ఆలోచిస్తాడు? మన స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలా? ప్రధాని చెప్తున్న ప్రగతా? దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లా? నిత్య జీవితంలో ఎదురయ్యే ఇక్కట్లా? సామాన్య మనిషి ఆశలు, ఆకాంక్షలు పాలకులకు అర్థమవుతాయా? తన అభిప్రాయాలు పాలకులకు తెలిపే అవకాశం సగటు మనిషికి వుందా? తన వేదన ఎవరికి నివేదన చేయగలడు? తన ఆవేదనను ఎవరు ఆలకిస్తారు? తన మనోవేదనను ఎవరు తీరుస్తారు ?

ఎర్రకోట నుంచి ప్రధాని వల్లె వేసే స్థితితో నిండిన ప్రగతి కబుర్లు, భావోద్వేగంతో చెప్పే అభివృద్ధి కథలకు, సగటు మనిషి జీవితానికి ఏమైనా సంబంధం వుందా? ప్రభుత్వ ప్రకటనల్లో, ప్రధానమంత్రి ఉపన్యాసంలో వృద్ధి రేటుతో సగటు మనిషి జీవితం మెరుగుపడిందా? ఇవి చాలామందిని వేధిస్తున్న ప్రశ్నలు. దీనికి ఎవరు సమాధానం ఇవ్వగలరు? వృద్ధి రేటుతో సగటు మనిషి జీవితంలో మార్పులు వచ్చాయి? ఇది చదువుకున్నవారికీ అర్థంగాని ప్రశ్న.ఏమి చదివారో చెప్పని

> **సాధారణ పౌరుడు ఏమి ఆలోచిస్తాడు? మన స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలా? ప్రధాని చెప్తున్న ప్రగతా? దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లా ? నిత్య జీవితంలో ఎదురయ్యే ఇక్కట్లా? సామాన్య మనిషి ఆశలు, ఆకాంక్షలు పాలకులకు అర్థమవుతాయా? తన అభిప్రాయాలు పాలకులకు తెలిపే అవకాశం సగటు మనిషికి వుందా? తన వేదన ఎవరికి నివేదన చేయగలడు ? తన ఆవేదనను ఎవరు ఆలకిస్తారు? తన మనోవేదనను ఎవరు తీరుస్తారు ?**

నాయకులకు ఏం అర్థమవుతుంది వృద్ధి రేటు కథ? మనం సాధించామని చెబుతున్న ప్రగతితో సామాన్యుడిలో రేపటి గురించిన అభద్రత తగ్గిందా? మనం సాధించిన అభివృద్ధితో నేడు సగటు మనిషి అన్నంలో టొమాటో పప్పు తినగలుగుతున్నాడా? ప్రగతి అంకెలు, వృద్ధి రేటు కథలూ ప్రజలకు అర్థం కాకపోవటానికి అసలు కారణం ఆ కథలు నిజ జీవితానికి కడు దూరంగా వుండటమే !

మనం స్వతంత్ర దేశంగా అభివృద్ధి చెందలేదని ఇక్కడ వాదన. స్వతంత్రం వచ్చిన నేటికీ మన దేశ స్థితిగతుల్లో ఉత్పత్తి మార్పు వచ్చిన మాట కాదనలేని నిజం. నదులకు ఆనకట్టలు కడుతున్నాము, విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాము, వ్యవసాయానికి సాగునీరు అందజేస్తాము. దేశంలో చాలా వరకు విద్యుత్ సదుపాయం విస్తరించింది. ఒకనాడు సంపన్నుల ఇంట వుండే వంటగ్యాస్ ఇప్పుడు అందరికీ అందుబాటులో వుంది (బండ ఖరీదు బండెడు భారంగా మారింది. అది వేరే విషయం). జాతీయ గుర్తింపును అభివృద్ధి చేసుకున్నాము. రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తు న్నాము. రాజధాని, శతాబ్ది, వందే భారత్ లాంటి అధునాతన రైళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నంతో నడుపుతోంది. విమానాశ్రయాలు కడుతున్నాం. అంతరిక్షంలోకి విదేశాల ఉపగ్రహాలను కూడా పంపే స్థాయికి ఎదిగాం. చందమామ మీద కాలు మోపాలని ఆశపడుతున్నాం. ఇంటర్నెట్ వాడుతున్నాం, ప్రపంచంలో ఏ మూల ఏం జరుగుతుందో ఇట్టే తెలుసుకోగలుగుతున్నాం. నేడు ప్రపంచం మన వాణి వింటుంది. ఇది గర్వించదగ్గ ప్రగతి. సందేహం లేదు. కానీ, ఇది స్వతంత్రం వచ్చినప్పటి నుంచి అన్ని ప్రభుత్వాల సమిష్టి కృషి ఫలితం. ఘనతను విస్మరించేవారు ఘనమైన చరిత్రను సృష్టించలేరన్నది చారిత్రక సత్యం.

మనం సాధించిన ప్రగతి సమాజంలో అట్టడుగు వర్గమైన రిక్షా కార్మికుడు, రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారి, నాలుగు ఇళ్లలో పాచి పని చేస్తే గానీ జరగుబాటు లేని 'పనిమనిషి', మురికివాడలో బతికే జీవి, రెక్కడితేగాని డొక్కాడని వ్యవసాయ కూలీ లాంటి కోట్లాది మంది ప్రజల జీవితాలను ఏ విధంగా ప్రభావితం చేయగలిగింది? ఈ ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానం లేదు. మన ప్రగతి ఫలాలు అట్టడుగు వర్గాలకు అందటం లేదన్న తర్వాత మనం అంగీకరించాలి. ముందు సమస్య ఉందని ఒప్పుకుంటేనేగదా సమస్యకు పరిష్కారం వెతకగలం. మనం సాధించిన అభివృద్ధి కొన్ని వర్గాలకే పరిమితమైంది. అన్ని వర్గాలవారికి ప్రగతి ఫలాలు అందించడంలో మనం విఫలమయ్యామని ఒప్పుకోవాలి. మనం మాట్లాడుకుంటున్న అట్టడుగు వర్గాల ప్రజలు వందే భారత్ రైలు ఎక్కగలరా? విమానాశ్రయం దరిదాపులకు పోగలరా? జాతీయ జాబితాలో కార్ల మీద తిరగగలరా? వీరికి ఆధునిక వైద్యం ఉందా? ఆధునిక విద్య అందుబాటులో ఉందా? విద్య వలన దిగువ మధ్య తరగతి వారు కొందరు మధ్య తరగతిలో కలిసిపోయారు, మధ్య తరగతివారు కొందరు మధ్యతరగతిలో కలిసిపోయారు, బ్యాంకు మధ్యతరగతి వారు కొందరు సంపన్నుల్లో కలిసిపోయారు, బ్యాంకు సంపన్నుల్లో కొందరు మోసం చేసి దేశం వదిలి పారిపోయారు! మరి కొందరు దేశంలోనే వుండి అధికార పార్టీలో చేరి వారి నేరాలను కడిగేసుకున్నారు! ఇదే కదా మన ప్రగతి కథ! విద్య వలన అట్టడుగు వర్గాలు ఇంకా తమ స్థితిగతులను మార్చుకోలేక పోతున్నాయి. మరి, అట్టడుగు వర్గాలకు చెందిన కోట్లాదిమంది ప్రజలు ప్రభుత్వ ప్రగతి నివేదికలతో ఏ విధంగా కనెక్ట్ అవుతారు? అధికారులు పేదలను సంప్రదించకుండా, పేదలతో నిమిత్తం లేకుండా పేదరిక నిర్మూలన కోసం ఎక్కడో దూరాన ఏసీ గదుల్లో కూర్చొని పథకాలు రచిస్తే పేదరికాన్ని ఎలా ఓడించాలి? నిజానికి, సమాజంలో పేదరికం ఉండటం పాలకులకు అవసరం. పేదరికం ఉంటేనేగదా దానిని నిర్మూలించేది? మన పాలకులకు పేదరికాన్ని కాపాడటం చాలా అవసరం !

అట్టడుగు వర్గాలవారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు రూపొందించామని అదేపనిగా నాయకులు, అధికారులు. కానీ ఈ పథకాలకూ వీటిని ఉద్దేశించిన ప్రజలకు మధ్య ఎంతో అంతరం వుంది. దీన్ని పూడ్చలేక పోతున్నాము. అందుకు కారణం పథకాలను రూపొంచేవారికి లబ్ధిదారుల అవసరాల పట్ల అవగాహన లేకపోవటమే. మన సమస్యలు అన్నిటికీ ఐఎస్ అధికారులే పరిష్కారం అనే ఆలోచన నుంచి బయటపడలేకపోతున్నాం. దానికి సమాధానం లేక విరుగుడుగా ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు వెదజల్లుతున్నాము. కొన్ని రోజుల్లో రాష్ట్రాల చట్ట సభలకు మరి కొద్ది రోజులు ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఆ తరువాత వచ్చే ఏడాది మొదటి సగభాగంలో పార్లమెంటుకు కూడా ఎన్నికలు వస్తాయి. డబ్బు పంపిణీ చేసే పండగ సీజను. ఇది హామీల సీజను కూడా. నది లేకపోయినా బ్రిడ్జి నిర్మిస్తామని హామీలు గుప్పించేవి రాబోయే రోజులు. పోయినసారి ఎన్నికలప్పుడు ఏం హామీలిచ్చారు, వాటిని ఏ మేరకు నెరవేర్చారు, ఇప్పుడు ఇచ్చే హామీలు నెరవేర్చటానికి వీలైనవా లేక స్వర్గానికి నిచ్చెనలేసే విధంగా ఉన్నాయా అని నిశితంగా పరిశీలించాల్సిన చైతన్యం మనకు ఉండాల్సిన సమయమిది. అందుకే ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమయం ప్రజలకు చాలా కీలకం. ఇప్పుడు గనక మనం జాగ్రత్త వహించకపోతే వచ్చే ఐదేండ్లు నోరు మెదిపే అవకాశముండదు. ఎందుకంటే మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజల నేతలను నిలదీసి అడగగలిగేది ఎన్నికలప్పుడే. ఓటును అమ్ముకుంటే నిలదీసి అడిగే నైతిక హక్కు వుండదు. ఐదు వేళ్లతో ఐదేండ్లు నోటికి తాళం వేసుకోవాల్సిందే !

మనకి ప్రజాస్వామ్యం కొత్త. రాజ్యాంగ పాలన కొత్త. రాజ్యాంగం, హక్కులు, బాధ్యతల గురించి లోతైన అవగాహన లేదు. పుట్టుకతోనే వివక్షను వారసత్వపు బహుమతిగా పొందే వ్యవస్థ మనది. మనిషిని మనిషిగా గౌరవించి, బాధ్యతలు తెలుసుకొని, హక్కులను, కాపాడుకుంటామో అప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండగ. మన ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వం మధ్య అంతరం తగ్గుతుంది. అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయి. ప్రజల స్వతంత్ర దినోత్సవ వేడుకలు, గణతంత్ర దినోత్సవ వేడుకలకు నిండు మనసుతో సులభంగా కనెక్ట్ అవుతారు. మనలో జాతీయతా వాదాన్ని బలపరచటానికి, ప్రపంచంలో మనం గౌరవప్రదమైన స్థానం పొందటానికి ఇదే సరైన మార్గం. అంతేగానీ ప్రజలు పేదరికం నుంచి బయట పడాలని కోరుతుంటే పాలకులేమో అయోధ్యలో మందిరం నిర్మిస్తాం, ఆర్టికల్ 370ని రద్దు చేశాం, ఏకరూప పౌర స్మృతిని తెస్తాం, హిందీని బలవంతంగా నేర్పుతాం...అనేది వితండ వాదం. ఇవి అనుత్పాదక అంశాలు. వీటివలన ఎవరి కడుపూ నిండదు. ఈ ఉన్మాదంతో జాతీయతా భావం బలపడు తుందా, పలచబడుతుందా? ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. భారత్ అనేది ఒక వైవిధ్యభరితమైన భావన. విభిన్న జీవన విధానాలు విలసిల్లుతున్న ఈ భరత భూమి మీద రాజ్య విధానం ఎవరి గౌరవానికీ భంగం కలిగేలా వుండదు అన్న విశ్వాసాన్ని ప్రజల్లో నింపడం చాలా అవసరం. అప్పుడే మనం ఒక జాతిగా ఐకమత్యంతో ముందుకెళతాం. కానీ పాలకులు దీన్ని అర్థం చేసుకోవటం లేదు. ఈ సత్యాన్ని అర్థం చేసుకోవటంలోనే వుంది ప్రజాస్వామ్యానికి అర్థం, పరమార్థం. అప్పుడే మువ్వన్నెల జండాకి గౌరవం, జాతికి గర్వం. ఇదే నేడు సగటు మనిషి మదిలో మెదిలే ఆలోచన. ఈ వ్యాసానికి నేపథ్యం కూడా సగటు మనిషి ఆలోచనలే. కానీ పాలకులు దీన్ని అర్థం చేసుకోవటం లేదు. ఈ సత్యాన్ని అర్థం చేసుకోవటంలోనే వుంది ప్రజాస్వామ్యానికి అర్థం, పరమార్థం. అప్పుడే మువ్వన్నెల జండాకి గౌరవం, జాతికి గర్వం.

- గుమ్మడిదల రంగారావు
(వ్యాసకర్త లోక్‌సభ సచివాలయం మాజీ డైరెక్టర్)

నిజాయితీ, నిబద్ధతతే పునాదులుగా పయనం

▸ మొదటిపేజీ తరువాయి

చోటుచేసుకున్నాయి. పత్రికాముఖంగా ప్రజలకు, దేశానికి సేవ చేయాలనే ఉదాత్త ఆశయాలకు సెలవుచీటీ ఇచ్చిన బడా పరిశ్రమాధిపతులు జర్నలిజం ముసుగులో తమ ధనార్జనకు, పదవుల సంపాదనకు, ఇతర వ్యాపారాల లాభార్జనకు మీడియా సాధనాలను ఉపయోగించడం నేటి సంస్కృతిగా మారింది. మరోవైపు మీడియా యాజమాన్యాలు తమ విధేయతలనూ రాత్రికి రాత్రి మార్చుకొంటున్న పరిస్థితులూ నెలకొన్నాయి. ఇప్పుడున్న ఆర్థిక సంస్కరణల యుగంలో ఫైనాన్స్ పెట్టుబడులు, లాభాలను బట్టి తమ దిశను ఎప్పుడంటే అప్పుడు మార్చుకొంటున్న దారిలోనే మీడియా సంస్థలూ నడుస్తున్నాయి. పర్యవసానంగా మీడియాలో వెలువడే పరస్పర విరుద్ధ వార్తలు, విశ్లేషణలు సామాన్య పాఠకులను గందరగోళానికి గురి చేస్తున్నాయి.

ప్రజల కోణంలోనే 'నవతెలంగాణ' ప్రయాణం

కోట్లు కుమ్మరిస్తేగానీ లభించని ఆధునిక టెక్నాలజీతో మూల మూలన ఉన్న పాఠకుడిని చేరుకోవాలనే వ్యూహంతో విస్తరిస్తున్న కార్పొరేట్ మీడియా సంస్థలు తమ ముద్రణా కేంద్రాలు, పత్రికలను మోసుకెళ్లే వాహనాలు, వాటి ఖర్చుకయ్యే భారీ పెట్టుబడులు ప్రజల గొంతుకను వినిపించాలనుకునే సంస్థల పాలిట యమపాశాలయ్యాయి. నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా న్యూస్ ప్రింట్ ధరలపైనా పాలకులు టాక్స్‌లుపెంచారు. దీంతో పత్రికలు ముద్రించడానికి అవసరమైన కాగితం ధర ఎప్పుడు పెరుగుతుందో తెలియని స్థితి ఏర్పడింది. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో ప్రజలిచ్చే ఆర్థిక వనరులతోనే 'అనుదినం.. జనం స్వరం' అన్న ధ్యేయంతో 'నవతెలంగాణ' పురోగమిస్తోంది. ఎలాంటి సెన్సేషనలిజానికీ స్పేస్ ఇవ్వకుండా వార్తలను యథాతథంగా ప్రజల దృష్టితో ప్రచురిస్తూ వార్తా విశ్లేషణలు, వ్యాఖ్యానాలు అందిస్తోంది. కేవలం ప్రజలు, శ్రేయోభిలాషుల మన్ననలు, వారి ఆర్థిక తోడ్పాటుతో 'నవతెలంగాణ' ప్రస్థానం సాగిస్తోంది. కరోనా సృష్టించిన ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకునీ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది త్యాగాలకోర్చి ప్రజల గొంతును కాపాడేందుకు ఒక యజ్ఞమే చేసి తనకంటూ ఓ ప్రస్థానాన్ని చాటుకుంటూ వస్తోంది.

భారత రాజ్యాంగ విలువలు - కమ్యూనిస్టుల పాత్ర

స్వాతంత్ర్యానంతరం మన దేశ పాలనకు దిక్సూచిగా రూపొందించబడిన భారత రాజ్యాంగం నేడు ప్రమాదంలో పడుతోంది. ఆనాడు డా॥ బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగ పరిషత్ అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, అనేక చర్చలు, మేధోమధనం జరిపి రాజ్యాంగాన్ని రూపొందించింది.

ప్రస్తుత బీజేపీ పాలనలో మన రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదమేర్పడింది. వాస్తవానికి రాజ్యాంగ రూపకల్పన సమయంలోనే వివిధ పార్టీలు అభిప్రాయాలు చెప్పే సందర్భంలో ఆనాటి జనసంఘ్, ఆర్ఎస్ఎస్‌లు 'కొత్తగా రాజ్యాంగ రచన అవసరం లేదనీ, మనుధర్మశాస్త్రాన్నే మన రాజ్యాంగంగా ప్రకటించాలని' చెప్పిన విషయాన్ని మనం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. ఆనాటి నుండి కూడా ఆ పార్టీ రాజ్యాంగంలో ఉన్న మౌలిక విలువలను, దాని లౌకిక స్వభావాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నది. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిదేండ్ల కాలంలో, ముఖ్యంగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగంపై దాడి తీవ్రమైంది. రాజ్యాంగానికి విరుద్ధంగా పార్లమెంట్‌లో నిర్ణయాలు జరుగుతున్నాయి. వాటిని సవాల్ చేస్తే కోర్టులు విచారించే పరిస్థితి లేదు. రాజ్యాంగ స్వతంత్ర సంస్థలైన రిజర్వ్‌బ్యాంక్, కాగ్, ఈడీ, సీబీఐ తదితర సంస్థలన్నీ రాజకీయ వత్తిడిలకులోనై పాలకులకు జీహుజూర్ అనే పరిస్థితిలు దాపురించాయి. మన రాజ్యాంగం బూర్జువా-భూస్వామ్య పాలనకు అనువైన రాజ్యాంగమే. అందులో సందేహంలేదు. రాజ్యాంగ లక్ష్యంగా ఉన్న సోషలిస్టు సమాజాన్ని ఆవిష్కరించాలంటే ఈ రాజ్యాంగం స్థానంలో మరింత పురోగామి భావాలతో నూతన రాజ్యాంగాన్ని అభివృద్ధి పర్చుకోవల్సి ఉంటుంది. కానీ ఇప్పుడున్న రాజ్యాంగమే ప్రమాదంలో పడుతున్న సందర్భం ఇది. ప్రస్తుతం అమలులో ఉన్న కనీస బూర్జువా ప్రజాస్వామ్య విలువలు కూడా నాశనమైతే మన ప్రజలు మరింత దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందువల్ల ప్రస్తుత రాజ్యాంగాన్ని, దాని మౌలిక విలువలను కాపాడుకోవాల్సిన దేశభక్తియుత కర్తవ్యం మనందరిపైన ఉంది.

రాజ్యాంగ మౌలిక విలువలు

మన దేశ ఆధునికతకు పునాదిగా మన రాజ్యాంగం ఉంది. అనేక అభ్యుదయ, పురోగామి లక్ష్యాలు, విధులు, భాధ్యతలు అందులో చెప్పబడ్డాయి. మొత్తం రాజ్యాంగ ముఖ్యమైన సారాంశంగా నాలుగు అంశాలు మనం చెప్పవచ్చు. 1. లౌకిక ప్రజాసామ్యం 2. ఆర్థిక సార్వభౌమత్వం 3. సామాజిక న్యాయం 4. ఫెడరల్ వ్యవస్థ (రాష్ట్రాల హక్కులు). ఈ నాలుగింటిపైనా ప్రస్తుతం ప్రమాదకర దాడి సాగుతోంది.

1. లౌకిక ప్రజాస్వామ్యం : లౌకికత్వం అంటే అన్ని మతాలను సమానంగా చూడటం అని కాదు. మతాలను, మత సంప్రదాయాలను అనుసరించటానికి వ్యక్తులకు స్వేచ్ఛ యిస్తూనే రాజకీయాలు, ప్రభుత్వపాలన, విధ్యాభోధన ఈ మూడు అంశాలను మతాలకతీతంగా నిర్వహించటం నిజమైన లౌకిక విధానం. ఎందుకంటే మన 140కోట్ల మంది ప్రజల్లో అనేక మతాలు ఉన్నాయి. ప్రజలందరికీ సంభందించిన ప్రభుత్వ పాలనగానీ, రాజకీయపార్టీ విధానాలుగానీ, విధ్యా విధానంగానీ ఒక మతానికి ప్రాధాన్యత ఇవ్వటం ప్రారంభిస్తే మిగతా ప్రజలు ఈ దేశాన్ని తమదిగా భావించలేరు. ఇప్పటికే ప్రజాస్వామ్యంలో కీలకమైన వాక్సభాపత్రికా స్వాతంత్ర్యాలు మృగ్యమవుతున్నాయి. పేస్‌బుక్, ట్విటర్‌లో పోస్టులు పెట్టినా రాజద్రోహంగా కేసులు వస్తున్నాయి. ప్రభుత్వాన్ని 'అసమర్థ ప్రభుత్వం' అని విమర్శించటం కూడా నేరమని నిర్ధారించిన



మన కేంద్ర ప్రభుత్వం ఇంకా రాజ్యాంగ విలువైన ప్రజాదస్వామ్యాన్ని పాటిస్తున్నదని ఎవరైనా భావించగలరా? ఆ విధంగా దేశ ఐక్యత, సమైక్యతలకు ప్రమాదం పెరుగుతోందని, ప్రజాస్వామ్యం ఉరికంభానికి ఎక్కించబడుతోందని మనం గమనించాలి.

2. ఆర్థిక సార్వభౌమత్వం : మన దేశంలోని ప్రజల అవసరాలన్నింటిలో... ఆహారం, బట్టలు, మందులు, ఇతర అనేక పారిశ్రామిక ఉత్పత్తులు, వస్తు, సేవలలో ఏ విదేశస్తులపైనా ఆధారపడకుండా మనమే స్వయం సమృద్ధి సాధించటం ఆర్థిక సార్వభౌమత్వం. అలాగే ప్రతి వ్యక్తి, కుటుంబమూ ఆ విధంగా ఎదగటం సోషలిస్టు విధానం. ఈ లక్ష్యాలు సాధించటానికి సాతంత్ర్యానంతరం కొంత కృషి జరిగి ఫలితాలు సాధించాము. కానీ 1990 నుండి సరళీకరణ విధానాలతో ఈ క్రమానికి గండి పడింది. జాతి సంపదలన్నీ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధానం పైచేయి సాధించింది. బీజేపీ పాలనలో ఇది మరింత పరాకాష్టకు చేరింది. ఇప్పుడు ముఖ్యమైన అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, రైళ్ల, విమానాలు, గనులు, అడవులు, భూమి, స్టీల్‌ప్యాక్టరీలు, భీమా సంస్థలతో సహా కార్పొరేట్ల వశం అవుతున్న తీరు మనం చూస్తున్నాం. అదికూడా తమకిష్టమైన పెట్టుబడుదారుల (క్రోనీలు - అదాని, అంబానీలు)కే మొత్తం జ్యేష్ట వాటాను కట్టబెట్టే వికృత రూపం మన ముందున్నది. ఇక ఇప్పటి వరకూ కాస్త స్వతంత్రంగా బతుకీడుస్తున్న వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు తీసుకు వచ్చిన వ్యవసాయ చట్టాల గురించి ఇంకా మనం మర్చిపోలేదు కదా. ఆ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది.

3. సామాజిక న్యాయం : బీజేపీ పాలనలో తీవ్ర అన్యాయాలకు గురైన అంశాలలో 'సామాజిక న్యాయం' ఒకటి. ఈ కాలంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయి. దళితులు, మైనారిటీలపై దాడులు ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయి. ఆహార అలవాట్లు, వస్త్రదారణ, యుక్తవయసులోని యువతీయువకుల హక్కులు నేరాలుగా మారిపోయాయి. భూమి, వేతనాలు, ఆత్మగౌరవం లాంటివి అంటరాని పదాలుగా మారిపోయాయి. ప్రయివేటు గుండాల దాడులు, ఖాప్ పంచాయతీలు, గ్రామీణ భూస్వామ్య రాజ్యాలు యదేచ్ఛగా వర్థిల్లుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ చట్టాలు అమలు లేదు. నిధుల కేటాయింపు నామమాత్రమైంది.

4. ఫెడరల్ వ్యవస్థ : రాజ్యాంగంలో దేశ వైశాల్యమూ, వైవిధ్యతను దృష్టిలో ఉంచుకుని, పాలన అనేది కేంద్రంతో పాటు రాష్ట్రాల ప్రాధాన్యతతో ఉండాలని చెప్పబడింది. ఇందుకోసం ఏ అంశాలు కేంద్రం అదీనం ఉండాలి, ఏ అంశాలు రాష్ట్రం అదీనంలో ఉండాలి, ఏఏ అంశాలు ఉభయులు సంప్రదించుకోవాల్సినవి అనేది స్పష్టంగా పేర్కొనబడింది. కానీ ఈ 76 సంవత్సరాల కాలంలో రాష్ట్రాల హక్కులు, అధికారాలన్నీ క్రమేణా కుదించబడుతుండగా, నేటి బీజేపీ పాలనలో రాష్ట్రాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజార్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా, పార్లమెంటులో చర్చే లేకుండా చట్టాలను మార్చేసింది.



సంపూర్ణ స్వాతంత్ర్యం : మన దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొదట డిమాండ్ చేసింది కమ్యూనిస్టులే. స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ చాలా కాలం వరకు భారతీయులకు ముఖ్యంగా పెట్టుబడిదారులకు కొన్ని హక్కులు, అవకాశాలు కల్పించాలని కోరారు తప్ప బ్రిటిష్ పాలనను వ్యతిరేకించలేదు. 1920లో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ 21లో జరిగిన గయ కాంగ్రెస్‌లో సంపూర్ణ స్వరాజ్యం కావాలనే తీర్మానం ప్రవేశపెట్టింది. కానీ కాంగ్రెస్ దానిని తిరస్కరించింది. ఆ తరువాత వరుసగా జరిగిన కాంగ్రెస్ మహాసభలలో కమ్యూనిస్టులు ఈ అంశంపై పోరాడుతూనే వచ్చారు. చివరకు 1937లో జరిగిన లాహెూర్ కాంగ్రెస్ సభలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయక తప్పలేదు.

లౌకిక ప్రజాస్వామ్యం : 1919లో జరిగిన జలియన్‌వాలాబాగ్ ఊచకోత తరువాత బ్రిటిష్ పాలకులు విభజించి పాలించాలనే కుతంత్రాన్ని పాటిస్తూ దేశంలో పెద్దయెత్తున మత కలహాలను రెచ్చగొట్టారు. ఆ తరువాత దేశం భారత్, పాకిస్థాన్‌లుగా విడిపోవటానికి కూడా బ్రిటిష్‌వారి ఈ కుట్రలే కారణం. సువిశాల భారత దేశంలో అనేక మతాలు కలిసి ఉండాల్సిన నేపథ్యంలో లౌకిక విధానమే ప్రభుత్వ విధానంగా ఉండాలని కమ్యూనిస్టులు ఆనాటి నుండీ పోరాడుతూ వచ్చారు. ఆ విధంగా లౌకిక ప్రజాస్వామ్యం అనేది ఒక ముఖ్యమైన విలువగా రాజ్యాంగంలో చేరింది.

ఆర్థిక సార్వభౌమత్వం: వెనకబడిన భారత ఆర్థిక వ్యవస్థను స్వయం సమృద్ధిగా అభివృద్ధి పర్చాలంటే పెట్టుబడిదారీ ఆదిపత్యం కాకుండా ప్రభుత్వ రంగం పాత్ర ప్రధానంగా ఉండాలనే వాదనను ఆనాడు కమ్యూనిస్టులు ముందుకు తెచ్చారు. వాస్తవానికి భారత పెట్టుబడిదారులు కూడా వారి ప్రయోజనాలకోసం ఈ విధానాన్నే సమర్థించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో భారీ పరిశ్రమలు నెలకొల్పటానికి, రైల్వేలు, విద్యుత్తు, స్టీల్ వగైరా రంగాలలో పెట్టుబడులు పెట్టేంత ఆర్థిక శక్తి ఆనాటి పెట్టుబడిదారులకు లేకపోయింది. అందువల్ల ప్రభుత్వం రంగాన్ని అభివృద్ధి పర్చాలని వారూ కోరుకున్నారు. ఆ తరువాత కాలంలో తమ చేతుల్లో భారీగా పెట్టుబడి పోగుబడ్డాక ఆ ప్రభుత్వ రంగాన్ని కాజేయటానికి తెగబడ్డారు.

సామాజిక న్యాయం : స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించింది పెట్టుబడిదారీ వర్గమే అయినా ఆ పోరాటంలో విశాల ప్రజానీకాన్ని సమీకరించే ఎజెండాను ముందుకు తెచ్చింది కమ్యూనిస్టులే. దళితులు, గిరిజనులు, మహిళల సమస్యలపై పెద్దయెత్తున పోరాటాలు కమ్యూనిస్టుల నాయకత్వంలో నడిచాయి. తెలంగాణలో భూమి, వెట్టి చాకిరీ సమస్యలపై సాగిన సాయుధ రైతాంగ పోరాటం, కేరళలో జరిగిన పున్నప్ర వాయిలార్ పోరాటం, బెంగాల్‌లో జరిగిన తెభాగా పోరాటం, మహారాష్ట్రలో జరిగిన వర్లీ ఆదివాసీ పోరాటాలు స్వాతంత్ర పోరాటంలో మహెూజ్వల ఘట్టాలు. బొంబాయి కేంద్రంగా కార్మికోద్యమం పెద్దయొత్తున రంగంలోకి వచ్చింది. సామాన్య ప్రజలందరూ సామాజిక సమస్యలపై ఉవ్వెత్తున కదిలిన ఈ పోరాటాలన్నీ కమ్యూనిస్టుల నాయకత్వంలోనే జరిగాయి.

ఫెడరల్ వ్యవస్థ : స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఇప్పటి రాష్ట్రాలు లేవు. ఆనాటికి బాంబే, మద్రాస్, కలకత్తా వగైరా కేంద్రాలుగా ప్రెసిడెన్సీలు ఉండేవి. అనేక భాషలు మాట్లాడే ప్రజలందరూ వాటిల్లో కలిసే ఉండేవారు. మన తెలంగాణ ఉన్న నిజాం సంస్థానంలో తెలంగాణతోపాటు కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలు కూడా కలిసి ఉన్నాయి. స్వాతంత్ర్యం పోరాటంలోనే భాషాప్రయుక్త రాష్ట్రాల డిమాండ్‌ను కమ్యూనిస్టులు ముందుకు తెచ్చారు. విశాలాంధ్ర, ఐక్య కేరళ, సంయుక్త మహారాష్ట్ర, బీహార్ ఉద్యమాలలో కమ్యూనిస్టులు కీలక పాత్ర వహించారు. కాంగ్రెస్‌పార్టీ చాలాకాలం దాకా ఈ డిమాండ్‌ను అంగీకరించలేదు. తరువాత అంగీకరించినా తాను అధికారంలోకి వచ్చాక పాటించలేదు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. రాష్ట్రాల హక్కులు, అధికారాల గురించి రాజ్యాంగంలో ప్రత్యేకంగా ప్రస్తావన చేయబడింది. మన దేశ వైవిధ్యం రీత్యా అన్ని రాష్ట్రాలకు ఒకే అభివృద్ధి నమూనాలు సాద్యపడవు. ఆయా రాష్ట్రాల ప్రత్యేకతలను బట్టి ప్రాధాన్యతలను నిర్ణయించుకోవాలి. అందువల్ల అత్యధిక అంశాలను రాష్ట్రాల పరిధిలోకి చేరుస్తూ రాజ్యాంగం రూపొందింది. కానీ కాలక్రమంలో రాష్ట్రాలను బలహీన పరుస్తూ కేంద్రంలో అధికారాలను కేంద్రీకరింపజేసే దోరణి బలపడింది. బీజేపీ పాలనలో ఈ దోరణి విపరీత స్థాయికి చేరింది.

రాజ్యాంగ మౌలిక స్వభావాన్నే తిరగదోడుతున్న బీజేపీ ప్రయత్నాలను అడ్డుకోవటం, లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సామాజిక న్యాయం, రాష్ట్రాల హక్కులు లాంటి ముఖ్యమైన రాజ్యాంగ విలువలను కాపాడుకోవటం నేటి మన కర్తవ్యం.

జెండాను గుండెల్లో ఎగరేద్దాం...

వందల సంవత్సరాల బానిస సంకెల్లనుండి విడిపడి 76సంవత్సరాల కిందట స్వాతంత్ర్య పతాకను ఎగరేసిన మన పూర్వీకుల ఘనతను స్మరించుకోవడం నేడు మనందరి కర్తవ్యం. మూడురంగుల జండా మన అస్తిత్వానికి ప్రతీక. ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్ అంటే ప్రస్తుత ఏలికలవలె కేవలం మూడురంగుల జండాను ఎగురేయడం, సంబరాలు చేసుకోవడం ఎంతమాత్రం కాదు. ఆ జండా రెపరెపల వెనుక దాగున్న లక్షలాది గుండెల తపనను, వేలాది జీవితాల త్యాగాలను గుర్తుచేసుకోవడం. మన స్వాతంత్రం ఎంతవిలువైనదో, రక్తతర్పణలు చేసిన నాటి త్యాగధనుల దేశభక్తి ఎంతగొప్పదో స్మరించడం, ఆలోచించడం, వారి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం. ఇదే త్రివర్ణపతాకానికి మనమిచ్చే నిజమైన గౌరవం.

మనం గొప్పగా చెప్పుకుంటున్న ఈ కాలంలో కూడా ఒంటరిగా పోలీసు స్టేషన్‌కు వెళ్ళడానికి జంకుతున్నాం, వ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తడానికి భయపడుతున్నాం, సామాజిక మాధ్యమంలో కూడా స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే సాహసం చేయలేకపోతున్నాం. అటువంటిది వందల సంవత్సరాల బానిసపాలనలో, దేశం బ్రిటిష్ కబందహస్తాలలో విలవిలలాడుతున్న కాలంలో దేశ స్వాతంత్రం కోసం ఎలుగెత్తడమే కాదు, తమ ధన మాన ప్రాణాలను తృణప్రాయంగా భారతమాత పాదాలముందు నిండు భక్తితో సమర్పించిన నాటి స్వాతంత్ర యోధుల ఘనతను, వారి నిష్కళంక దేశభక్తిని అందిపుచ్చుకోవడమే నేడు మనముందున్న కర్తవ్యం. ప్రపంచ చరిత్రలో అత్యంత పాశవిక ఘటనగా నిలిచిపోయిన 'జలియన్ వాలాబాగ్' సంఘటన ప్రపంచానికి తెలియడానికి నెలరోజులకుపైగా పట్టిందంటే నాటి నిర్బంధాన్ని ఏమని వర్ణించాలి!

నేడు సువిశాల భారతదేశం మన కండ్లముందు సుస్పష్టంగా కనిపిస్తున్నది. కానీ, నాడు 500 సంస్థానాల రూపంలో చిన్నాభిన్నంగా ఉన్న ప్రాంతాన్ని ఒక దేశంగా ఉహించుకుని, మాతృదేశ విముక్తికోసం ఎలుగెత్తిన నాటి తరాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సింది పోయి మనలో కొందరు వారి చిత్తశుద్ధిని ప్రశ్నించడం, వికృత ఉద్దేశాలను నాటి మహనీయులకు ఆపాదించడం విడ్డూరం, దురదృష్టకరం. సర్వసత్తాక ఘనతంత్ర దేశంలో జీవిస్తూ కూడా విదేశీ పెట్టుబడులకు, సామ్రాజ్యవాదులకు దాసోహమంటున్న కొందరు నేటితరం నూడో దేశభక్తులనేమనాలి? నిర్బంధంలో కూడా రాజీపడకుండా గుండె ధైర్యాన్ని ప్రదర్శించిన, జీవితాలను తృణప్రాయంగా త్యాగంచేసిన నాటి స్వాతంత్ర యోధుల నిజాయితీని, నిష్కళంక దేశభక్తిని, ఔన్నత్యాన్ని దురుద్దేశంతో తూలనాడటం ఆకాశం మీద ఉమ్మేయడమే.

మువ్వన్నెల జండావెనుక దాగున్న మన పూర్వుల ఉద్దేశాలను, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, కులమతాలకతీతమైన శాంతి, సహనం, సామరస్యాల ఔన్నత్యాన్ని నిలబెట్టడం, కొనసాగించడంలోనే మన దేశభక్తి దాగున్నదనేది అక్షరసత్యం. ఏడున్నర దశాబ్దాల కిందట ఆ స్ఫూర్తిదాతలు మనకందించిన ఆ జయకేతాన్ని నిజంగా ఎగురేయాల్సింది మనింటి గోడలమీదనో, సందుచివర జండాగద్దెలమీదనో కాదు, మన గుండెల మీద.

ఒక్క అవకాశం ఇవ్వండి..

సీఎం కాళ్లు పట్టుకునైనా రూ.వెయ్యి కోట్లు తెస్తా

- **నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా..**
- **సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమానికి పాటు పడుతా..**
- **అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఆధునీకరిస్తాం**
- **'హుజురాబాద్'కు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తా..**
- **నవతెలంగాణతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి**

నవతెలంగాణ - వీణవంక

ముచ్చటగా మూడోసారి మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, సీఎం కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని, వచ్చే ఎన్నికలల్లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. 20ఏండ్లుగా జరుగని అభివృద్ధిని తనకు అవకాశం ఇస్తే మరో ఐదేండ్లలో రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తానని, లేకుంటే మళ్లీ వచ్చే ఎన్నికలల్లో ఓటు అడుగనని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ కాళ్లు పట్టుకునైనా రూ.1000 కోట్లు తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధి సాధించేందుకు కృషిచేస్తానని చెప్పారు. 'నవతెలంగాణ' వార్షికోత్సవం సందర్భంగా ఆయనతో ప్రత్యేక ఇంటర్వ్యూ.

నవతెలంగాణ : అసలు మీ లక్ష్యం ఏంటి..?

ఎమ్మెల్సీ : సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఆశీస్సులతో ఎమ్మెల్సీతో పాటు ప్రభుత్వ విప్‌ను అయ్యాను. నాకు పెద్ద పదవి అయిన కేబినెట్ స్థాయి పదవిని కట్టబెట్టారు. నాకు ఎలాంటి పదవులపై ఆశలు లేవు. కానీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజల ఆశీర్వాదంతో హుజురాబాద్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేసి వచ్చే ఎన్నికలల్లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలవడమే నా లక్ష్యం.

నవతెలంగాణ : వచ్చే ఎన్నికల్లో మీకే ఎందుకు అవకాశం ఇవ్వాలి..?

ఎమ్మెల్సీ : తాను ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గంలో ఊహించని అభివృద్ధి చేసి చూపిస్త. సిరిసిల్ల, సిద్దిపేట, కరీంనగర్ లాంటి ప్రాంతాల్లో ఏ విధంగా అయితే మోడరన్ అభివృద్ధి జరిగి గుర్తింపు వచ్చిందో ఆ విధంగా నియోజకవర్గ రూపు రేఖలు మారుస్త.

నవతెలంగాణ : మోడరన్ అభివృద్ధి అంటే..?

ఎమ్మెల్సీ : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు వేయడంతో పాటు మురుగు కాల్వల నిర్మాణం చేపడుతా. నియోజకవర్గంలోని తహసీల్దార్, పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయంతో పాటు అన్ని మండలాల కార్యాలయాలకు ప్రస్తుత జనరేషన్‌కు అనుకూలంగా ఆధునీకరించి సర్వాంగ సుందరంగా మరుస్త.

నవతెలంగాణ : ఇందుకోసం మీరు చేస్తున్న కృషి ఏంటి..?

ఎమ్మెల్సీ : ఇప్పటికే నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రాన్ని మోడరన్ విలేజిగా తీర్చిదిద్దేందుకు చిన్న పైలెట్ ప్రాజెక్టుగా గ్రామంలో పనులు చేపట్టాం. మరికొద్ది రోజుల్లో వీణవంక రూపురేఖలు మారే అవకాశం ఉంది. గ్రామంలోని అన్ని వీధులల్లో సీసీ రోడ్లు వేస్తున్నాం. మరుగు కాల్వలు నిర్మిస్తున్నాం. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సుందరీకరణ పనులు చేపట్టాం. అతి తక్కువ కాలంలో నాణ్యమైన పనులు చేసి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా అనే సంకల్పంతో ముందుకెళ్తున్న. దీనిపై ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రజలకు సైతం అవగాహన కల్పించడంతో వారి ఆలోచనలకు అనుకూలంగా పనులు చేస్తూ ముందుకెళ్తా.



నవతెలంగాణ : ఎమ్మెల్సీగా అద్భుతమైన పని..?

ఎమ్మెల్సీ : తాను ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా అయినప్పటి నుండి అనతి కాలంలోనే ప్రజల మనస్సు చూరగొని వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల్లో పాలు పంచుకుంటూ వారికి సేవ చేస్తూ ముందుకెళు_న్నాను. ప్రభుత్వ ఫలాలను చాలా మందికి అందజేస్తూ 25సంవత్సరాలకు పైగా చేయని పనులను సైతం దృష్టి సారిస్తే తప్పనిసరిగా అవుతాయని నిరూపించేందుకు ప్రయత్నిస్తున్నాను. రాష్ట్రంలోనే ఎక్కడా జరుగని విధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రజా సమస్యలు వెలికి తీస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేస్తూ వేతనాలు లేక దుర్భర జీవితాలను ఎదుర్కొటూ ప్రజా సేవ చేస్తున్న జర్నలిస్టులకు సొంతింటి కల నెరవేర్చాను. ఈ మహా యాగంలో సీఎం కేసీఆర్ ఆశిస్సులు తీసుకుని గతంలో ఎవరూ చేయని పనని తాను తక్కువ సమయంలోనే పూర్తి చేసిన మహా అద్భుతమైన పనిగా చెప్పుకోవచ్చు. దీన్ని బట్టి ప్రజలు అర్థం చేసుకుని తనకు అండగా నిలబడితే అభివద్ధి అంటే ఏంటో చేసి చూపెట్టేందుకు ప్రయత్నిస్తా. కావున ప్రతీ ఒక్కరూ ఆలోచించి పని చేసే నాయకుడినైన తనకు మద్దతుగా నిలవాలని, తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని హుజురాబాద్ ప్రజలను కోరుతున్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు

చొప్పదండి మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్

నవతెలంగాణ - చొప్పదండి



కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా చొప్పదండి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులను కల్పిస్తున్నట్లుగా చొప్పదండి మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ తెలిపారు. నవతెలంగాణ ఎనిమిదో వార్షికోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ.

మండలంలో విద్యా విధానం ఎలా ఉంది?

- ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి చొప్పదండి మండలంలో విద్యార్థులకు తరగతుల రోజువారీగా నిర్వహిస్తున్నాం. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా వసతులు కల్పించి, 100శాతం ఉత్తీర్ణ తేలక్ష్యంగా ఉపాధ్యాయులచే బోధనా తరగతులను నిర్వహిస్తున్నాం.

పదో తరగతి ఫలితాలు ఎలా వచ్చాయి?

- మండలంలో గతసంవత్సరం 90.41 శాతం ఉత్తీర్ణత సాధించారు. 462 మంది విద్యార్థులకు ఇద్దరు 10 జీపీఏ సాధించారు. ఈ సంవత్సరం విద్యార్థులు మంచి ఫలితాలను సాధించేందుకు కృషి చేస్తున్నాం.

పాఠశాలలు ఎన్ని, శిథిలావస్థలో ఉన్నవి ఎన్ని?

- మండలంలో 36 పాఠశాలలు ఉన్నాయి. పిఎస్ 24, యుపిఎస్ 3, ఉన్నత పాఠశాలలు 9 ఉన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలు పిఎస్ కాట్నపెల్లి, ఆర్నకొండ హై స్కూల్ రెండు తరగతి గదులు ఉన్నాయి. చొప్పదండి బాలురు బాలికలు, రాగంపేట పిఎస్, హై స్కూల్‌లలో మన ఊరు - మనబడిలో కార్యక్రమంలో నూతన భవనాలు నిర్మించేందుకు పనులు జరుగుతున్నాయి.

పాఠ్యపుస్తకాలు అందాయా?

- మండలంలో ఈ విద్యా సంవత్సరం ఒకటి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ బుక్స్‌ను అందజేశాం. విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ ను పంపిణీ చేశాం.

వరి పంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

తిమ్మాపూర్ మండల వ్యవసాయ అధికారి జే. సురేందర్

నవతెలంగాణ - తిమ్మాపూర్



వానకాలం సీజన్లో ఆలస్యంగా భారీ వర్షాలు కురవడంతో నాట్లు జోరందుకున్నాయి. నార్లు చేతికి రావడంతో వర్షాలు పడిన వెంటనే రైతులు పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే వరి పొలంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తేనే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి సురేందర్ తెలిపారు. ఆయా పద్ధతులకు సంబంధించి రైతులకు పలు సూచనలు చేశారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూ ఆయన మాటల్లో..

మండలంలో మొత్తం గత ఏడాది 20వేల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ప్రస్తుతం ఈ ఏడాది ఇప్పటివరకు 16 వేల ఎకరాలు సాగు చేశారు. ఇంకా వరి నాట్లు కొనసాగుతున్నాయి. అవి పూర్తి అయితే సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది. మండలంలో ఇప్పటివరకు 12,200 మంది రైతులకు సుమారు 11కోట్ల రూపాయల రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేసింది. మండలంలో రైతు బీమా అప్లై చేసుకున్న రైతులు మొత్తం 6400 మంది ఉన్నారు. ఇప్పటివరకు 26 మంది రైతులు మృతిచెందగా 20మంది రైతులకు ఐదు లక్షల చొప్పున అందజేశాము. మిగిలిన వారికి త్వరలో అందిస్తాం. ప్రతి ఏటా రైతు బీమా నమోదు చేసుకునేందుకు ఆగస్టు 14 వరకు అవకాశం ఉంటుంది. యాసంగిలో పంట నష్టంపై సర్వే పూర్తి చేసాం, 1900 ఎకరాలు నష్టం జరిగింది. వ్యవసాయంలో యంత్రాల వినియోగం వలన సమయం, డబ్బు ఆదా అవుతుంది. అధిక దిగుబడి వస్తుంది. వరి పంటకు తెగుళ్లను తట్టుకునే శక్తి ఉంటుంది. వరి పెరిగేందుకు నత్రజని ఎంతగానో దోహదపడుతుంది. నాటుకు ముందు డీఏపీని వాడాలి. నాటు తర్వాత వరి పంట పెరిగేందుకు యూరియా ఎంతగానో ఉపయోగపడుతుంది దీన్ని చల్లుకోవాలి. పరిమితికి మించి యూరియాను అధికంగా వాడితే అనర్థాలు ఎదురవుతాయి. ఏమైనా అనుమానాలు ఉంటే మండల విస్తీర్ణ అధికారులను సంప్రదించాలి.

ప్రజాసమస్యల పరిష్కారం కోసం ముందుండే నవతెలంగాణ



నవతెలంగాణ దినపత్రిక పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపే దిశగా ముందుటుంది. ఇలాగే నిజానాలకు నిర్భయంగా పాఠకులకు అందిస్తూ మరింత ముందుకు సాగాలని ఆకాక్షిస్తూ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ పాఠకులు, యాజమాన్యం, సిబ్బంది, విలేకరులకు హార్థిక శుభాకాంక్షలు.

– సరిగోమ్ముల పావని వెంకటేష్, ఇల్లందకుంట ఎంపీపీ

ప్రజా సమస్యలను వెలికితీసే పత్రిక నవతెలంగాణ



ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్న పత్రిక నవతెలంగాణ. నిస్వార్ధంగా, నిజాయితీగా, నిర్భయంగా సమస్యల పట్ల అవగాహనతో అవినీతిని, అక్రమాలను వెలికి తీస్తున్న పత్రిక. బడుగు, బలహీన వర్గాల కార్మిక, కర్షక పక్షపాతిగా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే దినపత్రిక నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బంది, విలేకరులకు శుభాకాంక్షలు,.

– పొనగంటి సంపత్, జమ్మికుంట సింగిల్‌విండో అధ్యక్షుడు

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ



ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే పత్రిక నవతెలంగాణ. ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎనిమిదో సంవత్సరంలో అడుగు పెడుతున్న నవతెలంగాణ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు.

– మట్ట రజితవాసుదేవరెడ్డి, కనపర్తి గ్రామ సర్పంచ్
–ఇల్లందకుంట మండలం

రైతుల పక్షపాతి నవతెలంగాణ



నవతెలంగాణ పత్రిక రైతులకు వెన్నుదన్నుగా ఉంటూ సమస్యలను వెలికితీస్తూ రైతుల పక్షపాతిగా పనిచేస్తుంది. ఎప్పటికప్పుడు సాగుపై అవగాహన కల్పిస్తుంది. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుంది. నవతెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు.

కంది దిలీప్‌రెడ్డి, వంతడుపుల సర్పంచ్– ఇల్లందకుంట మండలం

కార్మిక, కర్షక పక్షపాతి నవతెలంగాణ



కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారం కోసం నవతెలంగాణ కృషి గొప్పది. కార్మిక, కర్షక పక్షపాతిగా ఎప్పటికప్పుడు కథనాలు ప్రచురిస్తుంది. అలాగే ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తుంది. నవతెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు.

డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, జమ్మికుంట జెడ్పీటీసీ

నిజాలను నిక్కచ్చిగా చెబుతూ ధైర్యంగా వార్తలు రాస్తుంది



నేటి సమాజంలో జరుగుతున్న నిజాలను నిక్కచ్చిగా చెబుతూ ధైర్యంగా వార్తలు రాసే పత్రిక నవతెలంగాణ. ప్రజల పక్షాన నిలబడుతూ నిరంతరం వార్తలు రాస్తుంది. ప్రభుత్వ అవినీతి అక్రమాలను ప్రశ్నించడంలోనూ ఈ పత్రిక ముందంజలో ఉంటుంది. రాజకీయ ఆర్థిక సమకాలిన అంశాల విషయంలో నవతెలంగాణ ఒక ప్రత్యేకతను చాటుకుంది. జర్నలిజానికి ప్రతికగా నిలుస్తు సూటిగా స్పష్టంగా విషయాన్ని పాఠకులకు చేరవేస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నది ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో నవతెలంగాణకు సాటి లేదు. పాఠకులు, సిబ్బంది, విలేకరులకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

– ఇప్ప శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ చొప్పదండి మండల అధ్యక్షుడు

కార్మిక పక్షపాతి నవతెలంగాణ పత్రిక



నవతెలంగాణ కార్మికులు చేస్తున్న పోరాటాలకు అండగా నిలుస్తుంది. కార్మికుల సమస్యలను ప్రజలకు ప్రభుత్వానికి తెలిసే విధంగా కథనాలు రాస్తూ పరిష్కారం దిశగా కథనాలు అందిస్తూ కార్మిక పక్షపాతిగా ఉన్న ఏకైక పత్రిక నవతెలంగాణ. ఏడు వసంతాలు పూర్తిచేసుకుని ఎనిమిదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వార్షికోత్సవ శుభాకాంక్షలు.

– ఎండి రఫీఖాన్, సిరిసేడు సర్పంచ్– ఇల్లందకుంట మండలం

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ



ప్రభుత్వానికి ప్రజల సమస్యలు, ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు తెలిపుతూ వారధిగా పనిచేసే పత్రిక నవతెలంగాణ. ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎనిమిదో సంవత్సరంలో అడుగు పెడుతున్న నవతెలంగాణ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు.

బండి రాజేశ్వరి, జమ్మికుంట తహసీల్దార్

'నవతెలంగాణ' సేవలు అభినందనీయం



ఎనిమిది సంవత్సరాలుగా పత్రికా రంగంలో నవతెలంగాణ దినపత్రిక అందిస్తున్న సేవలు అభినందనీయం. ప్రజా సమస్యలపై, కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతున్న పత్రిక నవతెలంగాణ దినపత్రిక. ప్రజాసేవ ధ్యేయంగా ముందుకు నడుస్తుంది. భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యం, పాఠకులు, విలేకరులు, సిబ్బందికి శుభాకాంక్షలు.

– కేతిరెడ్డి వనితదేవేందర్‌రెడ్డి, తిమ్మాపూర్ ఎంపీపీ

నవతెలంగాణ ప్రజల పక్షం..



ప్రతికా రంగంలో ప్రజల పక్షాన నిలుస్తూ కథనాలు అందిస్తున్న పత్రిక నవతెలంగాణ. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తు, నిజాలను నిర్భయంగా రాస్తుంది. దినదిన అభివృద్ధి చెందుతూ భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆకాంక్షిస్తు నవతెలంగాణ పాఠకులు, యాజమాన్యం, విలేకరులకు ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

– ఇనుకొండ జితేందర్‌రెడ్డి, తిమ్మాపూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు

ప్రజల కోసమే నవతెలంగాణ..



నేటీ పోటీ ప్రపంచంలో ప్రజల కోసమే నవతెలంగాణ పత్రిక పనిచేయడం అభినందనీయం. నిఖార్సైన జర్నలిజానికి ప్రతీకగా నిలుస్తుంది. ఏ అంశాన్నైనా ప్రజా కోణంలో విశ్లేషిస్తుంది. రాజకీయ, ఆర్థిక, సమకాలీన అంశాల విషయంలో నవతెలంగాణ ఓ ప్రత్యేక పంథాతో వ్యవహరిస్తుంది. సూటిగా, స్పష్టంగా విషయాన్ని పాఠకులకు చేరవేస్తూ తన దైన శైలిలో ముందుకెళ్తుంది. పాఠకులు, యాజమాన్యం, సిబ్బంది, విలేకరులకు నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

– బర్పాటి రమేష్, జమ్మికుంట పట్టణ సీఐ

నిజాలను నిర్భయంగా వెలికి తీసే పత్రిక నవతెలంగాణ



నిజాలను నిర్భయంగా వెలికి తీసి పత్రిక నవ తెలంగాణ దినపత్రిక. నవ తెలంగాణ దినపత్రిక ప్రారంభించి ఎనిమిది సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా సిబ్బందికి, విలేకరులకు శుభాకాంక్షలు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం నవతెలంగాణ నైజం. భవిష్యత్తులో మరింత ముందుకెళ్లాలి.

రావుల రమేష్, బీఆర్ఎస్ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు

ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండే నవతెలంగాణ



పేద ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపే దిశగా నవతెలంగాణ దినపత్రిక ముందుటుంది. ఇలాగే నిజానాలకు నిర్భయంగా పాఠకులకు అందిస్తూ మరింత ముందుకు సాగాలని ఆకాక్షిస్తూ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ పాఠకులు, యాజమాన్యం, సిబ్బంది, విలేకరులకు హార్థిక శు భాకాంక్షలు.

– విడపు శ్రీనివాస్, జమ్మికుంట మండల విద్యాధికారి

నవతెలంగాణ ప్రజల పక్షం..



నవతెలంగాణ ప్రజల పక్షాన పనిచేస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకపాత్రను పోషిస్తుంది. సమాజ హితానికి, సామాన్యుడి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న నవతెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

గంప వెంకన్న, బీఆర్ఎస్
గన్నేరువరం మండల అధ్యక్షుడు

అన్ని రకాల వార్తలతో ముందుకు..



నవతెలంగాణ 8సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు అభినందనలు. నవ ఆలోచనలతో రాజకీయాలు, వ్యాపారం, క్రీడలు, కళ, వాతావరణం మొదలైన రంగాల న్యూస్ అందిస్తుంది. అదేవిధంగా అంతర్జాతీయ, జాతీయ, స్థానిక వార్తల మీద అవగాహన కల్పించడం అభినందనీయం. ఇలాగే నిజానాలకు నిర్భయంగా పాఠకులకు అందిస్తూ మరింత ముందుకు సాగాలని ఆకాక్షిస్తూ ఎనిమిదో వార్షికోత్సం సందర్భంగా పాఠకులు, సిబ్బంది, విలేకరులకు శు భాకాంక్షలు.

– స్వాతి, హార్టికల్చర్ అధికారి – గన్నేరువరం

పాఠకుల మనసుల్లో నవ తెలంగాణ చెరగని ముద్ర...



ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారంలో నవతెలంగాణ దినపత్రిక ముందుంటు పాఠకుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుంది. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే పత్రిక నవతెలంగాణ. అధికారులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉంటుంది.. ముఖ్యంగా వ్యవసాయ శాఖ నుంచి అందించే సలహాలు, సూచనలను రైతులకు అందిస్తు వారి అభివృద్ధికి పాటుపడుతుంది. నవతెలంగాణ దినపత్రిక ఎనిమిదవ వార్షికోత్సవ సందర్భంగా యజమాన్యానికి, పాత్రికేయులు, పాఠకులకు శుభాకాంక్షలు.

– కిరణ్మయి, మండల వ్యవసాయ అధికారి– గన్నేరువరం

పోరాట స్ఫూర్తిని కలిగించేలా స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు

కరీంనగర్ మేయర్ సునీల్‌రావు



మాట్లాడుతున్న మేయర్ సునీల్‌రావు

నవతెలంగాణ – కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా యువకుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించి పోరాట స్ఫూర్తిని కలిగించేలా ముఖ్యమంత్రి కేసీఆర్ స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు జరపాలని శాసనసభ వేదికగా పిలుపునిచ్చారని కరీంనగర్ నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టింది. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 15 రోజుల పాటు ప్రజల భాగస్వామ్యంతో వజ్రోత్సవ వేడుకలు జరుగనున్నాయి. వజ్రోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మేయర్ సునీల్‌రావు 33వ డివిజన్ భగత్‌నగర్‌లో 'హర్ గర్ తిరంగా' కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. నగరపాలక సంస్థ పరిధిలో డివిజన్ వారిగా పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో 50వేల జాతీయ జెండాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఫ్రీడమ్ కప్ పేరుతో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి ఆటలు, క్రీడా పోటీలు, యువత క్రీడా ప్రముఖులతో ఫ్రీడమ్ 2కే రన్, ప్లాటేషన్ డ్రైవ్‌లు, రక్తదాన శిబిరాలు, ర్యాలీలు, స్వాతంత్ర్య పోరాట ఇతివృత్తాలతో వ్యాసరచన, పాటల పోటీలు, కవి సమ్మేళనాలు తదితర కార్యక్రమాలు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గంట కళ్యాణి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

100 పడకల ఆస్పత్రితో మరిన్ని సేవలు..

అందుబాటులో అన్ని మందులు..
చొప్పదండి మండల వైద్యాధికారి రమాదేవి



నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి ప్రభుత్వ ఆస్పత్రి 30 పడకల నుంచి 100 పడకలకు అప్‌గ్రేడ్ అయ్యింది. స్థానిక ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కృషితో తెలంగాణ ప్రభుత్వం నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు జీవో జారీ చేసి రూ.37.50 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇది పూర్తయితే చొప్పదండి ప్రభుత్వ ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో మెరుగైన వైద్య సేవలు, అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి ప్రజలకు మరిన్ని సేవలు అందుతాయని చొప్పదండి మండల వైద్యాధికారి రమాదేవి తెలిపారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ, నవతెలంగాణ పత్రిక ఎనిమిదో వార్షికోత్సవం ప్రత్యేక సంచిక సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆమె మాటల్లోనే..

ప్రస్తుత వర్షాకాలంలో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. తాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందునా ప్రజలు తాగునీటిని వేడి చేసుకొని తాగాలి. ప్రస్తుతం ఆస్పత్రిలో 30 పడకలు, గుమ్లాపూర్ పరిధిలో 5పడకలతో ఆస్పత్రిలో అన్ని రకాల మందులతో పాటు కుక్క కాటు, పాముకాటు మందులు ఉన్నాయి. చొప్పదండి పట్టణంతోపాటు అన్ని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ, ప్రతి మంగళ,శుక్ర వారాల్లో డ్రై డే కార్యక్రమంతో పూర్తిగా అవగాహన కల్పిస్తున్నాం.

తాగునీరు, ఆహారం కలుషితం లేకుండా చొప్పదండి మున్సిపాలిటీతో పాటు అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. నీరు నిల్వ ఉండకుండా కొబ్బరి బోండాలు, టైర్లు తదితర వస్తువులను ఇంటి ఆవరణలో లేకుండా దోమలు వృద్ధి చెందకుండా, ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం చొప్పదండి లో 30పడకలు, గుమ్లాపూర్‌లో 5 పడకలు ఉన్నాయి. చొప్పదండిలో ప్రభుత్వం 100పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడంతో ప్రజలకు అన్ని సౌకర్యాలు అందనున్నాయి.

చొప్పదండి మండలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేస్తూ, రక్త నమూనాల సేకరించి తెలంగాణ డయాగ్నోటిక్ పంపించి పరీక్ష నిర్ధారణ అయిందా కాలేదా అని తెలుసుకొని పరీక్షలు నిర్వహిస్తున్నాం.

చొప్పదండి ప్రభుత్వాస్పత్రిలో అన్ని రకాల మందులతోపాటు, కుక్క కరిస్తే మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. హాస్పిటల్లో అభివృద్ధిపై సమీక్ష నిర్వహించి ఏ కొరత లేకుండా చూస్తూ కార్పొరేట్ వైద్యశాలకు ధీటుగా ప్రభుత్వాసుపత్రిలో అన్ని వసతులను అందిస్తున్నాం.

ప్రస్తుతం వర్షాకాల సీజన్లో 100 నుంచి 150కు పైగా గ్రామాలలో 60 నుంచి 80 వరకు ఓపికి వస్తున్నారు. వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నాం.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ



సమాజంలో ప్రతినిత్యం జరుగుతున్న సంఘటనలు, నిజాలను నిర్భయంగా వెలికితీస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ప్రతిరోజు ప్రజలపక్షంగా వార్తా కథనాలు రాస్తూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా పత్రికా విలేకరులకు, యజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు..

సుంకే రవిశంకర్, చొప్పదండి ఎమ్మెల్యే

సమస్యలు వెలికి తీయడంలో నవతెలంగాణది ప్రత్యేక స్థానం



ప్రజాసమస్యలు వెలికితీయడంలో నవతెలంగాణది ప్రత్యేక స్థానం. వార్త కథనాలలో ఎప్పటికీ ముందున్న ఏకైక పత్రిక నవతెలంగాణ ప్రత్యేక ఒరవడితో ముందుకు వెళ్తుంది. ద్వేషాలకు అతీతంగా ప్రజల పక్షాన వార్తలు రాస్తు 8వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ పత్రిక విలేకరులు, యజమాన్యానికి ప్రత్యేకశుభాకాంక్షలు.

గుర్రం నీరజ, చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రజలకు అండగా నవతెలంగాణ



ప్రజల సమస్యలను ప్రతిబింబించేలా కథనాలు రాస్తూ... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో నవతెలంగాణ దినపత్రిక ప్రతినిత్యం కీలకపాత్ర పోషిస్తుంది నవతెలంగాణ. ఎప్పటికప్పుడు ప్రస్తుత పరిస్థితుల్లో అలర్ట్ చేస్తూ అన్ని వర్గాల వారిని చైతన్యవంతులుగా మారుస్తూ ప్రత్యేక కథనాలు. శీర్షికలు ప్రసరిస్తూ పేద అట్టడుగు వర్గానికి బాసటగా నిలుస్తున్న ఏకైక దినపత్రిక నవతెలంగాణ. నవతెలంగాణ దినపత్రిక పత్రికా విలేకరులకు, యాజమాన్యానికి 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

చిలుక రవీందర్, చొప్పదండి ఎంపీపీ

అనుదినం ప్రజల పక్షాన నవతెలంగాణ..



అనుదినం జనస్వరంగా ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ. నిజాలు నిర్భయంగా రాస్తూ అధికారులకు సహకారం అందిస్తుంది. ప్రజాసమస్యలు వెలికితీసి పరిష్కరించడంలో నవతెలంగాణది ప్రత్యేక స్థానం. ప్రజా సమస్యలపై తనదైన శైలిలో పత్రికలో ప్రభుత్వానికి, అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించడంలో ముందుంటుంది. రానున్న రోజుల్లో ప్రత్యేక కథనాలు, మరిన్ని వార్తలు రాస్తూ ప్రజలను చైతన్యం చేయాలని కోరుకుంటూ.. 8వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ పత్రిక విలేకరులకు, యజమాన్యానికి ప్రత్యేక అభినందనలు.

గోపతి రవీందర్, చొప్పదండి సీఐ

ప్రజా సమస్యల పరిష్కారం, కార్మికలోకాని బాసటగా నవతెలంగాణ



అనుదినం జనస్వరంగా ప్రజల సమస్యలను ప్రతిబింబేంచేలా ప్రజల పక్షాన కథనాలు రాస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి క్రియాశీల పాత్రపోషిస్తుంది నవతెలంగాణ. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యపరుస్తూ, కార్మికులు, కర్షకులు, అణగారిన వర్గాల పక్షాన శీర్షికలు, కథనాలు ప్రచురిస్తూ బాసటగా నిలుస్తున్న నవతెలంగాణ జర్నలిస్టులకు, యాజమాన్యానికి ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

తోట తిరుపతి, రామడుగు ఎస్ఐ

ప్రజల పక్షాన నవ తెలంగాణ



అనుదినం ప్రజల పక్షాన నవతెలంగాణ పనిచేస్తున్నది, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకపాత్రను పోషిస్తుంది. సమాజ హితానికి, సామాన్యుడి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషిచేస్తున్న నవతెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

స్వరూప, చొప్పదండి ఎంపీడీవో

వార్త కథనాలలో నవతెలంగాణ ముందుంటుంది



సమాజంలో జరిగే మంచి చెడులు వార్త కథనాలలో నవతెలంగాణ ముందుంటుంది. ఏ పత్రిక రాయని వార్తలు రాస్తు పాఠకులకు దగ్గరవుతుంది. విలువలతో కూడిన ఏకైక పత్రిక నవతెలంగాణ మాత్రమే. నిజాలను నిర్భయంగా రాస్తూ, నిజాయితీకి మారు పేరుగా ఉన్నటువంటి నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ విలేకరులకు పత్రికా యజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు.

పి.శాంతి కుమార్, చొప్పదండి మున్సిపల్ కమిషనర్

ప్రజాస్వామ్య రక్షణకు కరదీపికగా 'నవతెలంగాణ' నిలవాలి.



ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గదర్శకత్వం చూపే వెలుగు రేఖగా నవతెలంగాణ మరింత ప్రకాశించాలి. రాజకీయాలకు అతీతంగా ముమ్ముందుకు నడవాలని కోరుకుంటూ ఎనిమిదో వసంవతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నవతెలంగాణ పత్రికకు యాజమాన్యానికి, విలేకరులకు శుభాకాంక్షలు.

జన్ను ఆరోగ్యం, సైదాపూర్ ఎస్ఐ

కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా వార్తలు రాసేది నవతెలంగాణ పత్రిక



సమాజంలో కొన్ని పత్రికలు వారి వారి రాజకీయ ప్రయోజనాల కోసం, ఎదో ఒక రాజకీయ పార్టీ కోసం వార్తలు రాస్తున్నాయి. ఎదో ఒక వర్గం కోసం పని చేస్తున్నాయి. వాటి మాదిరిగా కాకుండా నవతెలంగాణ పత్రిక ప్రధానంగా ప్రజల సమస్యలు, కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా ఎక్కువగా వార్తలు రాస్తుంది. రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రయోజనాల కోసమే పనిచేస్తుంది. నవతెలంగాణ పత్రిక మరింత విస్తరి విస్తరించాలి. నవతెలంగాణ వార్షికోత్సవ సందర్భంగా యాజమాన్యానికి, విలేకరులకు శుభాకాంక్షలు.

సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి- సైదాపూర్ ఎంపీపీ,
రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు

ప్రజల పక్షాన ప్రత్యేక కథనాలు



దశాబ్దాలుగా తెలుగు పాఠకులతో అనుబంధం పెంచుకున్న ప్రజాశక్తి, దాని ప్రతి రూపంలో వచ్చిన నవతెలంగాణ దినపత్రిక ప్రజల పక్షాన నిలుస్తూ ప్రత్యేక కథనాలతో నూతన ఒరవడిని సృష్టిస్తుంది. నిజాలు నిర్భయంగా రాస్తూ అధికారులకు సహకారం అందిస్తుంది. పత్రికా రంగంలో ప్రజాసమస్యలు పరిష్కరించడంలో నవ తెలంగాణ ఒక ప్రత్యేకతను చాటుకుంది. విశ్వాసనీయ వార్తా కథనాలతో తెలంగాణ ప్రజానీకాన్ని మరింత చైతన్య పరుస్తూ ముందుకు సాగాలని కోరుకుంటూ నవతెలంగాణ పత్రికా విలేకరులకు, యజమాన్యానికి 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ఉపేంద్రచారి, చొప్పదండి ఎస్ఐ

ప్రజల పక్షాన నిలుస్తున్న దినపత్రిక నవతెలంగాణ



రాజకీయాలు, పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందే విధంగా వార్తలు రాసే ఏకైక దినపత్రిక నవతెలంగాణ మాత్రమే. ప్రస్తుతం ఒక్కో పత్రిక ఒక్క పార్టీకి కొమ్ముకాసే విధంగా పనిచేస్తున్నాయి. నవ తెలంగాణ ఉన్నత వర్గాలకు కొమ్ము కాసే విధంగా కాకుండా ప్రతినిత్యం ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా నవ తెలంగాణ దినపత్రిక విలేకరులు పనిచేస్తున్నారు. ఈరోజుల్లో నవతెలంగాణ దినపత్రిక నిష్పక్షకంగా నిర్భయంగా, రాజకీయ ఒత్తిడిలకు భయపడకుండా ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తున్న గొప్ప పత్రిక నవతెలంగాణ పత్రికా విలేకరులకు, యాజమాన్యానికి 8 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

బత్తుల లక్ష్మీనారాయణ- గుమ్లాపూర్ ఎంపీటీసీ,
బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షపాతి నవతెలంగాణ



సమాజంలో ఇప్పుడే కాదు ఎప్పటికైనా పత్రికల పాత్ర చాలా క్రియాశీలకమైంది. ఎప్పటికప్పుడు కార్మికుల, ఉద్యోగులు, రైతుల పక్షాన నిలబడి ప్రత్యేక కథనాలు రాస్తూ పత్రికల్లో తనకంటూ ఒక భిన్నశైలిలో ప్రత్యేకతను సంతరించుకుంది నవతెలంగాణ. నవతెలంగాణ యాజమాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి హృదయపూర్వక ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

వీర్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు,
రామడుగు సింగిల్విండో చైర్మన్

అన్ని రంగాల వారికి కథనాలు..



నవతెలంగాణ దినపత్రిక నిత్యం ప్రజలు, కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావడంలో మంచి కృషి చేస్తుంది. సమస్యల పరిష్కారంలో ముందువరుసలో ఉంటుంది. వ్యవసాయం సహా అన్నిరంగల్లో అభివృద్ధి, జరుగుతున్న లోపాలను తెలియజేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న నవతెలంగాణ పత్రిక విలేకరులు, సిబ్బందికి ఎనిమిదో వార్షికోత్సవ ప్రత్యేక శుభాకాంక్షలు.

బిల్లా వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ - మాజీ జెడ్పీటీసీ సైదాపూర్

సమస్యలు వెలికి తీయడంలో నవతెలంగాణది ప్రత్యేక స్థానం



వార్త కథనాలలో ఎప్పటికీ ముందున్న ఏకైక పత్రిక నవతెలంగాణ ప్రత్యేక ఒరవడితో ముందుకు వెళ్తుంది. ప్రజాసమస్యలు వెలికితీయడంలో నవతెలంగాణది ప్రత్యేక స్థానం. ద్వేషాలకు అతీతంగా ప్రజల పక్షాన వార్తలు రాస్తు 8వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ పత్రిక విలేకరులు, యజమాన్యానికి ప్రత్యేకశుభాకాంక్షలు.

సతీష్‌రావు, జమ్మికుంట ఎంపీఓ

నిష్పక్షపాతంగా వార్తలు రాసే నవతెలంగాణ



నేటి సమాజంలో జరుగుతున్న నిజాలను నిక్కచ్చిగా నిష్పక్షపాతంగా నవతెలంగాణ పాఠకులకు అందిస్తుంది. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిస్కారం నిరంతరం పనిచేయడం అభినందనీయం. పాఠకులు, సిబ్బంది, విలేకరులకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

గుగులోత్‌రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ

పంట మార్పిడి పద్ధతులతో అధిక దిగుబడులు

చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వి.వంశీకృష్ణ



నవతెలంగాణ - చొప్పదండి

రైతులు పంట మార్పిడి పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వి.వంశీకృష్ణ అన్నారు. సేంద్రీయ వ్యవసాయం, డ్రమ్స్ సీడర్, తదితర ఆధునిక పద్ధతులు, పంట సాగులో వచ్చే చీడపీడలు తదితర వాటి పట్ల రైతు వేదికల్లో ఎప్పటికప్పుడు రైతులకు వంట సాగుపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ..

నవతెలంగాణ : మండలంలో సాగు విస్తీర్ణం, ఏ పంటలు సాగు చేస్తున్నారు.?

ఏఓ : చొప్పదండి మండలంలో సాగు విస్తీర్ణం 25వేలా 500 ఎకరాలు ఉంది. ఇందులో ఖరీఫ్ మొదటి సీజన్లో సమృద్ధిగా వర్షాలు కురువనందున 150 నుంచి 200 ఎకరాల్లో వరి సాగు చేశారు. వర్షాలు కురిసినట్లయితే 19వేల ఎకరాల వరకు వరి సాగు అవుతుంది. 1800 ఎకరాలలో పత్తి, 150 ఎకరాలలో మొక్కజొన్న, 20 ఎకరాలలో కంది సాగు చేశారు.

నవతెలంగాణ : నకిలీ విత్తనాలపై చర్యలు.?

ఏఓ : చొప్పదండి మండలంలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించినట్లయితే షాపులను సీజ్ చేసి, పీడీ యాక్ట్ అమలు చేస్తున్నాం. ఎప్పటికప్పుడు ప్రతి షాపును తనిఖీ చేసి దుకాణ యజమానులకు స్టాక్ బోర్డ్ ఏర్పాటు చేసి విత్తనాలు ఎరువుల వివరాలను పత్రాలను పరిశీలిస్తున్నాం.

నవతెలంగాణ : మండలంలో రైతుబంధు, రైతుబీమా ఎంతమందికి ఇచ్చారు.?

ఏఓ : చొప్పదండి మండలంలో 12300 మందికి రైతుబంధు, 6700 మందికి రైతుబీమా ఆన్‌లైన్ చేశాం. ఇప్పటివరకు మండలంలో 150 మందికి రైతుబీమా అందించాం. ఆగస్టు 5 వరకు రైతుబీమా ఆన్‌లైన్ చేసుకునేందుకు గడువు ఉంది.

నవతెలంగాణ : మండలంలో ఎన్ని రైతు వేదికలు ఉన్నాయి.?

ఏఓ : మండలంలో 5 క్లస్టర్ గ్రామాలు ఉండగా చొప్పదండి, ఆర్నకొండ, రుక్మాపూర్, గుమ్లాపూర్, వెదురుగట్ట గ్రామాల్లో రైతువేదికలు ఉన్నాయి. వాటి ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

నవతెలంగాణ : మండలంలో రైతుల పంట నష్టపరిహారం.?

ఏఓ : చొప్పదండి మండలంలో మార్చి 21న కురిసిన అకాల వర్షం, వడగండ్లతో 977మంది రైతులకు 12ఎకరాలలో కోటి రూపాయలు అందించాం. ఏప్రిల్ 24లో కురిసిన 6200 మంది రైతులకు, 7300 ఎకరాలు గుర్తించి ప్రభుత్వానికి నివేదికలో పంపించాం. మందుల దుకాణాల్లో 17 విత్తన శాంపిల్స్, 15 ఎరువులు, 3 పురుగుల మందుల శాంపిల్స్ తీసి పంపించి, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను మోతాదులో వాడుకోవాలని రైతులకు సూచించాం.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు 15th Aug
స్వాతంత్ర్య దినోత్సవ మరియు వార్షికోత్సవ ప్రత్యేక సంచిక - జగిత్యాల
08 పేజీలు | మంగళవారం 15 ఆగస్టు 2023 | www.navatelangana.com

తెలంగాణ ఆచరిస్తోంది.. దేశం అనుసరిస్తోంది

- ప్రజాసంక్షేమం, అభివృద్ధితో యావత్ దేశానికి స్ఫూర్తిగా రాష్ట్ర ప్రగతి
- ఆర్థిక మాంద్యం, కరోనా సంక్షోభంలోనూ బలీయమైన ఆర్థికశక్తిగా రాష్ట్రం
- మెట్ట ప్రాంతాలకూ జలసిరులందించి.. వ్యవసాయాన్ని పండగలా మార్చిన ప్రభుత్వం
- అభివృద్ధిపథంలో టాప్‌లో నిలుస్తున్న జగిత్యాల జిల్లా
- 60ఏండ్లలో కనిపించని డెవలప్‌మెంట్‌ను పదేండ్లలో చూపెట్టాం
- అన్ని రంగాల్లోనూ ప్రగతి సాధిస్తూ విమర్శకుల నోళ్లు మూయిస్తున్నాం
- రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

ప్రజాసంక్షేమంలో, ప్రజలకు అవసరమైన అభివృద్ధి ప్రగతిలో యావత్ దేశానికే తెలంగాణ స్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తూ అభివృద్ధిపథంలో పయనాన్ని ఆచరిస్తుంటే దేశం మనల్ని చూసి అనుసరిస్తోంది. ఆర్థిక మాంద్యం, కరోనా లాంటి సంక్షోభంలోనూ బలీయమైన ఆర్థికశక్తిగా తెలంగాణ తట్టుకుని నిలబడిన తీరు సదృశ్యంగా కండ్ల ముందే కనిపిస్తోంది. అని చెప్పకుంటూ వచ్చిన రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ 'నవతెలంగాణ' నిర్వహిస్తున్న తన 8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూలో రాష్ట్ర ప్రగతిపై మాట్లాడారు.

- నవతెలంగాణ, కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

2లో..





తెలంగాణ ఆచరిస్తోంది.. దేశం అనుసరిస్తోంది

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజాసంక్షేమంలో, ప్రజలకు అవసరమైన అభివృద్ధి ప్రగతిలో యావత్ దేశానికే తెలంగాణ స్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తూ అభివృద్ధిపథంలో పయనాన్ని ఆచరిస్తుంటే దేశం మనల్ని చూసి అనుసరిస్తోంది. ఆర్థిక మాంద్యం, కరోనా లాంటి సంక్షోభంలోనూ బలీయమైన ఆర్థికశక్తిగా తెలంగాణ తట్టుకుని నిలబడిన తీరు సదృశ్యంగా కండ్ల ముందే కనిపిస్తోంది. ఎక్కడ ప్రజా సంక్షేమాలు ఆపకుండా, అభివృద్ధిని వేగిరం చేసుకుంటూ పోయాం. మెట్ట ప్రాంతాలకూ సైతం జలసిరులు అందించి వ్యవసాయాన్ని పండగలా మార్చాం. ఇందులోభాగంగా జగిత్యాల జిల్లా టాప్‌లో నిలుస్తుండటం ఇక్కడి ప్రజల గర్వకారణం. అన్ని రంగాల్లోనూ ప్రగతిసాధిస్తూ విమర్శకుల నోళ్ల మూయిస్తున్నాం' అని చెప్పుకుంటూ వచ్చిన రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ 'నవతెలంగాణ' నిర్వహిస్తున్న తన 8వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూలో రాష్ట్ర ప్రగతిపై మాట్లాడారు.

నవతెలంగాణ : రాష్ట్ర ప్రగతిలో జగిత్యాల జిల్లా సాగు పరిస్థితి ఏంటి?

మంత్రి కొప్పుల : సాగు జలాలు, భూగర్భజలాల లభ్యత పెరగడం వల్ల జగిత్యాల జిల్లాలో రాష్ట్రం ఏర్పడకముందు 3లక్షలా 45వేల ఎకరాల్లో ఉన్న నికర సాగు భూమి కాస్త 2023 నాటికి 4లక్షలా 42వేల ఎకరాలకు పెరిగింది. రైతుబంధు పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 2లక్షలా 17వేలా 647 మంది రైతులకు రూ.1868కోట్లు ముందస్తు పంట పెట్టుబడి కింద వారి ఖాతాల్లోనే జమ చేశాం. గతంలో 23 గోదాములు మాత్రమే ఉన్న జిలీల్లలో రూ.31కోట్ల వ్యయంతో 52వేల మెట్రిక్‌టన్నుల సామర్థ్యం ఉన్న 14 ఆధునిక వ్యవసాయ గోదాములను నిర్మించాం. జిల్లాలో 71 క్లస్టర్ల పరిధిలో రైతువేదికలు నిర్మించి, 71 మంది వ్యవసాయ విస్తరణాధికారులను నియమించాం.

నవతెలంగాణ : సాగునీటి, విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతి?

మంత్రి కొప్పుల : శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టు స్థిరీకరణను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పునరుజ్జీవన పథకం ద్వారా సుమారు 4.50వేల ఎకరాలకు రోజుకు ఒక టీఎంసీ సాగునీరు అందిస్తున్నాం. వరద కాలువ నుంచి కాకతీయ కాలువకు లింక్ కెనాల్‌తో అనుసంధానం చేసి కాళేశ్వరం జలాలను డిస్ట్రిబ్యూటరీ డీ/70 నుంచి డీ/94 కింద సుమారు 2.50వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ అయింది. దీంతో పాటు రోళ్లవాగు ప్రాజెక్టు సామర్థ్యాన్ని 0.25టీఎంసీ నుంచి ఒక టీఎంసీకి పెంచేందుకు రూ.60.24కోట్లు మంజూరు చేశాం. నిర్మాణ దశలో కొన్ని మార్పులు, చేర్పులు జరగడం వల్ల నిర్మాణ వ్యయం అదనంగా రూ.76.54లక్షలు మంజూరు చేసి పనులు వేగిరం చేశాం. దీంతో భూపాటు జగిత్యాల జిల్లాలో జలవనరుల సమృద్ధిగా ఉండటంతో భూగర్భజలాలు వినియోగం కూడా తగ్గింది.

నవతెలంగాణ : సంక్షేమం, ఇతర అభివృద్ధిపనులు ఏమేరకు ప్రగతిసాధించారు?

మంత్రి కొప్పుల : ఒకప్పుడు పేదలకు ప్రభుత్వం అందించే ఇండ్లు అగ్గిపెట్టేలను తలపించేవి. స్వరాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఇండ్లులేని నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవనం సాగించేలా అన్ని సదుపాయాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తున్నాం. జగిత్యాల జిల్లాకు 8,772 ఇండ్లు మంజూరుకాగా ఇందులో 4,715 ఇండ్ల నిర్మాణం పూర్తయింది. మిగతావి ప్రగతిలో ఉన్నాయి. సొంత జాగ ఉండి ఇల్లు నిర్మించుకునేవారికి గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షలు కూడా అందిస్తున్నాం. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద జగిత్లాలో ఒక్కో లబ్ధిదారురాలికి రూ.లక్షా 116 ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఇప్పటివరకు జిల్లాలో కళ్యాణలక్ష్మి కింద 34,275మందికి, షాదీముబారక్ ద్వారా 3,769 మందికి ఆర్థిక సాయం అందజేశాం. దళితబంధు స్కీం కింద జిల్లాలో 345 మంది లబ్ధిదారులకు రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాం. షెడ్యూల్ కులాల సంక్షేమశాఖ కింద నిర్వహిస్తున్న 11బాలుర, 5 బాలికల వసతి గృహాల్లో 781 మంది వసతి పొందుతున్నారు. ఇప్పటివరకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద 12మంది విద్యార్థులకు రూ.20లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేశాం. జిల్లాలో ఏర్పాటు చేసిన 5 గురుకుల పాఠశాలలను 3200 సీట్ల సామర్థ్యంతో రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేశాం.

నవతెలంగాణ : విద్య, వైద్యరంగాల్లో సాధించిన ప్రగతి ఏమిటి?

మంత్రి కొప్పుల :మన ఊరు మన బడి అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో మొదటి విడత కింద 145 ప్రాథమిక, 25 ప్రాథమికోన్నత, 104 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసి రూ.116.33కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో పాఠశాలలను పునరుద్ధరిస్తున్నాం. ఇక జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్‌కాలేజీలు, 13 మోడల్ స్కూల్స్, 5 కస్తూరిబా జూనియర్ కాలేజీలు, 2 టీఎస్‌ఆర్‌జేసీ, ఐదు టీఎస్ డబ్ల్యూఆర్‌జేసీ, మూడు మహాత్మ జ్యోతిబాపూలే, 5మైనార్టీ జూనియర్ కాలేజీల్లో అత్యుత్తమమ విద్యను అందిస్తూ రాష్ట్రంలోనే ఫలితాల్లో టాప్‌గా నిలిచాం. ఇదే గాకుండా వైద్య రంగంలో పరిశీలిస్తే రూ.510కోట్లతో ప్రభుత్వ మెడికల్ కాలేజీ భవన నిర్మాణాలను చేపట్టాం. ఇప్పటికే ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, ప్రభుత్వ మెడకిల్ కళాశాల అందుబాటులోకి వచ్చాయి. జిల్లా కేంద్రంలో 100 పడకల మాత శిశు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పేదలకు ఉచిత ప్రసవాలు నిర్వహిస్తూ టాప్‌లో నిలిచాం. ధర్మపురిలో 50పడకల మతాశిశు కేంద్ర భవన నిర్మాణ పనులు సాగుతున్నాయి. అర్బన్‌హెల్త్‌సెంటర్లు, పీహెచ్‌సీల సామర్థ్యం పెంచాం. వాటి సంఖ్య కూడా పెంచాం.

అన్ని రకాల వార్తలతో ముందుకు..



పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపదించుకున్నా పత్రిక నవతెలంగాణ దినపత్రిక వైద్యరంగంలో ప్రత్యేక కథనాలు రాస్తూ ప్రజలను వ్యాధుల పట్ల అప్రమత్తం చేస్తోంది. ఎనిమిదో వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా యాజమాన్యానికి విలేకరులకు సిబ్బందికి అభినందనలు

-డాక్టర్ వెంకటరెడ్డి, ఎండీ సిటీ హాస్పిటల్, కరీంనగర్

ప్రజలకు అండగా నవతెలంగాణ పత్రిక



రాజకీయాలకు పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు మనలు పొందే విధంగా వార్తలు రాస్తుంది. నవతెలంగాణ దినపత్రిక మాత్రమే ప్రజల కోసమే పని చేస్తుంది. కార్పొరేట్ వర్గాలకు కొమ్ము కాసే విధంగా కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా వారిని చైతన్య వంతం నవతెలంగాణ పనిచేస్తుంది.

ఎల్లేటి జలంధర్ రెడ్డి,
వార్డ్ మెంబర్ ఫోరం జిల్లా అధ్యక్షుడు

శ్రామిక వర్గాన్ని చైతన్య చేసే పత్రిక



ప్రధానంగా సమాజంలోని కార్మికులు రైతులు యువకులు అట్టడుగు వర్గాలు మహిళలు గొంతుకగా పనిచేస్తూ పాలకవర్గాల విధానాల మూలంగా ఉత్పన్నమవుతున్న సమస్యలను నిక్కచ్చిగా నవతెలంగాణ వార్తలు రాస్తుంది. శ్రామిక,ప్రజానీకానికి అందించి చైతన్య పరుస్తున్నది. కార్పొరేట్ అనుకూల విధానాలకు ప్రత్యయంగా ప్రజల అనుకూల విధానాలను వార్తా రూపంలో రాస్తూన్న పత్రిక నవతెలంగాణ దినపత్రిక రాబోయే రోజుల్లో మరింత బదులుగా పని చేయాలని ఆకాంక్షిస్తున్నం. పత్రికా యాజమాన్యానికి విలేకరులకు సిబ్బందికి పాఠకులకు ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు

-జి తిరుపతి నాయక్.,జగిత్యాల జిల్లా సిపిఐ(ఎం) కన్వీనర్

ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా పనిచేసే పత్రిక నవతెలంగాణ



రాష్ట్రంలో అనేక పత్రికలు పనిచేస్తున్నాయి. అవి వాటి వ్యాపారం రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయి. కానీ వాటికి అన్నిటికి భిన్నంగా నవతెలంగాణ పత్రిక మాత్రం కేవలం ప్రజల ప్రయోజనాల కోసం ముఖ్యంగా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలిపేలా వార్తలు రాస్తుంది. విలేకరులకు సిబ్బందికి, యజమా న్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు

-బండ శంకర్ ,టీపిసిసి ప్రచార కార్యవర్గ సభ్యులు

ప్రజలకు ఉపయోగపడేలా నవతెలంగాణ కథనాలు



సమాజాన్ని జాగృతపరచడంలో పేదలను దోపిడి నుంచిాపాడటంలో, వారిని చైతన్యపరుస్తూ పేదలకు న్యాయం చేయడమే పరమావధిగా సాగుతున్న 'నవతెలంగాణ' మరింత ముందుకు సాగాలి. ఎందరో కమ్యూనిస్టు మహనీయుల పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకుని మొదలైన 'నవతెలంగాణ' ప్రస్థానం మరింతగా ప్రకాశించాలని కోరుకుంటున్నాను.

-ఇందూరు సులోచన,సిఐటియు
జగిత్యాల జిల్లా కన్వీనర్

నవ తెలంగాణ పత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



'ప్రజాశక్తి' వారసత్వంగా స్వరాష్ట్రంలో నవతెలంగాణ పేరుతో వచ్చిన పత్రిక ప్రజల పక్షాన నిలుస్తోంది. నిరంతరం జనంక్షేమమే ధ్యేయంగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలను అందుకుంటోంది. దినదినాభివృద్ధి చెందుతూ ప్రతి గడపకు 'నవతెలంగాణ' చేరాలని ఆకాంక్షిస్తూ ఆ పత్రిక యాజమన్యానికి, సిబ్బందికి ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు
పీఆర్‌టీయూటీఎస్

ప్రజా సమస్యలను వెలికి తీసే పత్రిక నవతెలంగాణ మాత్రమే..



ప్రస్తుత పత్రికారంగ పోటీని తనదైన నిబద్ధతతో ఎదుర్కొంటూ నిలదొక్కుంటున్న 'నవతెలంగాణ' దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయ బృందానికి అభినందనలు. కలకలాం విశ్లేషణాత్మక, విశ్వసనీయ వార్త కథనాలతో తెలంగాణ ప్రజానీకాన్ని మరింత చైతన్యపరుస్తూ ముందుకు సాగాలని కోరుకుంటూ 'నవతెలంగాణ' దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-ఎండి రుక్మద్దీన్, బీఆర్ఎస్ నాయకులు

8వ వార్షికోత్సవం శుభాకాంక్షలు..



నవతెలంగాణ ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు అభినందనలు. నవ ఆలోచనలతో రాజకీయాలు, వ్యాపారం, క్రీడలు, కలలు వాతావరణం ,రైతులు, అంతర్జాతీయ జాతీయ స్థానిక వార్తలు మీద అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు ఎండని వానని చలిని కూడా పోరాడి వాస్తవాల కోసం ప్రయత్నం చేసిన ప్రతి ఒక్క రిపోర్టర్‌కు వందనాలు భవిష్యత్తులో మరింత ఉన్నతికి చేరుకోవాలని ఆశిస్తూ వార్షికోత్సవ శుభాకాంక్షలు

-పాన్నాల తిరుపతిరెడ్డి, బిజెపి నాయకులు

యోచన..

నిశ్శబ్దంతో పడే మంచుబిందువులు ..సుగంధపరిమళాలను వెదజల్లే పుష్పాలు..వికసించడానికి దోహదపడినట్లే భారతీయసంస్కృతి, ప్రపంచదేశాలను ప్రభావితం చేస్తూ వచ్చింది.ఈ భూమండలంలో పుణ్యభూమి అని ప్రశంసించబడే ప్రదేశం ఏదైనా ఉందంటే అది కేవలం భారత దేశం మాత్రమే.అలాంటి భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలు నిండిపోయాయి. స్వతంత్రభారతం ఈ 76 సంవత్సరాలలో ఎన్నో రంగాలలో ఎంతో ప్రగతిని సాధించింది.ఇది నిర్వివాదాంశం. బాహ్యస్వాతంత్ర్యం మిరుమిట్లు గొలుపుతున్నా వేర్పాటువాదాలు, పరమత ద్వేషాలు, పరస్పర కలహాలతో సతమతమవుతూనే ఉంది నేటి భారతం.స్త్రీలపై దాడులు హత్యలు,ఆత్మహత్యలు పెరిగిపోయాయి.స్వాతంత్ర్య సమరం చేసి బాహ్యశత్రువులైన ఆంగ్లేయుల్ని తరిమికొట్టాం కానీ, అరిషడ్వర్గాలను జయించలేదు. ఈ అంతరింగిక శత్రువుల్ని ఎదుర్కొని 'ఆత్మ స్వాతంత్ర్యం 'సాధించడంలో ఘోరంగా విఫలమైనందువల్లనే, దేశప్రజలను ధర్మమార్గంలో పాలించి, శాంతిసౌఖ్యాలను అందించవలసిన దేశరక్షకులు దేశభక్షకులుగా తయారవుతున్నారు.ఈ సకల అశుభ లక్షణాలు స్వతంత్రదేశంకు నిర్వచనాలా? మన ముఖం మనకు కనబడనట్లే మన ప్రవర్తనలో ముడతలూ మనకు కనిపించవు.ముఖానికి మెరుగులు దిద్దుకోవాలంటే అద్దం ఎలాగో మనలో మంచి మార్పు రావాలంటే ఆత్మవిమర్శ అలాగే.పూర్వాకాలంలో రాజులు, చక్రవర్తులు తమ పాలనను, ప్రవర్తనను సమీక్షించుకొనేందుకు మారువేషాల్లో వెళ్లి సామాన్య ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని తమ పాలనను విశ్లేషించుకుంటూ, తమలోపాలను సరిదిద్దుకొనేవారు.ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యధోరణి వల్ల ప్రజాస్వామ్యం అడుగంటుతోంది,వారిని మరుగుజ్జు వక్షాల్లా మార్చేస్తోంది.ఈ విధంగా నేటి పాలకుల ప్రవర్తనవల్ల ఒక విధమైన నిరాశావాదంతోదేశం నిండిపోయింది. "భ్రష్టులతో"నిండిన ఈ దేశాన్ని తీర్చిదిద్దలేం" అనే నిరాశావాదం భారతీయులలో చోటుచేసుకుంది. నేను ఒంటరిగానైనా సరే దేశాన్ని కాపాడగలను, నా స్పర్శతో ఎడారులు నందనోద్యానవనాలవుతాయి, భీకరమైన పిడుగుధ్వని శ్రావ్యగానమౌతుందనీ, మహామృత్యువు మధురముక్తిగా మారుతుందన్న ఆశావాదంతో ప్రతిపౌరుడూ ముందుకు సాగాలి.నా దేశం అమరధామమని చాటాలి. ఇదే విధంగా పాలకులు త్యాగంలోనే శాశ్వతానందముందని,సర్వజనుల హితంలోనే నిజమైన సౌఖ్యముందని గుర్తెరగాలి.అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం.

- వేమూరి శ్రీనివాస్

నవతెలంగాణకు శుభాకాంక్షలు



నవతెలంగాణ దిన పత్రిక నిరంతరం ప్రజల కోసం పని చేస్తోంది. నిష్పాక్షికంగా వార్తలు రాస్తూ ప్రజా సమస్యలను వెలికి తీస్తోంది. సమాజానికి చేడు జరిగే వాటిపై కథనాలు రాస్తు అధికా రులకు సమాచారం అందిస్తుంది. ఎనిమిదో వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా నవతెలంగాణకు ప్రత్యేక అభినందనలు..

**ఉదగిరి రమ్య ఆదిరెడ్డి,
ఉమ్మడి మేడిపల్లి వ్యవసాయ
మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్**

నిష్పాక్షిక వార్తలు..



నిష్పాక్షిక వార్తలకు నిలువు టద్దం ప్రజల కోసం, ప్రజల పక్షం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నవతెలంగాణ కృషి చేస్తుండటం అభినందనీయం. విశ్లేషనాత్మక కథనాలు, వాస్తవాలకు దగ్గరగా ఉంటున్నాయి. నవ చిత్రం, ఆటలు , జిల్లా శీర్షికలు, స్టోరీలు ప్రజా ప్రతినిధులకు అధికారులను, మేథావులను ఆలోచింపజేసేవిగా ఉంటున్నాయి. కార్మికులు, కర్షకులు అన్ని వార్గల వారికి నవతెలంగాణ ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది. ప్రతిక ఉన్నతికి కృషి చేస్తున్న యాజమాన్యానికి, విలేకర్లకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు, 8 వార్షికోత్సవం సందర్భంగా సిబ్బందికి శుభాకాంక్షలు

**- వొద్దినేని హరిచరణ్ రావు,
జెడ్పి వైస్ చైర్మన్, మేడిపల్లి జెడ్పిటిసి**

నిజాలను నిర్భయంగా రాస్తోంది..



నిజాలను నిర్భయంగా రాగ, ద్వేషాలకు అతీతంగా ప్రజల ప్రక్షాన వార్తలు రాసే పత్రిక నవతెలంగాణ, రాష్ట్ర స్థాయి ప్రధాన పేజీలలో ఎడిటోరల్స్, వ్యాసాలు శాస్త్రింగా, వార్తల్లో స్పష్టత ఉంటుంది. ప్రజలను ఆలోచిం పజేసే విధంగా వార్తలు, కథనాలు ఉంటాయి. ప్రజల పక్షణ, కార్మికులకు అండగా వార్తలు రాసే ఏకైక పత్రిక నవతెలంగాణ. 8వ వార్షికోత్సవానికి ప్రత్యేక శుభాకాంక్షలు.

**- మిట్టపల్లి రమేష్ రెడ్డి
కేడీసీసీ డైరెక్టర్ పిఎసిసిఎస్ చైర్మన్ మేడిపల్లి**

వార్త విశ్లేషణాత్మక కథనాలు..



శాస్త్రీయ ఆలోచనా దృక్పథంతో వార్త కథనాలు ఉన్నాయి. అట్టడుగు వార్గలకు జరిగే అన్యాయంపై ప్రశ్నిస్తూ వార్తలు రాయడంలో నవ తెలంగాణ ముందుంటుంది. సమస్యలను వెలికితీసి ప్రభు త్వానికి మార్గనిర్దేశనం చేసేలా వార్తలు, కథనాలు రాస్తుంది. వ్యాపారాత్మక కోణంలో కాకుండా ప్రజా చైత న్యాన్ని పెంపొందించేలా సంపాదకీయాలు, వార్త విశ్లేష ణలు ఉంటాయి. రాజకీయ ఆర్థిక సమ కాలీన అంశాల విషయంలో నవతెలంగాణ ఓ ప్రత్యేక పంథాతో వ్యవహరిస్తుంది. సూటిగా స్పష్టంగా విషయాన్ని పాఠకులకు చేరవేస్తూ తన దైన శైలిలో ముందుకెళు ్తంది. నవతెలంగాణ మరిన్ని వార్షికో త్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు .

**-గాగిరెడ్డి లింగమ్మ రాజేశ్వర్‌రెడ్డి,
జగదీశ్ పేట్ గ్రామ సర్పంచ్.**

ప్రత్యేక కథనాలు రాస్తుంది...



పత్రికా రంగంలో ఒక ప్రత్యేకతను నవ తెలంగాణ దిన పత్రిక సంతరించు కుంది. ప్రజా సమస్యలపై తన దైన శైలిలో పత్రికలో ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చూపే పని చేస్తోంది. ఈ సందర్భ ంగా 8వ వార్షికోత్సవం జరుపు కుంటున్న సందర్భంగా యాజమాన్యానికి, విలేకర్లకు, సిబ్బందికి అభినం దనలు.

**జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు, మన్నెగూడెం
గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి**

ప్రజా చైతన్యాన్ని పెంపొందించేలా..



నవతెలంగాణ పత్రికలో నిష్పాక్షికంగా వార్తలు వస్తున్నాయి. ఎలాంటి బ్లాక్ మెయిలింగ్ లేకుండా ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తుంది. సమస్యలపై కథనాలు రాస్తూ ప్రజా ప్రతినిధులకు వారి విధులను గుర్తు చేయడంలో నవతెలంగాణ ముందుంటుంది. వ్యాపారాత్మక కోణంలో కాకుండా ప్రజా చైతన్యాన్ని పెంపొందించేలా సంపాదకీ యాలు, వార్త విశ్లేషణలు ఉంటాయి. రాజకీయ ఆర్థిక సమకాలీన అంశాల విషయంలో నవతెలంగాణ ఓ ప్రత్యేక పంథాతో వ్యవహరిస్తుంది.

**- పిట్టల లక్ష్మి రాజారెడ్డి
కమ్మరిపేట సర్పంచ్**

ప్రజలకు.. ప్రభుత్వానికి వారధి..



నవతెలంగాణ దిన పత్రిక 8వ వార్షికోత్సవం శుభాకాంక్షలు. ప్రజల సమస్యలు పరిష్కారంగా పని చేస్తూ ప్రజల గొంతుకగా నవతెలంగాణ కథనాలు ఉంటాయి. కథనాల్లో అధికారులను అభిప్రాయాలు తీసుకుని ప్రజలకు సమాచారం చేరవేయ డంలో ప్రతిక ముందుంటుంది. ప్రజలకు అవసరమయ్యే వార్తలు రాస్తూ వారికి సమాచారం తెలియజేస్తుంది. భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాం.

**- క్యాతం వరలక్ష్మి మహేందర్ రెడ్డి,
మేడిపల్లి సర్పంచ్**

ప్రజల కోణంలో వార్తలు...



ఏ వార్తా కథనమైన, వారైన నిజాన్ని నిర్భయంగా రాస్తున్న పత్రిక 'నవతెలంగాణ' దినపత్రిక, నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవ సందర్భంగా పత్రికకు, యాజమాన్యానికి శుభాకాంక్షలు. ప్రతి వార్తా కథనం, జరుగుతున్న సంఘ టనలు, సమావేశాలు, సభలు, సమీక్షలను నిష్పక్షపాతంగా రాస్తూ పాఠకులకు అందిస్తుందని కొనియాడారు. మానవీయ కథనాలు, ప్రజా సమస్యలపై కలం ఎక్కుపెట్టి పాఠకులకు అందిస్తూ ప్రజా సమస్యలు వెలుగులోకి తెస్తున్నారని, ఇటువంటి కథనాల వల్లే పత్రికకు ప్రజాధరణ లభిస్తుంది.

-మేరుగు మురళి గౌడ్ వెల్గటూర్ గ్రామ సర్పంచ్

ప్రజా సమస్యలపై పని చేస్తుంది..



తెలంగాణ ఏర్పడిన తర్వాత పత్రికా రంగంలో ప్రజల మనోభావాలను ఆకాంక్షలను చెప్పుకోవడానికి నవతెలంగాణ పత్రిక ఎంతగానో ఉపయోగపడుతుంది. పత్రికలు ,ప్రజలకు మేలు చేసేలా ఉండాలి. ఏడేళ్లగా ఆ కర్తవ్యాన్ని నవతెలంగాణ దిన పత్రిక నిర్వహిస్తుంది. అనేక సమస్యలను పరిష్కార మార్గలను ప్రచురింప చేసి ప్రజల మన్ననలు పోందుతున్న పత్రిక యాజమాన్యానికి వారి సిబ్బందికి నా శుభాకాంక్షలు.

**- వంగ వెంకటేశం, ఈదుల లింగంపేట సర్పంచ్,
మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు**

ప్రజల పక్షాన నిలబడి..



నిరంతరం ప్రజల పక్షాన నిలబడి.. వారి సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తుంది. నిష్పక్ష పాతంగా అనుదినం జనస్వరం ప్రజల పక్షంగా పని చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుస రిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ను ఎండగడుతూ. వాస్తవాలను ప్రజలకు తెలిపి ప్రజా చైతన్యానికి ఎంతో దోహదపడుతోంది. 8వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సామాన్యుడి గొంతుక,ప్రజల పత్రిక నవ తెలంగాణకు హార్దిక శుభాకాంక్షలు, అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందుతూ, సమస్య ఎక్కడ ఉంటే అక్కడ వాలి,పేదల పక్షపాతిగా,ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా సమస్యను పరిష్కరించే దిశగా కషి చేస్తున్న నవ తెలంగాణ దిన పత్రిక మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

**- వైస్ ఎంపీపీ మేడిపల్లి
దొంతి శ్రీనివాస్**

సిబ్బందికి యజమాన్యానికి శభాకాంక్షలు



ప్రజా సమస్యల పరిష్కారంలో నవతెలంగాణ దిన పత్రిక పాఠకుల మనస్సుల్లో చెరగని ముద్ర వేసింది. ఇప్పటికే ఆ పాత్ర పోషిస్తున్న పత్రికా యాజ మాన్యానికి, సిబ్బందికి నా అభినందనలు, శుభాభివందనాలు. పత్రికా రంగంలో ఒక ప్రత్యేక తను నవతెలంగాణ దిన పత్రిక సంతరించుకుంది. ప్రజా సమస్యలపై తనదైన శైలిలో పత్రికలో ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చూపే దిశగా ముందుకు సాగుతోంది. ఎనిమిదో వసంతంలోకి ఆడుగి డుతున్న నవతెలంగాణ యజమాన్యానికి ప్రతికా సిబ్బంది, జర్నలిస్టులకు ఇతర సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు సంచలన కథనాలు ప్రచురిస్తూ నిబద్ధత కలిగిన జర్నలిజానికి పెట్టింది పేరుగా ముందకు సాగుతున్న నవతెలంగాణకు రాష్ట్రంలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది.

**- గడ్డం (సుజికి) నారాయణరెడ్డి
సర్పంచ్ కట్లకుంట**

ప్రజా సమస్యలపై స్పందించి రాసేది నవతెలంగాణ



సమాజంలో పత్రికల పాత్ర చాలా క్రియాశీలకమైంది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులు సమాజంలో అరాచకాలు అసమాన తల పైన నిర్భయంగా నవతెలంగాణ వార్తలు రాస్తుందని. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పటికప్పుడు మేమున్నామంటూ ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా పత్రిక ఉండాలని కోరుతున్నాం. నవతెలంగాణ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

-వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్,

ప్రజా ఆదరణ పొందుతున్న పత్రిక..



నవతెలంగాణ దిన పత్రిక ప్రజా ఆదరణ పొందుతుంది. ఏ పత్రికా రాయని కథనాలు రాస్తూ ప్రజలకు దగ్గరవుతుంది. సమాజాన్ని చైతన్య పరిచే విధంగా కథనాలు రాస్తుంది. ప్రత్యేక శైలిలో వార్తలు ఉన్నాయి. 8వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ దిన పత్రిక యాజమాన్యానికి, విలేకర్లకు, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నాం.

**- దొనకంటి ఉమాదేవి రాజా రత్నాకర్‌రావు,
ఎంపీపీ మేడిపల్లి**

వారధిలా పని చేస్తుంది



ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా నవతెలంగాణ దినపత్రిక పని చేస్తుంది. ప్రజా సమస్యల పరిష్కాం ంలో కీలకపాత్ర పోషిస్తాయి. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా పని చేసి, సమాజ హితానికి, సామా న్యుడి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్న చేస్తున్న నవతెలంగాణ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

**-క్యాతం సత్తిరెడ్డి
బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు
ఉమ్మడి మేడిపల్లి మండలం**

కార్మికుల కోసం పని చేస్తుంది...



నవతెలంగాణ దిన పత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రజలకు చేయూతనందిస్తుండగా వారికి మరో చేయూతగా నిలిచి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తోంది. కార్మికులు, శ్రామికుల సమస్యలపై, వారి ఆకాంక్షలు, డిమాండ్లను ప్రభుత్వానికి తమ కథనాల ద్వారా విన్నవిస్తుంది. ప్రజలకు అండగా, భరోసాగా తమ వంతు కార్యాచరణ అందిస్తుంది.

**-తాటిపర్తి శైలందర్ రెడ్డి,
వెల్గటూర్, కాంగ్రెస్ మండలం అధ్యక్షులు**

ప్రజల పక్షాన కథనాలు..



నవతెలంగాణ దిన పత్రిక తన వంతు కృషిగా ప్రజల పక్షాన కథ నాలు రాస్తుంది. నిజాలు నిర్భయంగా రాస్తూ అధికారులకు సహకారం అందిస్తుంది. అధికా రులు అందిస్తున్న సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో నవతెలంగాణది ప్రత్యేక స్థానం. రానున్న రోజుల్లో ప్రత్యేక కథనాలు, వార్తలు రాస్తూ ప్రజలను చైతన్యం చేయాలని కోరుకుంటున్నాం.

**-ఎండి రియాజ్ మండలం
పరిషత్ కో ఆప్షన్ సభ్యులు.**

ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా కథనాలు రాస్తున్న నవ తెలంగాణ,



అనుదిన స్వరంగా ప్రజల సమస్యలను ప్రతిబింబించేలా కథనాలు రాస్తూ.... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలు పరిష్కారంలో కీలకపాత్ర పోషిస్తుంది నవ తెలంగాణ ప్రజలను చైతన్యవంతులుగా మారుస్తూ ప్రత్యేక కథనాలు శీర్షికలు ప్రచురిస్తూ కార్మిక వర్గానికి బాసటగా నిలుస్తున్న పత్రిక నవ తెలంగాణ నవ తెలంగాణ పత్రిక ఎనిమిదో వార్షికోత్సవం శుభాకాంక్షలు,

**మార్కెట్ కమిటీ చైర్ పర్సన్
లోకనిర్మల మల్లారెడ్డి,**

ప్రజల పక్షాన నవతెలంగాణ కథనాలు,



నవతెలంగాణ దినపత్రిక తన వంతు కృషిగా ప్రజల పక్షాన కథనాలు రాస్తుంది. నిజాలు నిర్భయంగా రాస్తూ అధికారులకు సహకారం అందిస్తుంది. అధికారులు అందిస్తున్న సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో నవతెలంగాణది ప్రత్యేక స్థానం ఉందని. నవ తెలంగాణ పత్రిక ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి జర్నలిస్టులకు సిబ్బందికి శుభాకాంక్షలు.

-పెగడపల్లి తహసిల్దార్ ఫారుక్,

ప్రజాస్వామ్య రక్షణక కరదీపిక నవతెలంగాణ



ప్రజాసామ్య రక్షణకు కరదీపికగా 'నవతెలంగాణ' నిలవాలి. ప్రజా సమ స్యల పరిష్కా రానికి మార్గద ర్శకత్వం చూపే వెలుగు రేఖగా మరింత ప్రకాశించాలి. రాజకీయాలకు అతీతంగా మున్ముందుకు నడవాలని కోరు కుంటూ ఎనిమిదో వసంవతంలోకి అడుగు పెడుతున్న 'నవతెలంగాణ' పత్రికకు ప్రత్యేక శు భాకాంక్షలు.

– పుంద్రా శ్రీనివాస్ రెడ్డి ,
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా..



ప్రజలకు, ప్రభు త్వానికి వారధిగా నవతెలంగాణ నిలుస్తోంది. ముఖ్యంగా కష్టజీవుల పక్షాన నిలబడే ఏకైక పత్రికగా పేరుగాంచింది. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ ప్రజల వాయిస్‌ను అందిస్తూ ఎనిమిదో వసంతంలోకి అడుగుపెడుతున్న 'నవతెలంగాణ' మరింత దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను.

–ముద్దం సత్యనారాయణగౌడ్,
బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు

పత్రికలు సమాజానికి మార్గదర్శి



వంటివి. రాగ, ద్వేషరహితంగా, జనహితాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని సామాజిక ప్రయోజనం కోసం పాటుపడే పత్రికలకు ప్రజాదరణ ఎల్లప్పుడూ ఉంటుంది. ఆ కోవకు చెందిన పత్రికల్లో నవతెలంగాణ ముందుంటుంది. జనహితమే అభిమతంగా సాగుతున్న నవతెలంగాణ ఎనిమిదో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మరింత దినదినాభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను.

– సర్పంచ్ వన తడుపుల
నాగరాజు మొగిలిపేట







నవతెలంగాణ పత్రిక 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



ప్రజా సమస్యలను పరిష్కరిం చడంలో నవతెలంగాణ పత్రిక ది బాధ్యతాయుతమైన పాత్రని పోషిస్తుం ది. నవతెలంగాణ పత్రికకు యజ మాన్యానికి విలేకరులకు 8 వ వార్షికో త్సవ శుభాకాం క్షలు. రాబోయే రోజుల లో నవ తెలం గాణ పత్రిక ఎంతో అభివృద్ధి సాధించి ప్రజా సమస్యలు పరిష్కారాల్లో కీలక పాత్ర పోషించాలి.

–తోట శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ
మండల అధ్యక్షుడు









శాంతి భద్రతల రక్షణకు కృషి



మల్లాపూర్ ఎస్ఐ గోస్కే నవీన్ కుమార్

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలో శాంతిభద్రల పరక్షణకు ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. ప్రజలకు ఏ సమస్య ఉన్నా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయొచ్చు. మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం ప్రజల సమస్యలపై పేద, బడుగు బల హీన వర్గాల, కార్మికుల పక్షాన నిరంతర పోరాటం చేస్తున్న నవ తెలంగాణ పత్రికకు 8వ వార్షికోత్సవ ప్రత్యేక శు భాకాంక్షలు తెలుపుతున్న ఎస్ఐ గోస్కే నవీన్‌కుమార్‌తో ముఖముఖీ..

నవతెలంగాణ: సంబంధిత పిటిషన్లను తీసుకుంటున్నారా?

ఎస్ఐ: భూములకు సంబంధించిన సమస్యలు పోలీసు స్టేషన్ పరిష్కరించలేం. అవి కోర్టు పరిధిలోకి వస్తాయి. అందుకే ఫిర్యాదు దారులు కోర్టును ఆశ్రయించాలి.

నవతెలంగాణ: గంజాయి నియంత్రణపై చర్యలుతీసుకున్నారా?

ఎస్ఐ: గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడు తున్నాం. ఇటీవల గంజాయిని అమ్మే వారిపై కేసులు నమోదు చేశాం.

నవతెలంగాణ: బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే వారిపై కేసులు నమోదు చేశారా?

ఎస్ఐ:ప్రతిరోజు బహిరంగ ప్రదేశాలను తనిఖీలు నిర్వహిస్తున్నాం. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నాం. మద్యం తాగి వాహనం నడిపితే కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం.

నవతెలంగాణ: ద్విచక్ర వాహనం మైనర్లు నడుపుతున్నారు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్ఐ: మైనర్లు ద్విచక్ర వాహనాలను నడుపుతున్నట్టు మా దృష్టికి వచ్చింది. మైనర్లకు తల్లిదండ్రులు టెలిఫోన్లు, ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదు. ఇటీవల జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మండలంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాం. అందులో సుమారు పదిమంది లైసెన్సు లేకుండా బండికి నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడపగా, మైనర్లకు ఫైన్ విధించి, వాహనం ఇచ్చిన వారిపై కేసు నమోదు చేశాం. అనంతరం మైనర్లను వారి తల్లిదండ్రులను జగిత్యాల జిల్లా కేంద్రంలో అవగాహన సదస్సుకు హాజరయ్యేలా చేసాం. మరోసారి పునరావతమైతే కఠిన చర్యలు తీసుకుంటాం.

నవతెలంగాణ: అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకున్నారా?

ఎస్ఐ: గ్రామాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నాం, గ్రామాల్లో ఎప్పటికప్పుడు పర్యటి స్తున్నాం. ఇసుక రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకు ంటాం. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని తహసీల్దార్‌క కు బైండో వరకు పంపాం.

నవతెలంగాణ: అనుమిత వ్యక్తులను ఎలా గుర్తిస్తున్నారు?

ఎస్ఐ: గ్రామాల్లో ఏదైనా సమస్యలు వాటిల్లుతే 100 సమాచారం అందించాలి. అపరిచిత వ్యక్తులు సంచరించిన స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా పోలీసులకు సమాచారం అందించాలి. బస్టాండ్లో వద్ద మహిళలతో విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు నిఘా కొనసాగుతుంది. గ్రామాలలోని ప్రధాన కోడల వద్ద ప్రతిరోజు సాయంత్రం కానిస్టేబుల్ పర్యవేక్షిస్తున్నారు. ఎటువంటి ఇబ్బందులు ఏదైనా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.

నవతెలంగాణ:మండలంలో శాంతి భద్రతల ఎలా ఉన్నాయి?

ఎస్ఐ: గ్రామాలలో ఏవరైనా అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటున్నాం. నాయ్యం కోసం వచ్చిన వారికి అండగా నిలిచి నాయ్యం జరిగేలా కృషి చేస్తున్నాం.

నవతెలంగాణ: పాత నేరస్తులపై నిఘా కొనసాగుతుందా?

ఎస్ఐ: గతంలో నేర చరిత్ర కలిగిన వారిపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నాం. పాత నేరస్తుల బయోడేటా ప్రత్యేక రిజిస్టర్ ద్వారా ఏర్పాటు చేసి, నేరచరిత్ర కలిగిన వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్నాం. వారం రోజులకు ఒకసారి లేదా ప్రతి రోజుకు ఒకసారి స్టేషన్లో రిజిస్టర్లు సంతకం చేయాలని తెలిపాం. దీని ద్వారా నేర చరిత్ర కలిగిన వారు మార్పు కలిగే అవకాశం ఉంది. వీరిపై ప్రత్యేకంగా ఎప్పుడు కొనసాగుతూనే ఉంది.

నవతెలంగాణ:మండలంలో పేకాట శిబిరాలు కొనసాగుతున్నాయా?

ఎస్ఐ: గోదావరి పరివాహక ప్రాంతాలలో అప్పుడప్పుడు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుతుంది. ఇటీవల కొంతమంది పేకాట ఆడవారి అరెస్టు చేసి కేసులు నమోదు చేశాం. పేకాటకు దూరంగా ఉండాలని ఆడే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాం. తద్వారా కొంతైనా మార్పు లభిస్తుందని ఆశిస్తున్నా.

నవతెలంగాణ: సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామాలలో ఎవరైనా ముందుకు వస్తున్నారా?

ఎస్ఐ: గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ఎన్ఆర్ఐలు ముందుకు రావాలి, ఇప్పటివరకు గ్రామ పెద్దమనుషులు సహకారంతో ఆయా గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసాం. సీసీ కెమెరాల ద్వారా గ్రామాలలో నేరాల నియంత్రణకు సహాయపడుతున్నాయి.

ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దు

మల్లాపూర్ తహసీల్దార్ లకావత్ వీర్ సింగ్



నవతెలంగాణ-మల్లాపూర్

ప్రజల మధ్య దళారులను నమ్మి మోసపొద్దు, తహసీల్దార్ కార్యాల యంలో నేరుగా స్పందించి తమ సమస్యలు పరిష్కరించుకోవాలి. భూ సమస్యల కోసం రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి పెడుతున్నామని చెబుతున్న మల్లాపూర్ తహసీల్దార్ లకావత్ వీర్ సింగ్‌తో నవతెలంగాణ ముఖముఖీ..

నవతెలంగాణ: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఎలా కషి చేస్తారు...

తహసీల్దార్: ముందుగా 8వ వార్షికోత్సవ శు భాకాంక్షలు. గ్రామాలలో రెవెన్యూ పరమైన సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. ధరణిలో పోర్టల్లో చాలా సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయని అన్నారు.

నవతెలంగాణ వీఆర్వోలు లేక పోవడంతో గ్రామాలలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా.?

తహసీల్దార్: గ్రామాలలో వీఆర్వోలు, లేకపోవడంతో గ్రామంలో ఏమి జరుగుతుందో తెలియకపోవడంతో పాటు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంక్షేమ పథకాలను ప్రజలకు చేర వేసేందుకు వీఆర్వోలు కృషి చేసేవారు.

నవతెలంగాణ: ధరణి రిజిస్ట్రేషన్ ఎలా కొనసాగుతుంది.?

తహసీల్దార్: ధరణి రిజిస్ట్రేషన్లు నిరంతరంగా కొనసాగు తున్నాయి. ఇప్పటివరకు ఆయా గ్రామాలలో రిజిస్ట్రేషన్ స్లాట్ బుక్ చేసుకోగా, రిజిస్ట్రేషన్ చేశాం. మిగతా కోర్టు కేసులు ఇతర సమస్యలతో పెండింగ్‌లో ఉన్నాయి. రిజిస్ట్రేషన్ అయిన పట్టా పాస్ బుక్ అందుతుంది.

నవతెలంగాణ: ఇసుక రీచ్ల నుంచి ఇసుక రవాణాకు అనుమతిస్తున్నారా?

తహసీల్దార్ :మండలంలోని వివిరావు పేట గ్రామం ఇసుక రీచ్ నుంచి డీడీలు కట్టిన వారికి అనుమతి ఇస్తున్నాం. ఈ సంవత్సరం అకాడమీ 1017 డీడీలకు అనుమతి ఇచ్చాం. ఇయర్లో డీడీలు కట్టకుండా అక్రమంగా ఇసుక రవాణా చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలలో పర్యవేక్షిస్తున్నాం.

నవతెలంగాణ:.మండలంలో ఎన్ని రేషన్ షాపులు ఉన్నవి?

తహసీల్దార్: .మండలంలో 37 రేషన్ షాపులు ఉన్నాయి. మండల వ్యాప్తంగా 16 వేల 848 రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతినెల వారి కోట ఆధారంగా బియ్యాన్ని పంపిణీ రేషన్ డీలర్లు చేపడు తున్నారు.

నవతెలంగాణ: ఆన్‌లైన్‌లో వచ్చే సర్టిఫికెట్లను త్వరగా అందజేస్తున్నారా?

తహసీల్దార్: మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న క్యాస్ట్ ఇన్కమ్ ఇతర సర్టిఫికెట్లను త్వరగా ఇచ్చేం దుకు కృషి చేస్తున్నాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు వేరు కాకుండా చూస్తు న్నాను. రాబోయే రోజులలో మరింత తొందరగా అందిం చేందుకు కృషి చేస్తా. ప్రజలకు నిరంతరాయంగా అందుబాటులో ఉంది సేవ చేయడమే నా బాధ్యత

పట్టుబట్టి కొలువుకొట్టి

- ఎస్ఐ ఫలితాల్లోయువతి సత్తా
- పేదరికాన్ని జయించి.. లక్ష్యాన్ని చేరుకొని..
- సమాజం, తల్లి దండ్రుల ప్రోత్సాహంతోనే
- ఆడపిల్లలకు ఆదర్శంగా నిలిచిన సుప్రియ



నవతెలంగాణ-వెల్గటూర్

అమ్మాయిది నిరుపేద కుటుంబ. జీవితంలో ఉన్నతంగా ఎదగాలన్న పట్టుదల.. తల్లిదండ్రులు పడుతున్న కష్టం తీర్చాలని కృతనిశ్చయం.. పట్టుదలతో చదివి చదివి లక్ష్యాన్ని చేరుకుంది. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో ఎస్సై ఉద్యోగాలు సాధించించిన సుప్రియపై ప్రత్యేక కథనం..

వెల్గటూర్ మండలంలోని అంబరిపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన ముడి మాడుగుల పద్మ సత్తయ్య దంప తులకు ముగ్గురు కూతుర్లు. పెద్ద కూతురైనా సుప్రియ ఎస్సై రాత పరీక్షలతో పాటు, కాని స్టేబుల్ గ్రూపు 4పరీక్షలు ప్రిపేర్ అయ్యి, 400/226 మార్క్‌లు సాధించి సివిల్ ఎస్సైగా ఎంపికైంది. తమ కూతురు సివిల్ ఎస్సైగా ఉద్యోగానికి ఎంపిక కావడంతో తల్లిదండ్రుల ఆనందం అంతా ఇంతా కాదు. తాము నిత్యం పడిన కష్టానికి నేడు ఫలితం లభించిందని ఆ తల్లిదండ్రుల ఆనందం పరవాళ్ళు తొక్కింది. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునని సుప్రియ నిరుపించారు.

చిన్ననాటి నుండి ప్రభుత్వ బడిలో విద్యాభ్యాసం...

పుట్టినా ఊరిలోనే 1వ తరగతి 7వరకు, 8వ తరగతి నుండి 10తరగతి, ఎండపెల్లిలో ఇంటర్, డిగ్రీ రాజారాంపల్లి ప్రయివేట్ కళాశాలలో చదువు పూర్తి చేసింది.కరీంనగర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ పిజి కళాశాలలో పీజీ పూర్తి చేసింది.

మామయ్య మార్గందర్శకం

తాను ఎస్సైగా కొలువు పొందడానికి దుర్గం లక్ష్మణ్ కానిస్టేబుల్ మామయ్య సహకారంతో మోదటి సారిగా జాబ్ సాధించినట్టు యువతి పేర్కొంది. ఎలాంటి కోచింగ్ తీసుకోలేదని, మామయ్య పూర్తి సలహాలు సూచనలతో చదివి విజయం సాధించినట్టు చెప్పారు.

సమాజంతో పాటు, తల్లి దండ్రులు ప్రోత్సాహంతోనే..

తాను ఉద్యోగం సాధించడానికి కారణం, అమ్మనాన్నలు, మేన మామతో పాటు, సమాజ ప్రభావం ఉందని యవతి పేర్కొంది. సమాజానికి కూడా ఎంతో ఋణ పడి ఉంటానని, ఉద్యోగంలో చేరిన తరువాత పేదల కోసం పని చేస్తానని పేర్కొంది. లక్ష్యం ఎంచుకుని చదివితే మహిళలు కూడా అన్ని రంగాల్లోాణించవచ్చు అని తెలిపారు.

ప్రజా గొంతుకు నవతెలంగాణ



నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యల పరిష్కా రానికి నవతెలంగాణ దినపత్రిక కృషి చేస్తుంది. నవతెలంగాణ పత్రిక యాజమాన్యం సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజల తరఫున పోరాడుతూ ప్రజా సమస్య పరిష్కా రానికి పోరాడుతున్న ఏకైక పత్రిక. ఇలాంటి పత్రిక సమాజంలో మరెన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి మరెన్నో కథనాలు ప్రచురించి ప్రజల సమస్య పరిష్కారానికి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు

– డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి

రైతుల పక్షాన నిక్కచ్చిగా రాసే దినపత్రిక నవతెలంగాణ



నవతెలంగాణ పత్రిక ప్రజల సమస్య పట్ల రైతు పక్షాన వార్తలు వార్తలు రాస్తుంది. రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తుంది. నవ తెలంగాణ పత్రిక మరింత విస్తరించాలని మనసారా కోరుకుంటున్నాను. నవ తెలంగాణ విలేకరులకు సిబ్బందికి యాజమాన్యానికి ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు

–నుతుల సంజీవ రెడ్డి రైతు









- ఏరంగంలో చూసినా విప్లవాత్మక మార్పులే!
- పునరుజ్జీవపథకంతో మెట్టభూములకు సాగునీరు
- ఉమ్మడిజిల్లాలో అత్యధిక వరి దిగుబడి జగిత్యాలలోనే...
- ఊరూరా చెరువుల పునరుద్ధరణ, వాగుపై పదుల సంఖ్యలో చెక్‌డ్యామ్‌లు
- విద్య, వైద్య రంగాల్లో విస్తృతపరిచిన ప్రభుత్వ సేవలు
- మౌలిక వసతుల కల్పనలతో రూపురేఖలు మారిన జిల్లా ముఖచిత్రం

అభివృద్ధి పథంలో జగిత్యాల

జగిత్యాల జిల్లా అంటేనే ఒకప్పుడు ఉద్యమ ఖిల్లాగా పేరొందింది. పేదరికం, ఉపాధిలేక గల్ఫ్‌దేశాలకు వలసలుగా పేరొందిన జిల్లా ఇప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధిపథకంలో దూసుకుపోతోంది. 6మున్సిపాలిటీలు ఉన్న ఈ జిల్లాలో గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణ జనాభా ఎక్కువే. వీరందరికీ మౌలిక వసతుల కల్పనలో బీఆర్ఎస్ సర్కారు సక్సెస్ అయిందనే చెప్పవచ్చు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఇతర మౌలికసదుపాయాల కల్పనలో విప్లవాత్మక మార్పులే కనిపిస్తున్నాయి. 2014నాటి కంటే ముందున్న పరిస్థితులకు ఇప్పుడున్న స్థితిగతులు పూర్తి భిన్నంగామారాయి. సాగు రంగానికి సమృద్ధిగా నీటి వసతి కల్పించడంతో వరిసాగులో జగిత్యాల జిల్లా టాప్‌గా నిలిచి ఔరా! అనిపించగా.. కార్పొరేట్‌స్థాయి విద్య, వైద్యం అందిస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆస్పత్రులు పేదలకు అండగా నిలుస్తున్నాయి. ఇలా చెప్పకుంటూ పోతే అనేకఅంశాలల్లో ప్రగతిసాధించిన జగిత్యాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రస్థానంపై ప్రత్యేక కథనం....

- నవతెలంగాణ, కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి



పథకాలతో సాగు రంగానికి జవజీవాలు

రైతుబంధు పథకం ద్వారా జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకూ సుమారు 2 లక్షల 17 వేల 647 మంది రైతులకు రూ.1868 కోట్లు ముందస్తు పంట పెట్టుబడి కింద రైతుల ఖాతాలలో నేరుగా అయ్యాయి. రైతుభీమా పథకం ద్వారా జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు వివిధ కారణాలతో అకాల మరణం చెందిన 3 వేలా 152 మంది రైతుల కుటుంబాలకు రూ.157.60లక్షలుబీమా పరిహారం చెల్లించారు. ప్రస్తుతం ప్రత్యామ్నాయ పంట కింద ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తున్నారు. ఇందుకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాలో జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 729 హెక్టార్లలో 664 మంది రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగు కోసం రాయితీని పంది సాగు చేస్తున్నారు.

గోదాముల నిల్వ సామర్థ్యం పెంపు....

రైతులు తమ పంట ఉత్పత్తులను నిలువచేసుకోవడం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున గోదాములను నిర్మించింది. రాష్ట్రం ఏర్పడక ముందు జిల్లాలో 29 వేల 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 23 గోదాములు మాత్రమే ఉండేవి. ఇప్పుడు రూ.31 కోట్లతో 52 వేలా 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల 14 ఆధునిక వ్యవసాయ గోదాములను కొత్తగా నిర్మించారు. గతంలో 9 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉండగా, రైతుల సౌలభ్యం కోసం కొత్తగా 4 వ్యవసాయ మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేశారు. రైతులు తాము పండించిన పండ్ల ఉత్పత్తులను నేరుగా విక్రయించేందుకు వీలుగా రూ.7 కోట్లతో చల్ గల్ పండ్ల మార్కెట్ లో 4 భారీ షెడ్లు నిర్మించారు.

రైతువేదికలు

దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో రైతువేదికలను నిర్మించారు. గతంలో జిల్లాలో ఒక మండలానికి ఇద్దరు లేదా ముగ్గురు వ్యవసాయ విస్తరణ అధికారులు మాత్రమే ఉండేవారు. ప్రస్తుతం జిల్లాలోని 71 క్లస్టర్ ల పరిధిలో రైతువేదికలను నిర్మించి, 71 మంది వ్యవసాయ విస్తరణాధికారులను నియమించారు. తద్వారా రైతులకు సాగు మెళకువలు, వ్యవసాయ నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తున్నారు.

కొనసాగింపు.. 7వ పేజీలో..

విద్యుత్ సంస్కరణలతో 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్...

అన్ని రంగాలకు 24 గంటలతో పాటు నిరంతరాయంగా వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేస్తున్న నేపథ్యంలో పవర్ హాలిడేలకు శాశ్వత ముగింపు పలికారు. జగిత్యాల జిల్లాలో ప్రతి సంవత్సరం రూ.605 కోట్లను వెచ్చించి లక్షా 34 వేల 619 వ్యవసాయ బావులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ను సరఫరా చేస్తున్నారు. లోవోల్టేజ్ సమస్యలను తీర్చడం కోసం గత ఆర్థిక సంవత్సరంలో 232 కొత్త ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు 102 కొత్త ట్రాన్స్ ఫార్మర్లను బిగించారు. జిల్లాలో పరిశ్రమలు, వ్యవసాయ రంగానికి నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా 220/132 కే.వి సబ్ స్టేషన్లు (1), 220/11 కే.వి సబ్ స్టేషన్లు (2), 132/33 కే.వి సబ్ స్టేషన్లు (8), 33 /11 కేవీ సబ్ స్టేషన్లు (116) నిర్మించారు. మరోవైపు సౌభాగ్య స్కీం కింద 4 వేల 140 గహ సర్వీసులకు, 71 రైతువేదికలకు విద్యుత్ సదుపాయం కల్పించారు. 2600 మంది నాయిబ్రాహ్మణులకు, 1,726 మంది రజక వత్తుల వారికి కొత్త విద్యుత్ కనెక్షన్లను ఉచితంగా ఇచ్చి, నెలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు వాడుకోవడానికి రాయితీని కల్పిస్తున్నారు.

పునరుజ్జీవంతో ఆయకట్టుకు దన్ను...

'నా తెలంగాణ కోటి రతనాల వీణ" అనే దాశరథి మాటలు వాస్తవ రూపం దాల్చాలని ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. ఇందులో భాగంగానే శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి రూపకల్పన చేసి కార్యరూపం దాల్చి పూర్తి చేసింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటి లభ్యత సరిగా లేని కారణంగా తెలంగాణ ఏర్పాటుకు ముందు జగిత్యాల జిల్లాలో సరైన అయకట్టుకు నీరు అందివ్వలేకపోయారు. ప్రాజెక్టు నీటి ఉనికిని కూడా కోల్పోవాల్సివచ్చింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టు స్థిరీకరణను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పునరుజ్జీవన పథకం ద్వారా సుమారు 4 లక్షల 50 వేల ఎకరాలకు రోజుకు ఒక టిఎంసి ద్వారా సాగునీటిని సరఫరా చేయగలుగుతున్నారు. వరద కాలువ నుండి కాకతీయ కాలువకు లింక్ కెనాల్‌తో అనుసంధానం చేసి కాళేశ్వరం జలాలను డిస్ట్రిబ్యూటరీ డీ-70 నుండి డీ-94 కింద గల సుమారు 2 లక్షల 50 వేల ఎకరాలకు ఆయకట్టును స్థిరీకరించారు. మోతె కాలువ ద్వారా 26 వేల 480 ఎకరాలకు కొత్త ఆయకట్టు పనులు పురోగతిలో ఉన్నాయి.

మెట్టప్రాంతంలో జలసిరులు

వేసవిలో సైతం మత్తడి దుంకుతూ అలుగెల్లుతున్న చెరువులు, ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా రిజర్వాయర్ లకు వెళ్ళుతున్న నదీ జలాలు సాగునీటి రంగంలో తెలంగాణా సాధించిన అద్భుతాలను అవిష్కరిస్తున్నాయి. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు సాగునీటి రంగంలో తీరని అన్యాయం జరిగింది. బావులు, బోర్లె దిక్కయిపోయిన రైతాంగం అప్పుల బాధలతో ఆత్మహత్యలపాలైంది. పాడుబడిన ఇండ్లు, బీడు పడిన పొలాలతో ఈ ప్రాంతం బిక్క చచ్చిపోయింది. ప్రస్తుతం తెలంగాణ సాగునీటి రంగంలో స్వర్ణయుగాన్ని తలపిస్తున్నది. భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణంతో తెలంగాణ సస్యశ్యామల మాగాణంగా సాక్ష్యాత్కరిస్తున్నది. అందులో భాగంగానే రోళ్లవాగు ప్రాజెక్ట్ బీర్ పూర్ మండల కేంద్రంలో నీటి నిలువ సామర్థ్యాన్ని 0.25 టీఎంసీ నుండి 1.00 టీఎంసీ లకు పెంచుటకు రూ.60.24కోట్లు ఖర్చు చేసింది. నిర్మాణ దశలో కొన్ని మార్పులు, చేర్పుల కారణంగా నిర్మాణ వ్యయం అదనంగా రూ.76.54కోట్లు మంజూరు చేసి పనులు వేగిరం చేశారు. ప్రస్తుతం రోళ్ల వాగు ప్రాజెక్ట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. దీని వలన 20 వేల ఎకరాల ఆయకట్టు కొత్తగా సాగులోకి వస్తుంది. మరోవైపు ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలోని బోలి చెరువు (బంధం) నీటి నిల్వ సామర్థ్యం 0.175 టీఎంసీ నుండి 0.350 టీఎంసీకి పెంచేందుకు రూ.4.88కోట్లు ఖర్చు చేసి పనులు పూర్తి చేశారు. దీనివలన 5 వేలా 44 ఎకరాలు ఆయకట్టు సాగులోకి వచ్చింది.గతంలో జగిత్యాల జిల్లా పరిధిలో 116 భూగర్భ జల అతివినియోగ గ్రామాలు ఉండేవి. ప్రస్తుతం భూగర్భజలు పెరగడం వలన జిల్లాలో ఆ పరిస్థితి లేదు.

పునరావాసం చెల్లింపు...

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు బాధితులకు గతంలో ఎవరైతే బాధితులు ఉన్నారో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రత్యేక చొరవ తీసుకుంది. ప్రత్యేక జీఓ తెప్పించి ముంపు గ్రామాలైన రాంనూరు, కోటిలింగాల, మొక్కట్ రావుపేట, తాళ్ల కొత్తపేట, చెగ్యాం గ్రామాలకు చెందిన 348 మంది లబ్ధిదారులకు రూ.2లక్షల చొప్పున రూ.6.96కోట్లు ఒకేసారి చెల్లించింది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు గ్రామమైన ముక్కట్ రావుపేట గ్రామానికి స్పెషల్ ప్యాకేజీ కింద 488 మంది లబ్ధిదారులకు రూ.3లక్షల చొప్పున రూ.14.64కోట్లు చెల్లించింది. మరో ముంపు గ్రామం రాంనూరుకు ప్రత్యేక జీఓ తెప్పించి 53 మంది లబ్ధిదారులకు రూ.2 లక్షల చొప్పున రూ.కోటీ 6 లక్షలు అందించింది. ఇంకో ముంపుగ్రామం చెగ్యాం లో మిగిలిన ఇండ్లకు ప్రత్యేక జీవో తెప్పించి వాటిని నోటిఫై చేసింది.

మిషన్ కాకతీయతో చెరువుకు పునరుజ్జీవం...

కాకతీయుల నుండి అసఫ్ జాహీల దాకా నిర్మించి, పరిరక్షించిన చెరువులు సమైక్య రాష్ట్రంలో శిథిలమైపోయాయి. కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్ర సారథిగా పగ్గాలు చేపట్టిన వెంటనే చెరువుల పునరుద్ధరణ కోసం మిషన్ కాకతీయ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం గొప్ప ఫలితాలను ఇచ్చింది. చెరువులు బాగుపడడంతో నీటి నిల్వ సామర్థ్యం బాగా పెరిగింది. ప్రాజెక్టులతో అనుసంధానం చేయడంతో వేసవిలో సైతం చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ పథకంలో భాగంగా జిల్లాలో నాలుగు దశల కింద ఇప్పటివరకు రూ.67.30లక్షలతో 263 చెరువుల పనులు పూర్తయ్యాయి. జిల్లాలో రూ.91 కోట్లతో 35 చెక్ డ్యాంల నిర్మాణ పనులను చేపట్టగా వాటిలో ఇప్పటివరకు 13 పూర్తిఅయ్యాయి. మిగతా పనులు వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నాయి.

వరి దిగుబడిలో జగిత్యాల టాప్

సాగుజలాలు, భూగర్భ జలాల లభ్యత పెరగడం వల్ల జగిత్యాల జిల్లాలో తెలంగాణ ఏర్పాటుకు ముందు 3 లక్షల 45 వేల ఎకరాలలో ఉన్న నికర సాగుభూమి కాస్త 2023 నాటికి 4 లక్షల 42 వేల ఎకరాలకు పెరిగింది. వరి సాగు చేస్తున్న రైతన్నలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటూ వారు పండిస్తున్న ధాన్యాన్ని ప్రభుత్వ మద్ధతు ధరకు కొనుగోలు చేస్తుంది. 2022-23 యాసంగి సీజన్ లో ఇప్పటివరకు 413 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 27 వేల 849 మంది రైతుల నుంచి 4లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరించారు. ప్రతియేటా వానాకాలం, యాసంగి సీజన్లు కలిపి 7.5లక్షల మెట్రిక్‌టన్నుల నుంచి 8లక్షల మెట్రిక్‌టన్నుల దిగుబడి వస్తోంది. మరోవైపు పేదలకు ఆహార భద్రత కార్డు కింద జిల్లాలోని 3,07,609 కుటుంబాల్లోని 8,85,619 మందికి చౌక ధరల దుకాణాల ద్వారా ప్రతినెలా బియ్యం అందిస్తున్నారు.



మిషన్ భగీరథ

మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలను సంపూర్ణంగా అధిగమించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. దీనిని ప్రేరణగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం 'హర్ ఘర్ జల్ యోజన' కార్యక్రమాన్ని సైతం చేపట్టడం గమనార్హం. జిల్లాలో మిషన్ భగీరథ పథకం క్రింద జగిత్యాల జిల్లాలో రూ.1430 కోట్ల వ్యయంతో 497 ఆవాసాల్లోని 9.88లక్షల మంది జనాభాకు సురక్షిత తాగునీరు అందుతోంది.

డబుల్ బెడ్ రూం ఇండ్లు

ఇండ్లు లేని నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవనం సాగించేలా అన్ని సదుపాయాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వం నిర్మిస్తుంది. జగిత్యాల జిల్లాకు మొత్తం 8 వేల 772 రెండు పడక గదుల ఇండ్లు మంజూరు కాగా, వీటిలో 4 వేల 715 ఇండ్ల నిర్మాణం పూర్తయింది. మిగతా ఇండ్లు వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నాయి. సొంత జాగాలో ఇండ్లను నిర్మించుకునేందుకు ఇండ్లు లేని పేదలకు ప్రతి కుటుంబానికి మూడు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించే 'గహలక్ష్మి'ని కూడా ప్రారంభించింది.

హరితహారంతో పచ్చని జగిత్యాల

పురపాలక సంఘాలు, గ్రామ పంచాయితీలు తమ వార్షిక బడ్జెట్లో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కింద కేటాయించి పచ్చదనం పెంపునకు ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు 8 విడతలలో 7.56 లక్షల మొక్కలను జిల్లా వ్యాప్తంగా నాటారు. హరితహారంలో భాగంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతీ గ్రామంలో, మున్సిపాలిటీల్లో నర్సరీలను ఏర్పాటు చేశారు. అటవీ పునరుద్ధరణలో భాగంగా ఈ సంవత్సరం వేయి హెక్టార్ల విస్తీర్ణంలో అటవీ పునరుత్పత్తి అయింది.



పేదల సం'క్షేమం'మే ధ్యేయంగా..

గత ప్రభుత్వాలు కంటి తుడుపుగా 200 రూపాయలు పెన్షన్ ఇవ్వగా తెలంగాణ ప్రభుత్వం ఆసరా ఫించన్ కింద ఇచ్చే మొత్తాన్ని 2 వేల 16 రూపాయలకు పెంచింది. దివ్యాంగులకు 3 వేల 16 రూపాయలకు పెంచింది. ఎవ్వరూ డిమాండ్ చేయకపోయినా బీడీ కార్మికులకు ఒంటరి మహిళలకు, ఫైలేరియా బాధితులకు, డయాలసిస్ పేషెంట్లకు సైతం 2 వేల 16 రూపాయల చొప్పున ప్రతి ఒక్కరికి ఇస్తోంది. ఆడ పిల్లల పెండ్లి ఖర్చుల భారం భరించలేక నిరుపేదల కుటుంబాలకు ప్రభుత్వం రూ.లక్షా 116 పెండ్లికానుకను అందిస్తోంది. ఇప్పటివరకు కళ్యాణలక్ష్మి ద్వారా 34,275 మందికి, షాదీ ముబారక్ ద్వారా 3,769 మందికి ఆర్థిక సాయం అందజేశారు. 2017 జూన్ 2న గర్భిణుల కోసం తీసుకొచ్చిన కేసీఆర్ కిట్ కింద ఇప్పటివరకు జిల్లాలో 36,516 మందికి రూ.35కోట్లకుపైగా పారితోషికాన్ని అందజేశారు.

కార్పొరేట్‌స్థాయిలో ప్రభుత్వ వైద్యసేవలు

జగిత్యాల జిల్లాలో 100 పడకల మాత శిశు కేంద్రాన్ని ఏర్పాటు చేసి అత్యుత్తమ ప్రసూతి సేవలు అందిస్తున్నారు. కోరుట్ల పట్టణంలోని 30 పడకల సామాజిక ఆస్పత్రిని 100 పడకల ప్రాంతీయ ఆస్పత్రిగా మార్చారు. మెట్‌పల్లిలో 50పడకల ఆస్పత్రి, ధర్మపురిలో 50 పడకల మాత శిశు ఆస్పత్రి భవనాల నిర్మాణ పనులు సాగుతున్నాయి. 2014లో లక్షకు 92గా ఉన్న మాతృ మరణాల రేటును 2022నాటికి గణనీకంగా తగ్గి 43కు చేరింది. తెలంగాణ రోగ నిర్ధారణ కేంద్రాన్ని సైతం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి 57 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రేడియాలజీ కేంద్రాన్నీ ఏర్పాటు చేశారు. దీని ద్వారాప్రజలకు ఎక్సరే, ఈసీజీ, 2డి ఏకో, మామోగ్రఫీ, సీటీ స్కాన్ మొదలైన పరీక్షలు చేస్తున్నారు. కంటివెలుగు కార్యక్రమం ద్వారా జిల్లాలో మొదటి విడతలో 6,47,684మందికి, రెండో విడతలో 6,03,641 మందికి పరీక్షలు చేసి 1.67లక్షల మందికి కంటి అద్దాలు ఉచితంగా అందించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద జిల్లాలో 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 8 రకాల పరీక్షలు చేస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 5,714మంది మహిళలకు వైద్య పరీక్షలు చేసి 303 మందికి మెరుగైన వైద్యాన్ని జిల్లా కేంద్ర ఆస్పత్రిలో అందించారు.





అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



స్వాతంత్ర్య దినోత్సవ మరియు వార్షికోత్సవ ప్రత్యేక సంచిక - పెద్దపల్లి జిల్లా

08 పేజీలు | మంగళవారం 15 ఆగస్టు 2023 | www.navatelangana.com

- మా ముగ్గురం అక్క చెల్లెలు ఉద్యోగాలు సంపాదించారు
- పెద్దపల్లి జిల్లాలో పల్లె ప్రగతి పట్టణ ప్రగతి పైనే ప్రధాన దృష్టి సారిస్తా
- ప్రతిరోజు ఒక గ్రామం తనిఖీ చేస్తా, ప్రతి వారం ఏదో ఒక శాఖపై సమీక్ష నిర్వహిస్తా
- ప్రజా ప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు అమలు చేసేందుకు కృషి చేస్తా
- పనుల్లో నిర్లక్ష్యం జాప్యం చేస్తే నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకుంటాం
- నవ తెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవ ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ అరుణ శ్రీ

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే.. ఐఏఎస్‌గా ఎదిగాను

2లో..

నవతెలంగాణ -పెద్దపల్లి

మా తల్లిదండ్రుల ప్రోత్సాహం వారిచ్చిన స్వేచ్ఛ వల్లనే నేను ఈరోజు ఐఏఎస్ వరకు ఎది గాను. వారి అండదండలతో మా ముగ్గురం అక్క చెల్లెలం ఉద్యోగాలు సంపాదించాము. పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్‌గా రావడం నాకెంతో సంతోషంగా ఉంది. జిల్లాలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి అమలుకు ప్రత్యేకమైన దృష్టి సారిస్తాను. ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో తనిఖీ చేస్తాను. వారం ఏదో ఒక శాఖపై సమీక్ష నిర్వహిస్తాను. తనిఖీల్లో గాని సమీక్షలో గాని అధికారులు క్షేత్రస్థాయి ఉద్యోగులు సిబ్బంది ఎవరైనా సరే నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆలసత్వం వహించిన నిబంధనల ప్రకారమే వారిపై చర్యలు తీసుకుంటాను. అని పెద్దపెల్లి జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ అరుణశ్రీ నవ తెలంగాణ దినపత్రిక ఎనిమిదవ వార్షికోత్సవ ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.



తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే.. ఐఏఎస్‌గా ఎదిగాను

- మా ముగ్గురం అక్క చెల్లెలు ఉద్యోగాలు సంపాదించారు
- పెద్దపల్లి జిల్లాలో పల్లె ప్రగతి పట్టణ ప్రగతి పైనే ప్రధాన దృష్టి సారిస్తా
- ప్రతిరోజు ఒక గ్రామం తనిఖీ చేస్తా, ప్రతి వారం ఏదో ఒక శాఖపై సమీక్ష నిర్వహిస్తా
- ప్రజా ప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు అమలు చేసేందుకు కృషి చేస్తా
- పనుల్లో నిర్లక్ష్యం జాప్యం చేస్తే నిబంధనల ప్రకారమే చర్యలు తీసుకుంటాం
- నవ తెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవ ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ అరుణ శ్రీ

నవతెలంగాణ -పెద్దపల్లి

మా తల్లిదండ్రుల ప్రోత్సాహం వారిచ్చిన స్వేచ్ఛ వల్లనే నేను ఈరోజు ఐఏఎస్ వరకు ఎది గాను. వారి అండదండలతో మా ముగ్గరం అక్క చెల్లెలం ఉద్యోగాలు సంపాదించాము. పెద్దపెల్లి జిల్లా అదనపు కలెక్టర్‌గా రావడం నాకెంతో సంతోషంగా ఉంది. జిల్లాలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి అమలుకు ప్రత్యేకమైన దృష్టి సారిస్తాను. ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో తనిఖీ చేస్తాను. వారం ఏదో ఒక శాఖపై సమీక్ష నిర్వహిస్తాను. తనిఖీల్లో గాని సమీక్షలో గాని అధికారులు క్షేత్రస్థాయి ఉద్యోగులు సిబ్బంది ఎవరైనా సరే నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆలసత్వం వహించిన నిబంధనల ప్రకారమే వారిపై చర్యలు తీసుకుంటాను. అని పెద్దపెల్లి జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ అరుణశ్రీ నవ తెలంగాణ దినపత్రిక ఎనిమిదవ వార్షికోత్సవ ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

నవతెలంగాణ: పెద్దపల్లి జిల్లాకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్గా వచ్చిన మీ కుటుంబ నేపథ్యం ఏమిటి?

అదనపు కలెక్టర్: మాది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రస్తుతం జగిత్యాల జిల్లా కోడిమెల మండల కేంద్రం. తల్లిదండ్రులు బీడీ కంపెనీ, బట్టల షాపు నడిపిస్తారు. తల్లిదండ్రులకు ముగ్గురం అక్కచెల్లెల్లము. అక్కయ్య కరీంనగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయు రాలుగా పని చేస్తారు. చెల్లె రంగారెడ్డి జిల్లా కేంద్రంలో బ్యాంకులో అకౌంటెంట్‌గా పనిచేస్తుంది. నా చదువు ఒకటి నుంచి ఇంటర్ వరకు కొడిమ్యాల మండల కేంద్రంలోని సాగింది. డిగ్రీ జగిత్యాలలో పూర్తి చేశాను. తరువాత కాకతీయ యూనివర్సిటీలో ఎంకామ్ పూర్తి చేశాను. గ్రూప్ టు కు ప్రిపేర్ అవుతున్న సమయంలోనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం వచ్చింది. మల్యాల మండలం తాడికల్లులో ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూనే గ్రూప్ సివిల్ కోసం ట్రైనింగ్ తీసుకున్నాను. గ్రూప్ టు తర్వాత ఏసిటివోగా 2009-11లో ఉద్యోగం చేశాను. అందులోనే 2012లో డిప్యూటీ కమిషనర్‌గా వరకు పనిచేయగా, అప్పుడే గ్రూప్ వన్‌కు ట్రైనింగ్ తీసుకున్నాను. మొట్టమొదటిసారిగా 2013 నిర్మల్ జిల్లాలోని నిర్మల్‌లో ఆర్డీవోగా 14 వరకు పనిచేశాను. తరువాత ఆర్వీఎం ప్రాజెక్టు డైరెక్టర్‌గా 2015 వరకు పనిచేశాను. 2015 నుంచి కరీంనగర్లో డీఆర్డీఏ ఐకేపీ పిడిగా 2016 వరకు పనిచేశాను. అదే సమయంలో చిన్న జిల్లాల ఏర్పాటు జరిగింది. 2016 జగిత్యాల జిల్లాలోని డీఆర్డివో గా పనిచేశాను. 2016 నుండి 17 వరకు అక్కడే పని చేయగా, 2018 19 ఎన్నికల సమయంలో జగిత్యాల జిల్లాలో డిఆర్ఓగా బాధ్యతలు తీసుకొని పనిచేశాను. అదే సమయంలో 2020-21 22 వరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా పదోన్నతి వచ్చింది. అప్పటి నుండి 2023 వరకు అక్కడే పని చేయగా అదే సమయంలో ఐఏఎస్ ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. దీంతో కొన్ని రోజులు రోడ్డు భవనాల శాఖలో హౌసింగ్ విభాగంలో కొద్ది రోజులు పనిచేసి 2023 జులై 20 6న పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అప్పటి నుండి పెద్దపల్లి జిల్లాలో అదనపు కలెక్టర్‌గా పనిచేస్తూ వస్తున్నాను.

నవతెలంగాణ: మీ బాల్యము నుంచి విద్యాభ్యాసం ఉద్యోగాలు మొత్తం అదనపు కలెక్టర్ వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మీ సొంత జిల్లా జగిత్యాల పక్కనే ఉన్న పెద్దపల్లి జిల్లాలో బాధ్యతలు చేపట్టడం మీకు ఎలా ఉంది?

అదనపు కలెక్టర్: చదువు మొదలుకొని ఉద్యోగాలు బాధ్యతలు అన్నీ ఉమ్మడి జిల్లాలోని సొంత జిల్లా జగిత్యాల పెద్దపెల్లి జిల్లాలో చేపట్టడం నాకు చాలా సంతోషంగా ఉంది. సొంత జిల్లాలో ప్రజలకు సొంత ప్రజలకు సేవలు చేయడం చాలా గర్వంగా ఉంటుందని భావిస్తున్నాను.

నవతెలంగాణ: మీ కుటుంబ నేపథ్యం..?

అదనపు కలెక్టర్: మా భర్త కూడా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తాడు. మాకు ఇద్దరు కొడుకులు ఒక అబ్బాయి రెండో క్లాసు ఒక అబ్బాయి 19 నెలలు.

నవతెలంగాణ: మీ ముగ్గురు అక్క చెల్లెలు అందరూ కూడా ప్రభుత్వ ఉద్యోగులే అందుకు ఎవరి ప్రోత్సాహం ఉంది ఎవరు స్ఫూర్తి?

అదనపు కలెక్టర్ :మా ముగ్గురు అక్కచెల్లెలం అందరూ కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేయడం చాలా గర్వంగా ఉంది. అందుకు ప్రధాన కారణం మా తల్లిదండ్రులే వారి ప్రోత్సాహం, వారిచ్చిన స్వేచ్ఛ అండదండలతోనే మేమంతా పై చదువులు చదువుకొని ఉద్యోగాలు సంపాదించాను. ప్రధానంగా మా నాన్న అమ్మ ఎంత చదువు అయినా చదివేందుకు స్వేచ్ఛ ఇచ్చేవారు. దానివల్లనే నేను ఇంత ఐఏఎస్ వరకు ఎదిగాను.

నవతెలంగాణ: పెద్దపల్లి జిల్లాలో స్థానిక సంస్థల అదన కలెక్టర్గఆ జిల్లాలో ఏ అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారు?

అదనపు కలెక్టర్ : పెద్దపల్లి జిల్లాలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా నాకు సంబంధించిన పర్యవేక్షణ పరిధిలో ఉన్న అన్ని శాఖలపై దృష్టి పెట్టి పని చేస్తాను. అందులో ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి పట్టణ, ప్రగతి కార్యక్రమాలపై ఎక్కువ దృష్టి సారిస్తాను. అందులో ప్రధానంగా సానిటేషన్ హరితహారం స్వేచ్ఛ సర్వేక్షన్ అంశాలపై ఎక్కువ దృష్టి పెట్టి పనిచేస్తాం.

నవతెలంగాణ: జిల్లాలో పల్లె ప్రగతి పట్టణ ప్రగతి కార్యక్రమంలో గతంలో చేపట్టిన పనులు కార్యక్రమాలు అన్ని నిలిచిపోయినట్లుగా కనిపిస్తున్నాయి. వాటిని వేగవంతం చేసేందుకు మీ ప్రణాళిక ఏమిటి ఎలా పని చేస్తారు?

అదనపు కలెక్టర్ : జిల్లాలో గతంలో చేపట్టిన కొన్ని పనులు పెండింగ్లో ఉన్నట్లుగా తెలుస్తుంది. వీటిపై ఇప్పటికే పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించాను. ఇక నుండి ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో తనిఖీలు చేపడతాను. ప్రతి వారం ఏదో ఒక శాఖపై సమీక్ష నిర్వహిస్తాను.

నవతెలంగాణ: మీరు చేపట్టే తనిఖీలు సమీక్షలలో మీరు ఇచ్చే ఆదేశాలను పాటించని నిర్లక్ష్యం చేసే అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

అదనపు కలెక్టర్: ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో సందర్శించినప్పుడు అక్కడి సమస్యలపై పరిష్కరించాలని ఆదేశాలు చేస్తాను. తగిన గైలెన్స్ ఇస్తాను వాటిని పరిష్కరించేందుకు సమీక్షలు నిర్వహిస్తాను. ఎవరైతే ఆదేశాలను పాటించకుండా ఆలసత్వం నిర్లక్ష్యం చేస్తారు. వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాను.

నవతెలంగాణ : స్థానిక సంస్థలకు సంబంధించి ఎక్కువగా మీకు సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు అమలు చేసేందుకు వీలుంటుంది. అందుకోసం ఎవరితో ఎలా భాగస్వాములు చేస్తారు. ఎలా ముందుకు తీసుకెళ్తారు?

అదనపు కలెక్టర్ : స్థానిక సంస్థలు అంటేనే గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, జడ్పీ చైర్మన్ వరకు అదేవిధంగా మునిసిపాటిలో వార్డు కౌన్సిలర్లు, చైర్మన్‌ల వరకు అందరూ ఉంటారు. అదేవిధంగా అన్ని శాఖలకు సంబంధించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు పర్యవేక్షణ కిందికి వస్తాయి. సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజలకు చేరెందుకు ప్రజలతోపాటు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అవసరం. అధికారులు ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు కృషి చేస్తాను.

నవతెలంగాణ: పెద్దపల్లి జిల్లా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పథకం అమలులో జాతీయస్థాయిలో అవార్డులు వచ్చాయి. దాని అమలులో మీరు కూడా కొనసాగిస్తారా?

అదనపు కలెక్టర్ : పెద్దపల్లి జిల్లాలో స్వేచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అమలులో దేశంలో జాతీయ స్థాయిలో అందుకున్న సందర్భం ఉంది. అదే స్థాయిలో అదేవిధంగా జాతీయస్థాయిలో జిల్లాను నిలువెందుకు సాయ శక్తుల కృషి చేస్తాను. దాని అమలులో ఉండే నిబంధనల ప్రకారం మార్కులు వచ్చేందుకు అన్ని విభాగాలతో నిరంతరం సమీక్షలు సమావేశాలు పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాను.

జెండాను గుండెల్లో ఎగరేద్దాం...

వందల సంవత్సరాల బానిస సంకెల్లనుండి విడిపడి 76సంవత్సరాల కిందట స్వాతంత్ర్య పతాకను ఎగరేసిన మన పూర్వీకుల ఘనతను స్మరించుకోవడం నేడు మనందరి కర్తవ్యం. మూడురంగుల జండా మన అస్తిత్వానికి ప్రతీక. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అంటే ప్రస్తుత ఏలికలవలె కేవలం మూడురంగుల జండాను ఎగురేయడం, సంబరాలు చేసుకోవడం ఎంతమాత్రం కాదు. ఆ జండా రెపరెపల వెనుక దాగున్న లక్షలాది గుండెల తపనను, వేలాది జీవితాల త్యాగాలను గుర్తుచేసుకోవడం. మన స్వాతంత్రం ఎంతవిలువైనదో, రక్తతర్పణలు చేసిన నాటి త్యాగధనుల దేశభక్తి ఎంతగొప్పదో స్మరించడం, ఆలోచించడం, వారి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం. ఇదే త్రివర్ణపతాకానికి మనమిచ్చే నిజమైన గౌరవం.

మనం గొప్పగా చెప్పుకుంటున్న ఈ కాలంలో కూడా ఒంటరిగా పోలీసుస్టేషన్‌కు వెళ్ళడానికి జంకుతున్నాం, వ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తడానికి భయపడుతున్నాం, సామాజిక మాధ్యమంలో కూడా స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే సాహసం చేయలేకపోతున్నాం. అటువంటిది వందల సంవత్సరాల బానిసపాలనలో, దేశం బ్రిటిష్ కబంధహస్తాలలో విలవిలలాడుతున్న కాలంలో దేశ స్వాతంత్రం కోసం ఎలుగెత్తడమే కాదు, తమ ధన మాన ప్రాణాలను తృణప్రాయంగా భారతమాత పాదాలముందు నిండు భక్తితో సమర్పించిన నాటి స్వాతంత్ర యోధుల ఘనతను, వారి నిష్కళంక దేశభక్తిని అందిపుచ్చుకోవడమే నేడు మనముందున్న కర్తవ్యం. ప్రపంచ చరిత్రలో అత్యంత పాశవిక ఘటనగా నిలిచిపోయిన 'జలియన్ వాలాబాగ్' సంఘటన ప్రపంచానికి తెలియడానికి నెలరోజులకుపైగా పట్టిందంటే నాటి నిర్బంధాన్ని ఏమని వర్ణించాలి!

నేడు సువిశాల భారతదేశం మన కండ్లముందు సుస్పష్టంగా కనిపిస్తున్నది. కానీ, నాడు 500 సంస్థానాల రూపంలో చిన్నాభిన్నంగా ఉన్న ప్రాంతాన్ని ఒక దేశంగా ఉహించుకుని, మాతృదేశ విముక్తికోసం ఎలుగెత్తిన నాటి తరాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సింది పోయి మనలో కొందరు వారి చిత్తశుద్ధిని ప్రశ్నించడం, వికృత ఉద్దేశాలను నాటి మహనీయులకు ఆపాదించడం విడ్డూరం, దురదృష్టకరం. సర్వసత్తాక ఘనతంత్ర దేశంలో జీవిస్తూ కూడా విదేశీ పెట్టుబడులకు, సామ్రాజ్యవాదులకు దాసోహమంటున్న కొందరు నేటితరం సూడో దేశభక్తులనేమనాలి? నిర్బంధంలో కూడా రాజీపడకుండా గుండె ధైర్యాన్ని ప్రదర్శించిన, జీవితాలను తృణప్రాయంగా త్యాగంచేసిన నాటి స్వాతంత్ర యోధుల నిజాయితీని, నిష్కళంక దేశభక్తిని, ఔన్నత్యాన్ని దురుద్దేశంతో తూలనాడటం ఆకాశం మీద ఉమ్మేయడమే.

మువ్వన్నెల జండావెనుక దాగున్న మన పూర్వుల ఉద్దేశాలను, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, కులమతాలకతీతమైన శాంతి, సహనం, సామరస్యాల ఔన్నత్యాన్ని నిలబెట్టడం, కొనసాగించడంలోనే మన దేశభక్తి దాగున్నదనేది అక్షరసత్యం. ఏడున్నర దశాబ్దాల కిందట ఆ స్ఫూర్తిదాతలు మనకందించిన ఆ జయకేతాన్ని నిజంగా ఎగురేయాల్సింది మనింటి గోడలమీదనో, సందుచివర జండాగద్దెలమీదనో కాదు, మన గుండెల మీద.

యోచన..

నిశ్శబ్దంతో పడే మంచుబిందువులు ..సుగంధపరిమళాలను వెదజల్లే పుష్పాలు..వికసించడానికి దోహదపడినట్లే భారతీయసంస్కృతి, ప్రపంచదేశాలను ప్రభావితం చేస్తూ వచ్చింది.ఈ భూమండలంలో పుణ్యభూమి అని ప్రశంసించబడే ప్రదేశం ఏదైనా ఉందంటే అది కేవలం భారత దేశం మాత్రమే.అలాంటి భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలు నిండిపోయాయి. స్వతంత్రభారతం ఈ 76 సంవత్సరాలలో ఎన్నో రంగాలలో ఎంతో ప్రగతిని సాధించింది.ఇది నిర్వివాదాంశం. బాహ్యస్వాతంత్ర్యం మిరుమిట్లు గొలుపుతున్నా వేర్పాటువాదాలు, పరమత ద్వేషాలు, పరస్పర కలహాలతో సతమతమవుతూనే ఉంది నేటి భారతం.స్త్రీలపై దాడులు హత్యలు,ఆత్మహత్యలు పెరిగిపోయాయి.స్వాతంత్ర్య సమరం చేసి బాహ్యశత్రువులైన ఆంగ్లేయుల్ని తరిమికొట్టాం కానీ, అరిషడ్వర్గాలను జయించలేదు. ఈ అంతరింగిక శత్రువుల్ని ఎదుర్కొని 'ఆత్మ స్వాతంత్ర్యం 'సాధించడంలో ఘోరంగా విఫలమైనందువల్లనే, దేశప్రజలను ధర్మమార్గంలో పాలించి, శాంతిసౌఖ్యాలను అందించవలసిన దేశరక్షకులు దేశభక్షకులుగా తయారవుతున్నారు.ఈ సకల అశుభ లక్షణాలు స్వతంత్రదేశంకు నిర్వచనాలా?

మన ముఖం మనకు కనబడనట్లే మన ప్రవర్తనలో ముడతలూ మనకు కనిపించవు.ముఖానికి మెరుగులు దిద్దుకోవాలంటే అద్దం ఎలాగో మనలో మంచి మార్పు రావాలంటే ఆత్మవిమర్శ అలాగే.పూర్వాకాలంలో రాజులు, చక్రవర్తులు తమ పాలనను, ప్రవర్తనను సమీక్షించుకొనేందుకు మారువేషాల్లో వెళ్లి సామాన్య ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని తమ పాలనను విశ్లేషించుకుంటూ, తమలోపాలను సరిదిద్దుకొనేవారు.ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యధోరణి వల్ల ప్రజాస్వామ్యం అడుగంటుతోంది,వారిని మరుగుజ్జు వక్షాల్లా మార్చేస్తోంది.ఈ విధంగా నేటి పాలకుల ప్రవర్తనవల్ల ఒక విధమైన నిరాశావాదంతోదేశం నిండిపోయింది."భ్రష్టులతోనిండిన ఈ దేశాన్ని తీర్చిదిద్దలేం" అనే నిరాశావాదం భారతీయులలో చోటుచేసుకుంది. నేను ఒంటరిగానైనా సరే దేశాన్ని కాపాడగలను, నా స్పర్శతో ఎడారులు నందనోద్యానవనాలవుతాయి, భీకరమైన పిడుగుధ్వని శ్రావ్యగానమౌతుందనీ, మహామృత్యువు మధురముక్తిగా మారుతుందన్న ఆశావాదంతో ప్రతిపౌరుడూ ముందుకు సాగాలి.నా దేశం అమరధామమని చాటాలి. ఇదే విధంగా పాలకులు త్యాగంలోనే శాశ్వతానందముందని,సర్వజనుల హితంలోనే నిజమైన సౌఖ్యముందని గుర్తెరగాలి.అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం.

- వేమూరి శ్రీనివాస్

స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచిక



దశాబ్దాలుగా తెలుగు పాఠకులతో అనుబంధం పెంచుకున్న ప్రజాశక్తి, దాని ప్రతిరూపంగా వచ్చిన నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని మరో వసంతంలోకి అడుగుపెట్టిన జనం పత్రిక పాఠకులను మరింతగా ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాను. శ్రామిక జన వారధిగా పేరొందిన 'నవతెలంగాణ' మున్ముందు రోజుల్లో ప్రతిగడపకుచేరాలని కోరుకుంటున్నాను.

- కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖల మంత్రి



ప్రస్తుత పత్రికారంగ పోటీని తనదైన నిబద్ధతతో ఎదుర్కొంటూ నిలదొక్కుంటున్న 'నవతెలంగాణ' దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయ బృందానికి అభినందనలు. కలకలాం విశ్లేషణాత్మక, విశ్వసనీయ వార్త కథనాలతో తెలంగాణ ప్రజానీకాన్ని మరింత చైతన్యపరుస్తూ ముందుకు సాగాలని కోరుకుంటూ 'నవతెలంగాణ' దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- ముజమ్మిల్‌ఖాన్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్



'నవతెలంగాణ' దినపత్రిక రానున్నకాలంలో అజేయంగా పురోగమించాలి. పత్రిక నిబద్ధత, నిజాయితీ, నిష్టను ఎప్పటికప్పుడూ చాటుకుంటూ ప్రజావారధిగా నిలిచిన నవతెలంగాణ పత్రిక ఏడో వసంతంలోకి అడుగు పెడుతన్న సందర్భంగా మరింత దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను.

- శ్యాంప్రసాదల్‌లాల్, పెద్దపల్లి అదనపు కలెక్టర్



పభుత్వ పథకాలు ప్రజలకు అంద జేయాలి. నవ తెలంగాణ పత్రికకు శుభాకాంక్షలు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక పథకాలు ప్రవేశ పెడుతోంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు వాటిని అమలు చేసేందుకు కృషిచేస్తున్నారు. నవతెలంగాణ దిన పత్రిక కూడా ప్రజలకు సమచారం అందేవిధంగా వార్తలు రాస్తోంది. నవతెలంగాణ దిన పత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- మండిగ రేణుక, జడ్పీ వైస్ చైర్‌పర్సన్, పెద్దపల్లి




పత్రికలు సమాజానికి మార్గదర్శి వంటివి. రాగ, ద్వేషరహితంగా, జనహితాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని సామాజిక ప్రయోజనం కోసం పాటుపడే పత్రికలకు ప్రజాదరణ ఎల్లప్పుడూ ఉంటుంది. ఆ కోవకు చెందిన పత్రికల్లో నవతెలంగాణ ముందుంటుంది. జనహితమే అభిమతంగా సాగుతున్న నవతెలంగాణ ఎనిమిదో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మరింత దినదినాభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను.

కుసుకుంట్ల రమాదేవి, ఎంపీపీ జూలపల్లి



ప్రజాశక్తి ప్రజాతంత్ర, ప్రగతిశీల, వామపక్ష సైద్ధాంతిక భావజాలానికి ఆధారంగానేగాక, శ్రామిక జన బహుళ్యానికి ప్రతినిధిగా తనవంతు పాత్ర పోషిస్తూ ఏడో వసంతంలోకి అడుగు పెడుతున్న 'నవతెలంగాణ' దినపత్రికకు ఇవే మా శుభాశిస్సులు.

- దాసరి బాలరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, 8వ కాలనీ



రాష్ట్రంలో శ్రామిక వర్గ ఊపిరిగా, కష్టజీవుల పక్షంగా నికరంగా 'నవతెలంగాణ' నిలబడుతోంది. సృజనాత్మ కతతో ఎప్పటికప్పుడు నూతన శీర్షికలతో జనబహుల్యంలోకి వస్తూ ప్రజల పక్షాన రాజీలేని వార్తలు అందిస్తోంది. సబ్బండ వర్గాల సమస్యలను ఎత్తిచూపుతూ అధికారులకు ఒక మార్గనిర్దేశనంలాగా పని చేస్తోంది. ఇది మరింత ముందుకు సాగాలని, ప్రజల పక్షాన ఇలాగే వార్తలు ప్రచురించాలని మనసారా కోరుకుంటున్నాను.

-పెద్దపల్లి జిల్లా సీపీఐఎం కార్యదర్శిగా వై యాకయ్య



ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా ప్రజలకు, ప్రభు త్వానికి వారధిగా నవ తెలంగాణ నిలుస్తోంది. ముఖ్యంగా కష్టజీవుల పక్షాన నిలబడే ఏకైక పత్రికగా పేరుగాంచింది. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ ప్రజల వాయిస్‌ను అందిస్తూ ఎనిమిదో వసంతంలోకి అడు గుపెడుతున్న 'నవతెలంగాణ' మరింత దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను.

- సూర సమ్మయ్య సర్పంచ్ గన్‌షామ్ దాస్‌నగర్, కేశవరం సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు



'ప్రజాశక్తి' వారసత్వంగా స్వరాష్ట్రంలో నవతెలంగాణ పేరుతో వచ్చిన పత్రిక ప్రజల పక్షాన నిలుస్తోంది. నిరంతరం జనంక్షేమమే ధ్యేయంగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలను అందుకుంటోంది. దినదినాభివృద్ధి చెందుతూ ప్రతి గడపకు 'నవతెలంగాణ' చేరాలని ఆకాంక్షిస్తూ ఆ పత్రిక యాజమన్యానికి, సిబ్బందికి ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- రమారాజేశ్వరీ, రామగుండం పోలీసు కమిషనర్



సామ్రాజ్యవాదం, మతోన్మాదం పెద్దఎత్తున ప్రజాస్వామ్య శక్తులపై దాడిని ఉధృతం చేస్తున్న ఈ దశలో 'నవతెలంగాణ' మరింత పట్టుదలతో విప్లవదీక్షతో, ఒక ఆర్గనైజర్‌గా, ప్రచారకుడిగా, సిద్ధాంతకర్తగా, ఉద్యమకారుడిగా తన కృషిని మరింత కొనసాగిస్తుందని ఆశిస్తూ 'నవతెలంగాణ' దినపత్రిక ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా శుభాశిస్సులు.

- చీకటి శైలజ-సంతోష్, ఉపసర్పంచ్ ముప్పిరితోట



ప్రజాసామ్య రక్షణకు కరదీపికగా 'నవతెలంగాణ' నిలవాలి. ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గదర్శకత్వం చూపే వెలుగు రేఖగా మరింత ప్రకాశించాలి. రాజకీయాలకు అతీతంగా మున్ముందుకు నడవాలని కోరుకుంటూ ఎనిమిదోం వసంవతంలోకి అడుగుపెడుతున్న 'నవతెలంగాణ' పత్రికకు ప్రత్యేక శుభాకాంక్షలు.

- గోపు విజయభాస్కర్‌రెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు, ఎలిగేడు



అక్షరం విలువను బాగా అర్థం చేసుకున్న రాజకీయపార్టీల్లో వామపక్షాలు మొదటివి. తమకున్న బలమైన భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వారు అక్షరాన్ని ప్రధాన వాహకంగా చేసుకున్నారు. పాలకుల నిషేధాజ్ఞల మధ్య కూడా ముద్రణ ఆగకుండా ప్రజాధరణ పొందిన 'ప్రజాశక్తి' వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న 'నవతెలంగాణ' అదే ఒరవడితో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతూ ఎనిమిదో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక అభినందనలు...

- శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ పెద్దపల్లి



సామాజిక కోణంలో అణగారిన వర్గాల పక్షాన వార్తాకథనాలురాస్తున్న నవ తెలంగాణకు ప్రత్యేక అభి నందనలు. ప్రజా కోణంలో మరిన్ని వార్తలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొనాలని ఆకాంక్షిస్తూ ఏడు వసంతాలుపూర్తి చేసుకున్న 'నవతెలంగాణ'కు ప్రత్యేక శుభాకాంక్షలు

- తస్నీమ్‌భాను-జాహిద్ పాషా, కో-ఆప్షన్ మెంబర్, రామగుండం కార్పొరేషన్



కార్మిక పత్రికగా, నిరంతరం వారి హక్కులు, సౌకర్యాలపై నిత్యం రాజీలేని వార్తాకథనాలు అందిస్తున్న 'నవతెలంగాణ'కు ఏడో వార్షికోత్సవ శుభాకాంక్షలు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తా.

- బూర్ల సింధుజ, సర్పంచ్, ఎలిగేడు



నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా తన వృత్తిని బాధ్యతయుతంగా నిర్వహిస్తున్న 'నవతెలంగాణ' మరింతగా ప్రజల్లోకి వెళ్లి, దినదినాభివృద్ధి చెందానికోరుకుంటూ ప్రత్యేక శుభాకాంక్షలు

- గాదె మాధవి, 10వ వార్డు కౌన్సిలర్ పెద్దపల్లి



విద్యారంగ సమస్యలపైనా, పాలకుల తప్పిదాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తోంది నవతెలంగాణ. పాఠశాల విద్యనుంచి ఉన్నత విద్య వరకు వస్తున్న పెనుమార్పులు, పేద విద్యార్థులు నష్టపోతున్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూ పాలకులకు మార్గదర్శిగా నిలుస్తున్న నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- సీపెల్లి రవీందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, పెద్దపల్లి



ప్రజాదృష్టితో సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నవతెలంగాణ నిలుస్తోంది. విలువలతో కూడిన నిజాయితీని ప్రదర్శిస్తూనే మీడియా రంగానికి స్ఫూర్తిగా నిలుస్తున్న 'నవతెలంగాణ'కు ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- గుండేటి రాజేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 8వ కాలనీ



అవినీతి, అక్రమాలను ఎప్పటికప్పుడు తన వార్తాకథనాల ద్వారా వెలుగులోకి తెస్తూ అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట వేస్తున్న నవతెలంగాణ.. ప్రజల మనసును మరింత చూరగొనాలని ఆకాంక్షిస్తూ పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- దేవనపల్లి చక్రపాణి , పద్మశాలి సంఘం అధ్యక్షులు 8వ కాలనీ



వ్యవసాయం సహా అన్ని రంగాల్లో అభివృద్ధి, జరుగుతున్న లోపాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూ ఎనిమిదో వసంతాలు పూర్తి చేసుకుని ఎనిమిదోవ వసంతంలోకి అడుగు పెడుతున్న పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు.


- ఎండీ గౌస్ పాషా మాజీ కో ఆప్షన్ మెంబర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

అన్ని రకాల వార్తలతో ముందుకు..



పత్రికా రంగంలో ఒక ప్రత్యేకతను నవ తెలంగాణ దిన పత్రిక సంతరించుకుంది. ప్రజా సమస్యలపై తనదైన శైలిలో పత్రికలో ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చూపే పని చేస్తోంది. వైద్య రంగంలో ప్రత్యేక కథనాలు రాస్తూ ప్రజలను వ్యాధుల పట్ల అప్రమత్తం చేస్తోంది. 8వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా యాజమాన్యానికి, విలేకర్లకు, సిబ్బందికి అభినందనలు.

- డాక్టర్ అనిల్ కుమార్ బట్టల, రెడియోలజీ



సమాజాన్ని జాగృతపరచడంలో పేదలను దోపిడి నుంచి కాపాడటంలో, వారిని చైతన్యపరుస్తూ పేదలకు న్యాయం చేయడమే పరమావధిగా సాగుతున్న 'నవతెలంగాణ' మరింత ముందుకు సాగాలి. ఎందరో కమ్యూనిస్టు మహనీయుల పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకుని మొదలైన 'నవతెలంగాణ' ప్రస్థానం మరింతగా ప్రకాశించాలని కోరుకుంటున్నాను.

- సోమారపు సత్యనారాయణ, బీజేపీ నాయకులు, మాజీ టీఎస్ ఆర్టీసీ చైర్మన్



విలువలతో కూడిన సిద్ధాంతంతో నిరంతరం ప్రజావాణి వినిపిస్తూ ప్రజాశక్తి వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న 'నవతెలంగాణ' ఏడు వసంతాలు పూర్తి చేసుకోవడం శుభపరిణామం. ఎనిమిదో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పత్రికకు ప్రత్యేక శుభాకాంక్షలు

- లైసెట్టి బిక్షపతి, మూడో వార్డు కౌన్సిలర్ పెద్దపల్లి

ప్రజా ఆదరణ పొందుతున్న పత్రిక..



నవతెలంగాణ దిన పత్రిక ప్రజా ఆదరణ పొందుతుంది. ఏ పత్రికా రాయని కథనాలు రాస్తూ ప్రజలకు దగ్గరవుతుంది. సమాజాన్ని చైతన్య పరిచే విధంగా కథనాలు రాస్తుంది. ప్రత్యేక శైలిలో వార్తలు ఉన్నాయి. 8వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ దిన పత్రిక యాజమాన్యానికి, విలేకర్లకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు.

- జక్కుల దామోదర్ మాజీ డైరెక్టర్ కొండగట్టు దేవస్థానం, సౌత్ జోన్ సెప్టోబాల్ చైర్మన్

జిల్లాలో గంజాయి, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి

- గ్రామాలు పట్టణాలలో సామాజిక అవగాహన కార్యక్రమాలు
- ప్రతి గ్రామంలో సిసిటీవీ కెమెరాల ఏర్పాటు
- నేరాలను నియంత్రించేందుకు టెక్నాలజీ ఉపయోగం
- నవతెలంగాణ ఎనిమిదో వార్షికోత్సవ ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పెద్దపల్లి డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేకంగా గంజాయి, సైబర్ నేరాలను అరికట్టేందుకు దృష్టి పెట్టామని గ్రామాలు పట్టణాలలో ప్రత్యేకంగా సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని కొత్త కొత్త నేరాలను నియం త్రించేందుకు టెక్నాలజీని ఉపయోగిస్తున్నామని నవ తెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవ ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పెద్దపెల్లి డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు.

-నవతెలంగాణ- పెద్దపల్లి

నవతెలంగాణ: పెద్దపెల్లి జిల్లాలో ప్రస్తుతం పోలీస్ విభాగం ఏ అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది?

డిసిపి: పెద్దపల్లి జిల్లాలో ఇటీవల చాప కింద నీరులా గంజాయి సరఫరా పెద్ద ఎత్తున సాగుతుంది. గంజాయి నియంత్రించేందుకు గత కొన్ని రోజులుగా ప్రత్యేకమైన దృష్టి సారించాము. ఇప్పటికే పెద్దపల్లి జిల్లాలో గంజాయి ఏ మండలాలు ఏ గ్రామాల గుండా ఎటువైపు సరఫరా చేస్తున్నారో అనే దానిపై సమాచారం సేకరించాం. ఇప్పటివరకు ఎనిమిది నుండి తొమ్మిది కేసులు నమోదయాయి. పెద్దపెల్లి జిల్లాలో ప్రధానంగా ఇటువైపు మంచిర్యాల్ మహారాష్ట్ర బల్లార్షా అటువైపు ఆంధ్రప్రదేశ్ కొత్తగూడెం విజయవాడ విశాఖపట్నం వంటి నగరాల నుంచి రైలు మార్గం బస్సు మార్గం ద్వారా పెద్దపల్లి జిల్లాలో వ్యక్తులుగా వచ్చి సరఫరా చేస్తున్నట్లుగా సమాచారం ఉంది. అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలో గత కొన్నాళ్లుగా సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. భవిష్యత్తులో ఈ నేరాలు ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లుగా సమాచారం ఉంది. ప్రతిరోజు సైబర్ నేరాల సంబంధించిన కేసులు నమోదవుతున్నాయి. ప్రధానంగా ఆన్లైన్ మోసాలు ఓటీపీలు అతి తొందరగా డబ్బులు సంపాదించాలనే దానివల్ల మోసపోవడం జరుగుతుంది. ఇది ఎక్కువగా చదువుకున్న వారి మీదనే ఈ మోసం జరుగుతుంది. కాబట్టి ఈ మోసాలను నియంత్రించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక విగభాగం ఆధ్వర్యంలో సమాచారం సేకరిస్తూ అరికట్టేందుకు కృషి చేస్తుంది.

నవ తెలంగాణ: పెద్దపల్లి జిల్లాలో గ్రామస్థాయిలో నేరాలను తెలుసుకునేందుకు వాటి పరిష్కరించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీసీపీ: పెద్దపల్లి జిల్లాలో రాష్ట్రంలోనే అన్ని గ్రామాలలో పట్టణాలలో వార్డుల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇంకా ఏర్పాటు చేస్తాం. దీనివల్ల గ్రామాలలో గాని పట్టణాలలో గాని క్షేత్రస్థాయిలో నేరాలు జరిగిన దొంగతనాలు మోసాలు భక్తులపై దాడులు లాంటి ఏమి జరిగినా వెంటనే పట్టుకునేందుకు ఉపయోగపడుతుంది. అదేవిధంగా గ్రామాలలో గ్రామ పోలీసులను ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలలో జరిగే ఘటనలు నేరాలను నియంత్రించేందుకు అవకాశం ఉంది.



నవతెలంగాణ: పోలీస్ స్టేషన్లో రిసెప్షనిస్టుల పనితీరు ఎలా ఉంది?

డిసిపి: పెద్దపెల్లి జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ లో ఇద్దరు మహిళా కానిస్టేబుల్ రిసెప్షన్ లాగా పనిచేస్తున్నారు. వారు ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించి వారికి సహాయం చేస్తున్నారు. దానివల్ల వచ్చే ఫిర్యాదుదారులకు ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. ఈ విధంగా రాష్ట్రంలోనే రామగుండం కమిషనరేట్ పరిధిలో సీపీ రేమా రాజేశ్వరి గారు ప్రతీ పోలీస్ స్టేషన్లో పనిచేసే రిఫ్రిషనిస్టులకు ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. దానివల్ల రాష్ట్రంలోనే రామగుండం మంచి పేరు ఉంది.

నవ తెలంగాణ: పెద్దపల్లి జిల్లాలో మానేరు నది నుంచి మరోవైపు చెరువుల నుంచి ఇసుక మట్టి తరలింపు జరుగుతుంది వాహనాల రాకపోకల వల్ల రోడ్లు దంసమవుతున్నాయి ప్రమాదాలు జరుగుతున్నాయి వాటిని అరికట్టడం ఎలా?

డీసీపీ: పెద్దపల్లి జిల్లాలో ఇసుక మట్టి తవ్వకాలు అనేది రెవెన్యూ అనుమతి అధికారుల అనుమతితోనే జరుగుతుంది. ఆ పనులు అభివృద్ధికి సంబంధించిన పనులు వాటిని అడ్డుకోవడం మా పని కాదు. అయితే వాహనాల రాగపోగల వల్ల జరిగే నష్టం పై ప్రజలు అధికారులకు ఫిర్యాదులు చేయాలి. అంతేగాని వాహనాలను అడ్డుకోవడానికి అవకాశం లేదు. మా పని కూడా వాటిని అడ్డుకోకుండా ప్రమాదాలు జరగకుండా చూడడం మాత్రమే.

దశాబ్దాలుగా తెలుగు పాఠకులతో అనుబంధం పెంచుకున్న ప్రజాశక్తి, దాని ప్రతిరూపంగా వచ్చిన నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని మరో వసంతంలోకి అడుగుపెట్టిన జనం పత్రిక పాఠకులను మరింతగా ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాను. శ్రామిక జన వారధిగా పేరొందిన 'నవతెలంగాణ' మున్ముందు రోజుల్లో ప్రతిగడపకూచేరాలని కోరుకుంటున్నాను.



– దండే వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షులు, కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షులు

ప్రస్తుత పత్రికారంగ పోటీని తనదైన నిబద్ధతతో ఎదుర్కొంటూ నిలదొక్కుంటున్న 'నవతెలంగాణ' దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయ బృందానికి అభినందనలు. కలకలాం విశ్లేషణాత్మక, విశ్వసనీయ వార్త కథనాలతో తెలంగాణ ప్రజానీకాన్ని మరింత చైతన్యపరుస్తూ ముందుకు సాగాలని కోరుకుంటూ 'నవతెలంగాణ' దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.



– కోరుకంటి చందర్ ఎమ్మెల్యే రామగుండం

'నవతెలంగాణ' దినపత్రిక రానున్నకాలంలో అజేయంగా పురోగమించాలి. పత్రిక నిబద్ధత, నిజాయితీ, నిష్టను ఎప్పటికప్పుడూ చాటుకుంటూ ప్రజావారధిగా నిలిచిన నవతెలంగాణ పత్రిక ఎనిమిదో వసంతంలోకి అడుగు పెడుతన్న సందర్భంగా మరింత దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను.



-అనిల్‌కుమార్ మేయర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్

ప్రజలకు ఉపయోగపడేరీతిలో శీర్షికలను అందిస్తూ ప్రజాక్షేమానికి ప్రత్యేక కథనాలు అందిస్తూ 'నవతెలంగాణ' ఏయేటికాయేడు జనరంజక పత్రికగా ఎదిగింది. ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికీ మార్గదర్శకంగా నిలుస్తున్న జనం పత్రికకు ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు



– కెంగర్ల మల్లయ్య, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

పత్రికలు సమాజానికి మార్గదర్శి వంటివి. రాగ, ద్వేషరహితంగా, జనహితాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని సామాజిక ప్రయోజనం కోసం పాటుపడే పత్రికలకు ప్రజాదరణ ఎల్లప్పుడూ ఉంటుంది. ఆ కోవకు చెందిన పత్రికల్లో నవతెలంగాణ ముందుంటుంది. జనహితమే అబిమతంగా సాగుతున్న నవతెలంగాణ ఎనిమిదో వసం తంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మరింత దినదినాభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను.



– మాధవి, జిల్లా విద్యా అధికారి, పెద్దపల్లి

ప్రజాశక్తి ప్రజాతంత్ర, ప్రగతిశీల, వామపక్ష సైద్ధాంతిక భావజాలానికి టధారంగానేగాక, శ్రామిక జన బహుళ్యానికి ప్రతినిధిగా తనవంతు పాత్ర పోషిస్తూ ఎనిమిదో వసంతంలోకి అడుగు పెడుతున్న 'నవతెలంగాణ' దినపత్రికకు ఇవే మా శుభాశిస్సులు.



– డాక్టర్ కృపబాయి, డిప్యూటీ డీఎంహెచ్ఓ పెద్దపల్లి

ఎనిమిదో సంవత్సరాలుగా నిరంతరం ప్రజా సమస్యలను వెలికి తీసి,ఎన్నో సమస్యలను తెర పై చూపిస్తున్న పత్రిక నవతెలంగాణ పత్రిక. ప్రతి అక్షరం ప్రజల కోసం పని చేస్తున్న నవతెలంగాణ పత్రిక. నిజాన్ని నిర్భయంగా చేప్పే పత్రిక. మన నవ తెలంగాణ పత్రిక యాజమాన్యానికి, పత్రిక విలేకరులకు, పాఠకులకు అందరికి నా తరపున ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.



– పృథ్విరాజ్‌జి, బీజేయం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి

ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా ప్రజలకు, ప్రభు త్వానికి వారధిగా నవతెలంగాణ నిలుస్తోంది. ముఖ్యంగా కష్టజీవుల పక్షాన నిలబడే ఏకైక పత్రికగా పేరుగాంచింది. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ ప్రజల వాయిస్‌ను అందిస్తూ ఏడో వసంతంలోకి అడుగుపెడుతున్న 'నవతెలంగాణ' మరింత దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను.



ఆళ్ల రాజిరెడ్డి, పొత్కపల్లి సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు

ప్రజల పక్షాన నిలుస్తున్న నవతెలంగాణ

'ప్రజాశక్తి' వారసత్వంగా స్వరాష్ట్రంలో నవతెలంగాణ పేరుతో వచ్చిన పత్రిక ప్రజల పక్షాన నిలుస్తోంది. నిరంతరం జనంక్షేమమే ధ్యేయంగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలను అందుకుంటోంది. దినదినాభివృద్ధి చెందుతూ ప్రతి గడపకు 'నవతెలంగాణ' చేరాలని ఆకాంక్షిస్తూ ఆ పత్రిక యాజమన్యానికి, సిబ్బందికి ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.



-అళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, పొత్కపల్లి పీఏసీఎస్ చైర్మన్

సామ్రాజ్యవాదం, మతోన్మాదం పెద్దఎత్తున ప్రజాస్వామ్య శక్తులపై దాడిని ఉధృతం చేస్తున్న ఈ దశలో 'నవతెలంగాణ' మరింత పట్టుదలతో విప్లవదీక్షతో, ఒక ఆర్గనైజర్‌గా, ప్రచారకుడిగా, సిద్ధాంతకర్తగా, ఉద్యమకారుడిగా తన కృషిని మరింత కొనసాగిస్తుందని ఆశిస్తూ 'నవతెలంగాణ' దినపత్రిక ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా శుభాశిస్సులు.



– సత్తయ్య, ఎంపీడీవో, ఓదెల

ప్రజాసామ్య రక్షణకు కరదీపికగా 'నవతెలంగాణ' నిలవాలి.

ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గదర్శకత్వం చూపే వెలుగు రేఖగా మరింత ప్రకాశించాలి. రాజకీయాలకు అతీతంగా మున్ముందుకు నడవాలని కోరు కుంటూ ఎనిమిదో వసంవతంలోకి అడుగుపెడుతున్న 'నవతెలంగాణ' పత్రికకు ప్రత్యేక శభాకాంక్షలు.



– కోడెం స్వామి, సీపీఐ ఓదెల మండల కార్యదర్శి

ఎనిమిదో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక అభినందనలు...

తమకున్న బలమైన భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వారు అక్షరాన్ని ప్రధాన వాహకంగా చేసుకున్నారు. పాలకుల నిషేధాజ్ఞల మధ్య కూడా ముద్రణ ఆగకుండా ప్రజాధరణ పొందిన 'ప్రజాశక్తి' వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న 'నవతెలంగాణ' అదే ఒరవడితో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతూ ఎనిమిదో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక అభినందనలు...



– జి. మల్లేశం ఏఈ, పంచాయతీరాజ్ రామగిరి

నవతెలంగాణకు ప్రత్యేక అభినందనలు.

సామాజిక కోణంలో అణగారిన వర్గాల పక్షాన వార్తాకథ నాలురాస్తున్న నవతెలంగాణకు ప్రత్యేక అబినందనలు. ప్రజా కోణంలో మరిన్ని వార్తలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొనాలని ఆకాంక్షిస్తూ ఏడు వసంతాలుపూర్తి చేసుకున్న 'నవతెలంగాణ'కు ప్రత్యేక శుభాకాంక్షలు.



– కందుల సంధ్యారాణి-పోచం, జడ్పీటీసీ పాలకుర్తి

ప్రజల సమస్యలపై నిత్యం రాజీలేని వార్తాకథనాలు అందిస్తున్న 'నవ తెలంగాణ'కు ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు



-మాదిరెడ్డి నరసింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పెద్దపల్లి

మహిళల చట్టలపై అవగాహన కల్గిగేలా కథనాలు ప్రచురిస్తూ వారి చైతన్యానికి దొహదపడుతున్న నవ తెలంగాణ పత్రికకు అభినందనలు. ఎనిమిదో వసం తంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు.



– కొప్పు లావణ్య, న్యాయవాది సప్తగిరి కాలనీ, కరీంనగర్

నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

పాలకుల తప్పిదాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తోంది నవతెలంగాణ. పాఠశాల విద్యనుంచి ఉన్నత విద్య వరకు వస్తున్న పెనుమార్పులు, పేద విద్యార్థులు నష్టపోతున్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూ పాలకులకు మార్గదర్శిగా నిలుస్తున్న నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.



– నక్క నాగేంద్ర, 5వ వార్డు కౌన్సిలర్, మంథని

'నవతెలంగాణ'కు ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజాదృష్టితో సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నవతెలంగాణ నిలుస్తోంది. విలువలతో కూడిన నిజాయితీని ప్రదర్శిస్తూనే మీడియా రంగానికి స్ఫూర్తిగా నిలుస్తున్న 'నవతెలంగాణ'కు ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.



– బొద్దుల లక్ష్మన్, జూలపల్లి జడ్పీటీసీ

అవినీతి, అక్రమాలను ఎప్పటికప్పుడు తన వార్తాకథనాల ద్వారా వెలుగులోకి తెస్తూ అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట వేస్తున్న నవతెలంగాణ.. ప్రజల మనసును మరింత చూరగొనాలని ఆకాంక్షిస్తూ పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి ఏడో వార్షికోత్సవ శుభాకాంక్షలు.



– దాసరి మమతా రెడ్డి చైర్మన్ పెద్దపల్లి మున్సిపాలిటీ

ప్రజల పక్షాన కథనాలు...

నవ తెలంగాణ దినపత్రిక తన కృషిగా ప్రజల పక్షాన కథనాలు రాస్తూ,నిజాలు నిర్భయంగా రాస్తూ ప్రజా ప్రతినిధులకు అధికా రులకు సహకారం, అందిస్తుంది. ప్రజాప్రతినిధులు అందిస్తున్న సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో నవ తెలంగాణది ప్రత్యేక స్థానం. రానున్న రోజుల్లో ప్రత్యేక కథనాలు, వార్తలు రాస్తూ ప్రజలను చైతన్యం చేయాలని కోరుకుంటున్నాం. నవ తెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక విలేకరులకు, యాజమాన్యానికి, ప్రత్యేక అభినందనలు.



– మంథని ఎంపీపీ కొండ శంకర్

పాఠకుల మనసుల్లో చెరగని ముద్ర నవ తెలంగాణ

ప్రజా సమస్యల పరిష్కారంలో నవ తెలంగాణ దినపత్రిక పాఠకుల మనసుల్లో చెరగని ముద్ర వేసి పత్రిక రంగంలో ఒక ప్రత్యేకతను సంపాధంచుకుంది. సమస్యలను ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చూపే దిశగా ముందుకు సాగుతుంది. ఆరు వసంతాలు పూర్తి చేసుకుని ఎనిమిదవ వసంతంలోకి అడుగుతున్న నవ తెలంగాణ యజమాన్యానికి సిబ్బందికి పాత్రికేయులకు హృదయపూర్వక శుభాభివందనాలు.



– మంథని జడ్పీటీసీ తగరం సుమలత-శంకర్‌లాల్

కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా వార్తలు రాసేది నవతెలంగాణ పత్రిక

సమాజంలో కొన్ని పత్రికలు వారి వారి రాజకీయ ప్రయోజనాల కోసం, ఎదో ఒక రాజకీయ పార్టీ కోసం వార్తలు రాస్తున్నాయి. ఎదో ఒక వర్గం కోసం పని చేస్తున్నాయి. వాటి మాదిరిగా కాకుండా నవతెలంగాణ పత్రిక మాత్రం ప్రధానంగా ప్రజల సమస్యలు, కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా ఎక్కువగా వార్తలు రాస్తుంది. రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తుంది. నవతెలంగాణ పత్రిక మరింత విస్తరి ంచాలి.



– కొమ్ము వేణుగోపాల్, 45వ డివిజన్ కార్పొరేటర్ రామగుండం

నవతెలంగాణ ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు

అనుక్షణం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతూ, పేద ప్రజల సమస్యలను ప్రభు త్వానికి సమగ్రంగా తెలి యజేస్తూ నిజాయితీగా పనిచేస్తున్న నవతెల ంగాణకు అభినందనలు. నిజాలను నిర్భయంగా రాస్తూ, నిజాయితీకి మారు పేరుగా ఉన్నటువంటి నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, శ్రేయోభిలాషులకు ప్రత్యేక శుభాకాంక్షలు.



– డాక్టర్ రమాకాంత్ రేగళ్ల పెద్దపల్లి

జనం కోసమే నా జీవితం..

- గ్రామాల అభివృద్ధికి విశేష కృషి....
- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్



నవతెలంగాణ-మంథని

ఆపదలో ఉన్నవాళ్ల సాయం కోసం ఏ సమయంలోనైనా సేవ చేసింది నా జీవితం అంకితమని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. నవ తెలంగాణ దినపత్రిక ఎనిమిదవ వార్షికోత్సవ సందర్భంగా ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఆయన మాటల్లో తన రాజకీయ జీవితంలో కష్టాలు కన్నీళ్లు గెలుపు ఓటములు అన్ని చూశాను. గెలిచిన ఓడిన ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మీలో ఒకడిగా ఉంటాను. నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరేలా చూస్తాను. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక అభివద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి. ఎమ్మెల్యేగా గెలిచిన హయాంలో మంథని నియోజకవర్గ అభివృద్ధికి అనేక నిధులు కేటాయించి అభివృద్ధి చేశానుమారుమూల గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకొని ఆ గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేశాము. నేను జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్గా గెలిచిన తర్వాత పెద్దపల్లి జిల్లాతో పాటు తమ నియోజకవర్గంలో పేద ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు, వద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పింఛన్లతోపాటు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు సమస్య, రహదారుల నిర్మాణం, ఎలాంటి సమస్య తలెత్తకుండా చేశాం. భారత రాష్ట్ర సమితితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. పత్రికలు విశ్లేషణాత్మకంగా కథనాలు రాయాలి తప్ప తప్పుడు సమాచారాన్ని ప్రజలకు అందివ్వద్దు. కొందరు నాయకుల కల్లి బొల్లి మాటలు, తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దు. మంథని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుంటూ వాటి అభివద్ధికి కషి చేస్తున్నా. రాబోయే రోజుల్లో మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాను. అధికారం కొంటే ప్రజల అభిమానమే శాశ్వతం అభివృద్ధితోపాటు పరిశ్రమలు, విద్యవైద్య అభివృద్ధికి కృషి చేస్తాం. రాబోయే రోజుల్లో మంథని నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం.

పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి..

- మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



నవతెలంగాణ-మంథని

మంథని నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తున్నట్లు మంథని ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి దుదిల్ల శ్రీధర్బాబు అన్నారు. నవ తెలంగాణ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. మేము ప్రభుత్వంలో అధికారంలో లేకున్నా తన శాయశక్తుల నిధులను తీసుకువచ్చి నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తున్నాం. విద్య, వైద్యం, రోడ్లు, మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేస్తున్న. మంథని నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాలు, వచ్చిన వరదలతో ప్రజలు, రైతన్నలు అన్ని విధాలుగా నష్టపోయారు. వారికి నేటి వరకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించకపోవడం విచారకరం. మంథని నియోజకవర్గంలో వరదలతో మంథని ప్రాంతాల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి పంట పొలాలలో ఇసుక మేటలు, కోతలకు గురి అయ్యాయని, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, ఈ విషయంపై శాసనసభ అసెంబ్లీలో మాట్లాడాను. ప్రభుత్వం ఇష్టాను సారంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాజెక్టులు, చెక్ డ్యాములు, శాస్త్రీయంగా కట్టక పోవడంతోనే వరదలతో ప్రజలకు, రైతులకు నష్టం జరిగింది. నష్టపోయిన ప్రజానీకానికి పరిహారం అందించకపోవడం కాకుండా సర్వే చేసిన దాఖలాలు కూడా లేవు. వరదలతో నష్టపోయిన రైతన్నకు ప్రభుత్వం పరిహారం అందించడంలో విఫలమైంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర అభివద్ధితోపాటు గ్రామాలకు పెద్దపీట వేసింది. రోడ్లు, విద్యుత్తు, మౌలిక సదుపాయాలను వెంటనే పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బంది పడకుండా చూడాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్య వైద్యం, రోడ్లు, తాగునీరు, గృహ నిర్మాణాలకు పెద్దపీట వేసిందన్నారు. వివిధ అబివృద్ధి నిధుల కింద పనులను చేపడుతున్నమన్నారు. మిగతా పనులకు ప్రతిపాదనలు పంపించామని, నిరుద్యోగ యువతకు, రైతంగానికి, ప్రజలకు అన్ని విధాలుగా చేయూత అందిస్తామన్నారు.

పేదల పక్షపాతి "నవ తెలంగాణ"



నిరుపేదల సమస్యలను ప్రతిబింబించేలా వార్తా కథనాలు రాస్తూ సమాజంలోని లోపాలను ఎత్తి చూపిస్తూ ప్రజల చైతన్యానికి నిరంతరం కషి చేస్తున్న నవ తెలంగాణ పాత్రికేయులకు సిబ్బందికి మరియు యాజమాన్యానికి నవతెలంగాణ ఎనిమిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు

- వెంకట కష్ణ, ఎస్సై పెద్దపల్లి


అన్ని రకాల వార్తలతో ముందుకు..



నవతెలంగాణ 8సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు అభినందనలు. నవ ఆలోచనలతో రాజకీయాలు, వ్యాపారం, క్రీడలు, కళ, వాతావరణం మొదలైన రంగాల న్యూస్ అందిస్తున్నం దుకు ధన్యవాదాలు. అధేవిధంగా అంతర్జాతీయ, జాతీయ, స్థానిక వార్తల మీద అవగాహన కల్పించినందు కృతజ్ఞతలు. ఎండని వానని చలిని కూడా పోరాడి వాస్తావాల కోసం ప్రయత్నం చేసిన ప్రతి ఒక్క రిపోర్టర్కు వందనాలు. భవిష్యత్తులో మరింత ఉన్నతికి చేరుకోవాలని ఆశిస్తూ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- జనక్ ప్రసాద్, ఐఎన్టీయూసీ,
జాతీయ కార్యదర్శి, గోదావరిఖని


నవతెలంగాణ కళాకారులకు తగిన గుర్తింపునిస్తుంది



విశ్వసనీయ, వాస్తవ కథనాలతో అనతి కాలంలోనే ఎందరో తెలుగు పాఠకుల ఆద రాభిమానాలు చూరగొన్న 'నవతెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి, అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న 'నవ తెలంగాణ' కృషి అభినందనీయం. కళాకారుల ప్రతిభకు తగిన గుర్తింపునిస్తూ, వార్తా కథనాలు ప్రచురిస్తూ, ప్రోత్సహిస్తున్న 'నవ తెలంగాణ దినపత్రిక' యాజమాన్యానికి, పాత్రికేయులకు రామగుండం కళాకారులందరి పక్షాన కృతజ్ఞతలు.

- మేజిక్ రాజా, ఇంద్రజాలికులు, అధ్యక్షుడురామగుండం
కళాకారుల సంక్షేమ సంఘం

కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా వార్తలు రాసేది నవతెలంగాణ పత్రిక



సమాజంలో కొన్ని పత్రికలు వారి వారి రాజకీయ ప్రయోజనాల కోసం, ఎదో ఒక రాజకీయ పార్టీ కోసం వార్తలు రాస్తున్నాయి. ఎదో ఒక వర్గం కోసం పని చేస్తున్నాయి. వాటి మాదిరిగా కాకుండా నవతెలంగాణ పత్రిక మాత్రం ప్రధానంగా ప్రజల సమస్యలు, కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా ఎక్కువగా వార్తలు రాస్తుంది. రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తుంది. నవతెలంగాణ పత్రిక మరింత విస్తరించాలి. నవతెలంగాణ విలేకరులు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- పవర్హౌస్ కాలనీ, గోదావరిఖని, పెద్దపల్లి రవీందర్,

ప్రజలందరి సహకారంతోనే గ్రామ అభివద్ధి



ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలందరూ సహకారంతోనే గ్రామ అభివద్ధి జరుగుతుందని గ్రామ సర్పంచ్ పుట్ట వెంకటమ్మ-రామయ్య తెలిపారు. ఖానాపూర్ గ్రామంలో సమష్టి కృషితోనే అభివద్ధి బాటలో ప్రయాణిస్తున్నమన్నారు. గ్రామంలో డ్రైనేజీలు, చెత్తాచెదారం, ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ గ్రామ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంన్నాం. ప్రజల ప్రోత్సాహం, అధికారుల సహకారంతో ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవడానికి ప్రయత్నం చేస్తున్నమన్నారు. గ్రామంలో మరుగుదొడ్లు, ప్రకృతి వనాలు, సేగ్రిగేషన్ షెడ్లు ఏర్పాటు చేసి ముందుకు సాగుతున్నామన్నారు. గ్రామాన్ని మరింత అభివద్ధి బాటలో ప్రయాణించడానికి కృషి చేస్తామని ఆమె తెలిపారు.

- ఖానాపూర్ సర్పంచ్ పుట్ట వెంకటమ్మ

ప్రజల పక్షాన నవ తెలంగాణ....



నవ తెలంగాణ దినపత్రిక నిరంతరం ప్రజల, కార్మికుల పక్షాన పనిచేస్తుందని నిష్పక్షపాతంగా వార్తలు రాస్తుందని మంథని ఎంపీడీవో రమేష్ అన్నారు. సమాజానికి చెడు జరిగే వాటిపై కథనాలు రాస్తూ అధికారులకు సమాచారం అందిస్తుంది. నిజాలను నిర్భయంగా రాస్తూ అధికారులకు సహకారం అందిస్తుంది. 8వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా నవతెలంగాణ విలేకరులు, సిబ్బంది, పాఠకులకు శుభాకాంక్షలు..

- మంథని ఎంపీడీవో రమేష్

పాఠకుల మనసుల్లో నవ తెలంగాణ చెరగని ముద్ర...



నవతెలంగాణ-మంథని

ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారంలో నవతెలంగాణ దినపత్రిక ముందుంటు పాఠకుల మనసుల్లో చెరగని ముద్ర వేసి ఒక ప్రత్యేకతను చాటుకుంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సింగిల్ విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే పత్రిక ఒక నవతెలంగాణ దినపత్రిక అన్నారు. నవతెలంగాణ దినపత్రిక ఎనిమిదవ వార్షికోత్సవ సందర్భంగా యజమాన్యానికి, పాత్రికేయులు, పాఠకులకు శుభాకాంక్షలు.

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సింగిల్ విండో చైర్మన్
చల్లా నారాయణరెడ్డి

గ్రామ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తా..

- నాగారం సర్పంచ్ బూడిద మల్లేష్

నవతెలంగాణ-మంథని

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో నాగారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని నాగారం గ్రామ సర్పంచ్ బూడిద మల్లేష్ తెలిపారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా మల్లేష్ నవ తెలంగాణ విలేకరితో మాట్లాడుతూ మండలంలోని గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని ఆయన తెలిపారు. గ్రామంలో ప్రకతి వనంతో పాటు రహదారుల నిర్మాణం, స్మశానవాటికలు, సెగ్రిగే షన్ షెడ్లు,సైడ్ కాలువలు, తాగునీరు, వీధిలైట్లు, సీసీ కెమెరాలు, మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటుపై ప్రజలు అవగాహన కల్పించమని తెలిపారు.గ్రామంలో ముందస్తు జాగ్రత్తగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటు న్నామన్నారు. నాగారం అభివద్ధి కోసం అధికారుల సహాయ సహకారంతోపాటు ప్రజల ప్రోత్స హించడంతో గ్రామాన్ని సుందరవందంగా తీర్చి దిద్దనని అన్నారు. గ్రామపంచాయతీని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డుల కోసం మా గ్రామంపై ప్రత్యేక దష్టి సారించి పథకాలను కైవసం చేసుకున్న మన్నారు.ఈ నేపథ్యంలో ఐఏఎస్ అధికారుల బందం శిక్షణ పై గ్రామాన్ని సం దర్శించారని తెలిపారు.కషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అధికారుల సహ కారం, శాస్త్రవేత్తల ప్రోత్సాహంతో రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచ నలు అందిస్తున్నామన్నారు. ఉత్తమ గ్రామపం చాయతీ ఎన్నికైన సందర్భంగా అవార్డులను సొంతం చేసుకున్నాం. అభివద్ధి పథంలో ఉన్న గ్రామ పంచా యతీలను ప్రభుత్వం గుర్తించి పురస్కారాలను అందజేశామని, అందులో భాగంగా నాగారం గ్రామపంచాయతీ ప్రభుత్వం అందజేసిన పురస్కారాలను



నాగారం గ్రామపంచాయతీ కార్యాలయం

సొంతం చేసుకున్నారు. అభివద్ధి పథంలో ఉన్న గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం అందించే అవార్డులకు జిల్లాలలోని జిపిలు పోటీ పడుతుండగా స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా కేంద్రం ఈ పురస్కారాలను అందించనున్నదని ఈ పురస్కారాల కోసం తమ నాగారం గ్రామపంచాయతీని అవార్డును అందుకునే విధంగా తీర్చిదిద్దామని ఆయన తెలిపారు. ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా చూసినట్లయితే నాగారం గ్రామపంచాయతీకి అక్టోబర్ రెండున అవార్డును సొంతం చేసుకునే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీపీలో పారిశుధ్య ఇతరత్ర అంశా ల నిర్వహణలో ముందు వరుసలో ఉండడం కోసం ప్రజల సహకారం, స్థానిక అధికారుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతుందన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పాలకవర్గ సభ్యులు పనిచేస్తున్నారని, రాబోయే రోజుల్లో నాగారం గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశలో ప్రయాణించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు 15th Aug

స్వాతంత్ర్య దినోత్సవ మరియు వార్షికోత్సవ ప్రత్యేక సంచిక - రాజన్న సిరిసిల్ల



ప్రగతి పరవళ్లు..

రాజన్నసిరిసిల్ల జిల్లాకు నవశకం..
సమూలంగా మారుతున్న రూపురేఖలు

- పెద్దనగరాలకు తీసిపోని విధంగా అద్దాల్లా రోడ్లు.. ఆకట్టుకునే జంక్షన్లు
- మానేరు తీరాన ఆహ్లాదకర పర్యాటక హారం
- దేశానికే తెలంగాణ రోల్‌మోడల్‌గా కేజీ టు పీజీ క్యాంపస్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రం అద్దాల్లా రోడ్లు, జంక్షన్ల సుందరీకరణతో సరికొత్తగా కనిపిస్తోంది. ఒకవైపు నాలుగు వరుసలు, మరోవైపు ఆరు వరుసల రహదారులపై వాహనాలు దూసుకుపోతున్నాయి. తాజాగా ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన రూ.130కోట్లతో రెండు బైపాస్ రోడ్ల పనులు శరవేగంగా సాగుతున్నాయి. విశాఖ బీచ్‌ను తలపించేలా మానేరు బ్రిడ్జి సుందరీకరణ పూర్తి చేసుకుంటోంది. ఇక ప్రధాన జంక్షన్ల రూపురేఖలే మారిపోయాయి.

విశాఖబీచ్‌ను తలపించేలా..

ఇప్పటికే కొత్తచెరువును ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దగా, తాజాగా మానేరు ఒడ్డును వరంగల్ భద్రకాళి చెరువు తరహాలో మరో ట్యాంక్ బండ్‌గా నిర్మిస్తున్నారు. మానేరు బ్రిడ్జికి ఎడమ వైపున మూడు కిలోమీటర్ల మేర రామప్ప గుట్ట సమీపం దాకా కరకట్టను నిర్మించారు. కుడివైపున రూ.30కోట్లతో సాయిబాబా గుడి వరకూ 60 ఫీట్ల వెడల్పుతో మరో కరకట్టను తీర్చిదిద్దారు. కరకట్ట పొడవునా నాలుగు పిక్నిక్ స్పాట్లు ఏర్పాటు చేస్తున్నారు. వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం మధ్యమానేరు నుంచి గోదావరి జలాలు ఎదురెక్కి చిన్నపాటి సముద్రాన్ని తలపిస్తుండగా.. మానేరు బ్రిడ్జి నుంచి కుడి, ఎడమ వైపులా కరకట్టలపై విశాఖ బీచ్‌ను తలపించేలా పార్కులను ఏర్పాటు చేస్తున్నారు.

ఆకట్టుకునే జంక్షన్లు.. బైపాస్‌రోడ్లు

రాజన్నసిరిసిల్ల పట్టణ కేంద్రంలోని గాంధీ, అంబేద్కర్, నేతన్న జంక్షన్లు సరికొత్తగా మార్చారు. మానేరు బ్రిడ్జి వద్ద రూ.50 లక్షలతో కొండా లక్ష్మణ్ బాపూజీ జంక్షన్‌ను సుందరీకరించారు. అక్కడ బాపూజీ కాంస్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. రగుడు కలెక్టరేట్ వద్ద రెండు బైపాస్‌లు కలిసే చౌరస్తా, చంద్రంపేట, నర్సింగ్ కళాశాల చౌరస్తాలలో నూతన జంక్షన్లను పునరుద్ధరిస్తున్నారు. మరోవైపు బైపాస్‌రోడ్లు కూడా శరవేగంగా పూర్తవుతున్నాయి. రూ.95 కోట్లతో వెంకటాపూర్ నుంచి రగుడు దాకా 11కిలోమీటర్ల పొడవున వంద ఫీట్లతో నాలు గు వరసల రోడ్డు పనులు జరుగుతున్నాయి. కొండా లక్ష్మణ్ బాపూజీ జంక్షన్ నుంచి రగుడు జంక్షన్ దాకా గతంలో నిర్మించిన డబుల్‌రోడ్డు బైపాస్‌ను ఆరు వరుసలకు విస్తరిస్తున్నారు. ఈ రోడ్డు కోసం రూ.35 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

దేశానికే తెలంగాణ రోల్‌మోడల్‌గా కేజీ టు పీజీ క్యాంపస్

విద్యారంగంలో తెలంగాణ దేశానికే రోల్‌మోడల్‌గా నిలవబోతోంది. యావత్ దేశమే గర్వంగా చెప్పుకునేలా రాష్ట్రంలో మొదటి కేజీ టు పీజీ విద్యాసంస్థను రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటు చేశారు. రాష్ట్రం ప్రభుత్వం కిండర్ గార్టెన్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ దాకా ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌ను నిర్మించింది. అందరికీ ఉచిత విద్యను అందించాలనే కాన్సెప్ట్‌తో సీఎం కేసీఆర్ చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమానికి సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట తొలి వేదిక అయింది.

జెండా పండగ రోజు సగటు మనిషి ఆలోచనలు



స్వాతంత్ర్య వేడుకలు జరుపుకునే వేళ సగటు పౌరుడి మనసులో వుండే ఆలోచనలేమిటి? సాధారణ భారతీయుడు ఈ రోజును పండగగానే చూస్తున్నాడా? మనసు నిండా దేశభక్తి నిండి వుందా? ప్రధాన మంత్రి ఎర్ర కోట నుంచి హావభావాలతో చేసే ప్రసంగం సగటు పౌరుడికి అర్థమవుతుందా లేక ఊకదంపుడు ఉపన్యాసంగానే మిగిలిపోతుందా? సగటు పౌరుడు అంటే ఎవరు? ఎవరి మొఖానా సగటు పౌరుడు అని రాసి వుండదు. మీరు, నేను అందరం సగటు పౌరులమే (పండితులైనా, పామరులైనా, కిసాన్ అయినా, జవాన్ అయినా, ఆఫీసరైనా, గుమాస్తా అయినా). సంపాదనలో తారతమ్యాలు వుండొచ్చు. జీవన విధానంలో మార్పులు వుండవచ్చు. కానీ అందరం సామాన్య మనుషులమే. అందరి ఆశలు, ఆకాంక్షలు దాదాపుగా ఒకటే. అది ఎవరి స్థాయికి తగ్గట్టు వారు మెరుగైన జీవితం కోసం పడే ఆరాటం, చేసే పోరాటం. అదే జీవన తరంగం. కొద్ది మంది ఈ పోరాటంలో నెగ్గుతారు, ఈ ఆరాతో కోట్లతోనే అశువులు బాస్తున్నారు.

మన దేశంలో చాలా వరకు ప్రభుత్వమే శాసిస్తుంది. అభివృద్ధి కుంటుపడకుండా, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడమే ప్రధాన ధ్యేయంగా చెబుతుంది ప్రభుత్వం. సంక్షేమం అంటే ప్రభుత్వానికి పెద్ద పాత్ర ఉందని అర్థం. సంక్షేమం అనగానే మనకి గుర్తొచ్చేది బడుగు బలహీన వర్గాల ప్రజలు. ప్రజలందరి సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమే అయినా సంక్షేమం అనగానే సమాజంలో అట్టడుగు వర్గాల వారే మొదటి ధ్యేయం. ఈ వర్గాల వారికి కనీస అవసరాలు తీర్చుకునే శక్తి ఉండదు. ఎందుకంటే వీరు కడు పేదరికంలో బతుకు బండిని నెట్టుకొస్తుంటారు. చదువు వుండదు, ఆస్తిపాస్తులు వీరు ఎరుగరు. కడుపు నిండా తిండి, ఒంటి నిండా బట్ట, తల దాచుకోవడానికి నీడ అనేవి సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నెరవేరని కనీస కోరికలు. ఏ ప్రభుత్వమైనా వీరి సంక్షేమానికే పాటుపడుతున్నామనీ, వీరి అభివద్ధికి పెద్ద పీట వేస్తున్నామని చెబుతోంది. కానీ అది ఆచరణలో ఏ మాత్రం సాధ్యమైంది, ఎంత మందికి చేయూతనిచ్చింది ?

స్వతంత్ర దినోత్సవం నాడు పొద్దున్నే ప్రధాన మంత్రి ఎర్ర కోట మీద నుంచి దేశ ప్రజలనుద్దేశించి రాచరికాన్ని తలపించే రీతిలో ఉపన్యసిస్తారు. దేశం సాధించిన ప్రగతి, సాధించవలసిన లక్ష్యాలు, సమస్యల మీద మాట్లాడతారు. తన సారథ్యంలో ప్రభుత్వం సాధించిన ఘనత గురించి గొప్పగా చెబుతారు. కానీ ఈ ఉపన్యాసంతో ఎంతమంది కనెక్ట్ అవుతారు? సాధారణ పౌరుడు ఏమి ఆలోచిస్తాడు? మన స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలా? ప్రధాని చెప్తున్న ప్రగతా? దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లా? నిత్య జీవితంలో ఎదురయ్యే ఇక్కట్లా? సామాన్య మనిషి ఆశలు, ఆకాంక్షలు పాలకులకు అర్థమవుతాయా? తన అభిప్రాయాలు పాలకులకు తెలిపే అవకాశం సగటు మనిషికి వుందా? తన వేదన ఎవరికి నివేదన చేయగలడు? తన ఆవేదనను ఎవరు ఆలకిస్తారు? తన మనోవేదనను ఎవరు తీరుస్తారు ?

ఎర్రకోట నుంచి ప్రధాని వల్లె వేసే స్థితితో నిండిన ప్రగతి కబుర్లు, భావోద్వేగంతో చెప్పే అభివృద్ధి కథలకు, సగటు మనిషి జీవితానికి ఏమైనా సంబంధం వుందా? ప్రభుత్వ ప్రకటనల్లో, ప్రధానమంత్రి ఉపన్యాసంలో వృద్ధి రేటుతో సగటు మనిషి జీవితం మెరుగుపడిందా? ఇవి చాలామందిని వేధిస్తున్న ప్రశ్నలు. దీనికి ఎవరు సమాధానం ఇవ్వగలరు? వృద్ధి రేటుతో సగటు మనిషి జీవితంలో మార్పులు వచ్చాయి? ఇది చదువుకున్నవారికీ అర్థంగాని ప్రశ్న.ఏమి చదివారో చెప్పని నాయకులకు ఏం అర్థమవుతుంది వృద్ధి రేటు కథ? మనం సాధించామని చెబుతున్న ప్రగతితో సామాన్యుడిలో రేపటి గురించిన అభద్రత తగ్గిందా? మనం సాధించిన అభివృద్ధితో నేడు సగటు మనిషి అన్నంలో టొమాటో పప్పు తినగలుగుతున్నాడా? ప్రగతి అంకెలు, వృద్ధి రేటు కథలూ ప్రజలకు అర్థం కాకపోవటానికి అసలు కారణం ఆ కథలు నిజ జీవితానికి కడు దూరంగా వుండటమే !

సాధారణ పౌరుడు ఏమి ఆలోచిస్తాడు? మన స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలా? ప్రధాని చెప్తున్న ప్రగతా? దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లా ? నిత్య జీవితంలో ఎదురయ్యే ఇక్కట్లా? సామాన్య మనిషి ఆశలు, ఆకాంక్షలు పాలకులకు అర్థమవుతాయా? తన అభిప్రాయాలు పాలకులకు తెలిపే అవకాశం సగటు మనిషికి వుందా? తన వేదన ఎవరికి నివేదన చేయగలడు ? తన ఆవేదనను ఎవరు ఆలకిస్తారు? తన మనోవేదనను ఎవరు తీరుస్తారు ?

మనం స్వతంత్ర దేశంగా అభివృద్ధి చెందలేదని ఇక్కడ వాదన. స్వతంత్రం వచ్చిన నేటికీ మన దేశ స్థితిగతుల్లో ఉత్పత్తి మార్పు వచ్చిన మాట కాదనలేని నిజం. నదులకు ఆనకట్టలు కడుతున్నాము, విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాము, వ్యవసాయానికి సాగునీరు అందజేస్తాము. దేశంలో చాలా వరకు విద్యుత్ సదుపాయం విస్తరించింది. ఒకనాడు సంపన్నుల ఇంట వుండే వంటగ్యాస్ ఇప్పుడు అందరికీ అందుబాటులో వుంది (బండ ఖరీదు బండెడు భారంగా మారింది. అది వేరే విషయం). జాతీయ గుర్తింపును అభివృద్ధి చేసుకున్నాము. రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తు న్నాము. రాజధాని, శతాబ్ది, వందే భారత్ లాంటి అధునాతన రైళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నంతో నడుపుతోంది. విమానాశ్రయాలు కడుతున్నాం. అంతరిక్షంలోకి విదేశాల ఉపగ్రహాలను కూడా పంపే స్థాయికి ఎదిగాం. చందమామ మీద కాలు మోపాలని ఆశపడుతున్నాం. ఇంటర్నెట్ వాడుతున్నాం, ప్రపంచంలో ఏ మూల ఏం జరుగుతుందో ఇట్టే తెలుసుకోగలుగుతున్నాం. నేడు ప్రపంచం మన వాణి వింటుంది. ఇది గర్వించదగ్గ ప్రగతి. సందేహం లేదు. కానీ, ఇది స్వతంత్రం వచ్చినప్పటి నుంచి అన్ని ప్రభుత్వాల సమిష్టి కృషి ఫలితం. ఘనతను విస్మరించేవారు ఘనమైన చరిత్రను సృష్టించలేరన్నది చారిత్రక సత్యం.

మనం సాధించిన ప్రగతి సమాజంలో అట్టడుగు వర్గమైన రిక్షా కార్మికుడు, రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారి, నాలుగు ఇళ్లలో పాచి పని చేస్తే గానీ జరగుబాటు లేని 'పనిమనిషి', మురికివాడలో బతికే జీవి, రెక్కడితేగాని డొక్కాడని వ్యవసాయ కూలీ లాంటి కోట్లాది మంది ప్రజల జీవితాలను ఏ విధంగా ప్రభావితం చేయగలిగింది? ఈ ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానం లేదు. మన ప్రగతి ఫలాలు అట్టడుగు వర్గాలకు అందటం లేదన్న తర్వాత మనం అంగీకరించాలి. ముందు సమస్య ఉందని ఒప్పుకుంటేనేగదా సమస్యకు పరిష్కారం వెతకగలం. మనం సాధించిన అభివృద్ధి కొన్ని వర్గాలకే పరిమితమైంది. అన్ని వర్గాలవారికి ప్రగతి ఫలాలు అందించడంలో మనం విఫలమయ్యామని ఒప్పుకోవాలి. మనం మాట్లాడుకుంటున్న అట్టడుగు వర్గాల ప్రజలు వందే భారత్ రైలు ఎక్కగలరా? విమానాశ్రయం దరిదాపులకు పోగలరా? జాతీయ జాబితాలో కార్ల మీద తిరగగలరా? వీరికి ఆధునిక వైద్యం ఉందా? ఆధునిక విద్య అందుబాటులో ఉందా? విద్య వలన దిగువ మధ్య తరగతి వారు కొందరు మధ్య తరగతిలో కలిసిపోయారు, మధ్య తరగతివారు కొందరు మధ్యతరగతిలో కలిసిపోయారు, బ్యాంకు మధ్యతరగతి వారు కొందరు సంపన్నుల్లో కలిసిపోయారు, బ్యాంకు సంపన్నుల్లో కొందరు మోసం చేసి దేశం వదిలి పారిపోయారు! మరి కొందరు దేశంలోనే వుండి అధికార పార్టీలో చేరి వారి నేరాలను కడిగేసుకున్నారు! ఇదే కదా మన ప్రగతి కథ! విద్య వలన అట్టడుగు వర్గాలు ఇంకా తమ స్థితిగతులను మార్చుకోలేక పోతున్నాయి. మరి, అట్టడుగు వర్గాలకు చెందిన కోట్లాదిమంది ప్రజలు ప్రభుత్వ ప్రగతి నివేదికలతో ఏ విధంగా కనెక్ట్ అవుతారు? అధికారులు పేదలను సంప్రదించకుండా, పేదలతో నిమిత్తం లేకుండా పేదరిక నిర్మూలన కోసం ఎక్కడో దూరాన ఏసీ గదుల్లో కూర్చొని పథకాలు రచిస్తే పేదరికాన్ని ఎలా ఓడించాలి? నిజానికి, సమాజంలో పేదరికం ఉండటం పాలకులకు అవసరం. పేదరికం ఉంటేనేగదా దానిని నిర్మూలించేది? మన పాలకులకు పేదరికాన్ని కాపాడటం చాలా అవసరం !

అట్టడుగు వర్గాలవారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు రూపొందించామని అదేపనిగా నాయకులు, అధికారులు. కానీ ఈ పథకాలకూ వీటిని ఉద్దేశించిన ప్రజలకు మధ్య ఎంతో అంతరం వుంది. దీన్ని పూడ్చలేక పోతున్నాము. అందుకు కారణం పథకాలను రూపొంచేవారికి లబ్ధిదారుల అవసరాల పట్ల అవగాహన లేకపోవటమే. మన సమస్యలు అన్నిటికీ ఐఎస్ అధికారులే పరిష్కారం అనే ఆలోచన నుంచి బయటపడలేకపోతున్నాం. దానికి సమాధానం లేక విరుగుడుగా ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు వెదజల్లుతున్నాము. కొన్ని రోజుల్లో రాష్ట్రాల చట్ట సభలకు మరి కొద్ది రోజులు ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఆ తరువాత వచ్చే ఏడాది మొదటి సగభాగంలో పార్లమెంటుకు కూడా ఎన్నికలు వస్తాయి. డబ్బు పంపిణీ చేసే పండగ సీజను. ఇది హామీల సీజను కూడా. నది లేకపోయినా బ్రిడ్జి నిర్మిస్తామని హామీలు గుప్పించేవి రాబోయే రోజులు. పోయినసారి ఎన్నికలప్పుడు ఏం హామీలిచ్చారు, వాటిని ఏ మేరకు నెరవేర్చారు, ఇప్పుడు ఇచ్చే హామీలు నెరవేర్చటానికి వీలైనవా లేక స్వర్గానికి నిచ్చెనలేసే విధంగా ఉన్నాయా అని నిశితంగా పరిశీలించాల్సిన చైతన్యం మనకు ఉండాల్సిన సమయమిది. అందుకే ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమయం ప్రజలకు చాలా కీలకం. ఇప్పుడు గనక మనం జాగ్రత్త వహించకపోతే వచ్చే ఐదేండ్లు నోరు మెదిపే అవకాశముండదు. ఎందుకంటే మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజల నేతలను నిలదీసి అడగగలిగేది ఎన్నికలప్పుడే. ఓటును అమ్ముకుంటే నిలదీసి అడిగే నైతిక హక్కు వుండదు. ఐదు వేళ్లతో ఐదేండ్ల నోటికి తాళం వేసుకోవాల్సిందే !

మనకి ప్రజాస్వామ్యం కొత్త. రాజ్యాంగ పాలన కొత్త. రాజ్యాంగం, హక్కులు, బాధ్యతల గురించి లోతైన అవగాహన లేదు. పుట్టుకతోనే వివక్షను వారసత్వపు బహుమతిగా పొందే వ్యవస్థ మనది. మనిషిని మనిషిగా గౌరవించి, బాధ్యతలు తెలుసుకొని, హక్కులను, కాపాడుకుంటామో అప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండగ. మన ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వం మధ్య అంతరం తగ్గుతుంది. అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయి. ప్రజల స్వతంత్ర దినోత్సవ వేడుకలు, గణతంత్ర దినోత్సవ వేడుకలకు నిండు మనసుతో సులభంగా కనెక్ట్ అవుతారు. మనలో జాతీయతా వాదాన్ని బలపరచటానికి, ప్రపంచంలో మనం గౌరవప్రదమైన స్థానం పొందటానికి ఇదే సరైన మార్గం. అంతేగానీ ప్రజలు పేదరికం నుంచి బయట పడాలని కోరుతుంటే పాలకులేమో అయోధ్యలో మందిరం నిర్మిస్తాం, ఆర్టికల్ 370ని రద్దు చేశాం, ఏకరూప పౌర స్మృతిని తెస్తాం, హిందీని బలవంతంగా నేర్పుతాం...అనేది వితండ వాదం. ఇవి అనుత్పాదక అంశాలు. వీటివలన ఎవరి కడుపూ నిండదు. ఈ ఉన్మాదంతో జాతీయతా భావం బలపడు తుందా, పలచబడుతుందా? ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. భారత్ అనేది ఒక వైవిధ్యభరితమైన భావన. విభిన్న జీవన విధానాలు విలసిల్లుతున్న ఈ భరత భూమి మీద రాజ్య విధానం ఎవరి గౌరవానికీ భంగం కలిగేలా వుండదు అన్న విశ్వాసాన్ని ప్రజల్లో నింపడం చాలా అవసరం. అప్పుడే మనం ఒక జాతిగా ఐకమత్యంతో ముందుకెళతాం. కానీ పాలకులు దీన్ని అర్థం చేసుకోవటం లేదు. ఈ సత్యాన్ని అర్థం చేసుకోవటంలోనే వుంది ప్రజాస్వామ్యానికి అర్థం, పరమార్థం. అప్పుడే మువ్వన్నెల జండాకి గౌరవం, జాతికి గర్వం. ఇదే నేడు సగటు మనిషి మదిలో మెదిలే ఆలోచన. ఈ వ్యాసానికి నేపథ్యం కూడా సగటు మనిషి ఆలోచనలే. కానీ పాలకులు దీన్ని అర్థం చేసుకోవటం లేదు. ఈ సత్యాన్ని అర్థం చేసుకోవటంలోనే వుంది ప్రజాస్వామ్యానికి అర్థం, పరమార్థం. అప్పుడే మువ్వన్నెల జండాకి గౌరవం, జాతికి గర్వం.

గుమ్మడిదల రంగారావు
(వ్యాసకర్త లోక్‌సభ సచివాలయం మాజీ డైరెక్టర్)

యోచన..

నిశ్శబ్దంతో పడే మంచుబిందువులు ..సుగంధపరిమళాలను వెదజల్లే పుష్పాలు..వికసించడానికి దోహదపడినట్లే భారతీయసంస్కృతి, ప్రపంచదేశాలను ప్రభావితం చేస్తూ వచ్చింది.ఈ భూమండలంలో పుణ్యభూమి అని ప్రశంసించబడే ప్రదేశం ఏదైనా ఉందంటే అది కేవలం భారత దేశం మాత్రమే.అలాంటి భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలు నిండిపోయాయి. స్వతంత్రభారతం ఈ 76 సంవత్సరాలలో ఎన్నో రంగాలలో ఎంతో ప్రగతిని సాధించింది.ఇది నిర్వివాదాంశం. బాహ్యస్వాతంత్ర్యం మిరుమిట్లు గొలుపుతున్నా వేర్పాటువాదాలు, పరమత ద్వేషాలు, పరస్పర కలహాలతో సతమతమవుతూనే ఉంది నేటి భారతం.స్త్రీలపై దాడులు హత్యలు,ఆత్మహత్యలు పెరిగిపోయాయి.స్వాతంత్ర్య సమరం చేసి బాహ్యశత్రువులైన ఆంగ్లేయుల్ని తరిమికొట్టాం కానీ, అరిషడ్వర్గాలను జయించలేదు. ఈ అంతరింగిక శత్రువుల్ని ఎదుర్కొని 'ఆత్మ స్వాతంత్ర్యం 'సాధించడంలో ఘోరంగా విఫలమైనందువల్లనే, దేశప్రజలను ధర్మమార్గంలో పాలించి, శాంతిసౌఖ్యాలను అందించవలసిన దేశరక్షకులు దేశభక్షకులుగా తయారవుతున్నారు.ఈ సకల అశుభ లక్షణాలు స్వతంత్రదేశంకు నిర్వచనాలా?

మన ముఖం మనకు కనబడనట్లే మన ప్రవర్తనలో ముడతలూ మనకు కనిపించవు.ముఖానికి మెరుగులు దిద్దుకోవాలంటే అద్దం ఎలాగో మనలో మంచి మార్పు రావాలంటే ఆత్మవిమర్శ అలాగే.పూర్వాకాలంలో రాజులు, చక్రవర్తులు తమ పాలనను, ప్రవర్తనను సమీక్షించుకొనేందుకు మారువేషాల్లో వెళ్లి సామాన్య ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని తమ పాలనను విశ్లేషించుకుంటూ, తమలోపాలను సరిదిద్దుకొనేవారు.ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యధోరణి వల్ల ప్రజాస్వామ్యం అడుగంటుతోంది,వారిని మరుగుజ్జు వక్షాల్లా మార్చేస్తోంది.ఈ విధంగా నేటి పాలకుల ప్రవర్తనవల్ల ఒక విధమైన నిరాశావాదంతోదేశం నిండిపోయింది."భ్రష్టులతోనిండిన ఈ దేశాన్ని తీర్చిదిద్దలేం" అనే నిరాశావాదం భారతీయులలో చోటుచేసుకుంది. నేను ఒంటరిగానైనా సరే దేశాన్ని కాపాడగలను, నా స్పర్శతో ఎడారులు నందనోద్యానవనాలవుతాయి, భీకరమైన పిడుగుధ్వని శ్రావ్యగానమౌతుందనీ, మహామృత్యువు మధురముక్తిగా మారుతుందన్న ఆశావాదంతో ప్రతిపౌరుడూ ముందుకు సాగాలి.నా దేశం అమరధామమని చాటాలి. ఇదే విధంగా పాలకులు త్యాగంలోనే శాశ్వతానందముందని,సర్వజనుల హితంలోనే నిజమైన సౌఖ్యముందని గుర్తెరగాలి.అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం.

వేమూరి శ్రీనివాస్

భారత రాజ్యాంగ విలువలు - కమ్యూనిస్టుల పాత్ర

స్వాతంత్ర్యానంతరం మన దేశ పాలనకు దిక్సూచిగా రూపొందించబడిన భారత రాజ్యాంగం నేడు ప్రమాదంలో పడుతోంది. ఆనాడు డా॥ బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగ పరిషత్ అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, అనేక చర్చలు, మేధోమథనం జరిపి రాజ్యాంగాన్ని రూపొందించింది.

ప్రస్తుత బీజేపీ పాలనలో మన రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదమేర్పడింది. వాస్తవానికి రాజ్యాంగ రూపకల్పన సమయంలోనే వివిధ పార్టీలు అభిప్రాయాలు చెప్పే సందర్భంలో ఆనాటి జనసంఘ్, ఆర్ఎస్ఎస్‌లు 'కొత్తగా రాజ్యాంగ రచన అవసరం లేదనీ, మనుధర్మశాస్త్రాన్నే మన రాజ్యాంగంగా ప్రకటించాలని' చెప్పిన విషయాన్ని మనం ఇప్పుడు గుర్తుకు తెచ్చుకోవాలి. ఆనాటి నుండి కూడా ఆ పార్టీ రాజ్యాంగంలో ఉన్న మౌలిక విలువలను, దాని లౌకిక స్వభావాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నది. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిదేండ్ల కాలంలో, ముఖ్యంగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగంపై దాడి తీవ్రమైంది. రాజ్యాంగానికి విరుద్ధంగా పార్లమెంట్‌లో నిర్ణయాలు జరుగుతున్నాయి. వాటిని సవాల్ చేస్తే కోర్టులు విచారించే పరిస్థితి లేదు. రాజ్యాంగ స్వతంత్ర సంస్థలైన రిజర్వ్‌బ్యాంక్, కాగ్, ఈడీ, సీబీఐ తదితర సంస్థలన్నీ రాజకీయ వత్తిడిలకులోనై పాలకులకు జీహుజూర్ అనే పరిస్థితిలు దాపురించాయి. మన రాజ్యాంగం బూర్జువా-భూస్వామ్య పాలనకు అనువైన రాజ్యాంగమే. అందులో సందేహంలేదు. రాజ్యాంగ లక్ష్యంగా ఉన్న సోషలిస్టు సమాజాన్ని ఆవిష్కరించాలంటే ఈ రాజ్యాంగం స్థానంలో మరింత పురోగామి భావాలతో నూతన రాజ్యాంగాన్ని అభివృద్ధి పర్చుకోవల్సి ఉంటుంది. కానీ ఇప్పుడున్న రాజ్యాంగమే ప్రమాదంలో పడుతున్న సందర్భం ఇది. ప్రస్తుతం అమలులో ఉన్న కనీస బూర్జువా ప్రజాస్వామ్య విలువలు కూడా నాశనమైతే మన ప్రజలు మరింత దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందువల్ల ప్రస్తుత రాజ్యాంగాన్ని, దాని మౌలిక విలువలను కాపాడుకోవాల్సిన దేశభక్తియుత కర్తవ్యం మనందరిపైన ఉంది.

రాజ్యాంగ మౌలిక విలువలు

మన దేశ ఆధునికతకు పునాదిగా మన రాజ్యాంగం ఉంది. అనేక అభ్యుదయ, పురోగామి లక్ష్యాలు, విధులు, భాధ్యతలు అందులో చెప్పబడ్డాయి. మొత్తం రాజ్యాంగ ముఖ్యమైన సారాంశంగా నాలుగు అంశాలు మనం చెప్పవచ్చు. 1. లౌకిక ప్రజాసామ్యం 2. ఆర్థిక సార్వభౌమత్వం 3. సామాజిక న్యాయం 4. ఫెడరల్ వ్యవస్థ (రాష్ట్రాల హక్కులు). ఈ నాలుగింటిపైనా ప్రస్తుతం ప్రమాదకర దాడి సాగుతోంది.

1. లౌకిక ప్రజాస్వామ్యం : లౌకికత్వం అంటే అన్ని మతాలను సమానంగా చూడటం అని కాదు. మతాలను, మత సంప్రదాయాలను అనుసరించటానికి వ్యక్తులకు స్వేచ్ఛ యిస్తూనే రాజకీయాలు, ప్రభుత్వపాలన, విద్యాభోధన ఈ మూడు అంశాలను మతాలకతీతంగా నిర్వహించటం నిజమైన లౌకిక విధానం. ఎందుకంటే మన 140కోట్ల మంది ప్రజల్లో అనేక మతాలు ఉన్నాయి. ప్రజలందరికీ సంభందించిన ప్రభుత్వ పాలనగానీ, రాజకీయపార్టీ విధానాలుగానీ, విద్యా విధానంగానీ ఒక మతానికి ప్రాధాన్యత ఇవ్వటం ప్రారంభిస్తే మిగతా ప్రజలు ఈ దేశాన్ని తమదిగా భావించలేరు. ఇప్పటికే ప్రజాస్వామ్యంలో కీలకమైన వాక్సభాపత్రికా స్వాతంత్ర్యాలు మృగ్యమవుతున్నాయి. పేస్‌బుక్, ట్విటర్‌లో పోస్టులు పెట్టినా రాజద్రోహంగా కేసులు వస్తున్నాయి. ప్రభుత్వాన్ని 'అసమర్థ ప్రభుత్వం' అని విమర్శించటం కూడా నేరమని నిర్ధారించిన



మన కేంద్ర ప్రభుత్వం ఇంకా రాజ్యాంగ విలువైన ప్రజాదస్వామ్యాన్ని పాటిస్తున్నదని ఎవరైనా భావించగలరా? ఆ విధంగా దేశ ఐక్యత, సమైక్యతలకు ప్రమాదం పెరుగుతోందని, ప్రజాస్వామ్యం ఉరికంభానికి ఎక్కించబడుతోందని మనం గమనించాలి.

2. ఆర్థిక సార్వభౌమత్వం : మన దేశంలోని ప్రజల అవసరాలన్నింటిలో... ఆహారం, బట్టలు, మందులు, ఇతర అనేక పారిశ్రామిక ఉత్పత్తులు, వస్తు, సేవలలో ఏ విదేశస్తులపైనా ఆధారపడకుండా మనమే స్వయం సమృద్ధి సాధించటం ఆర్థిక సార్వభౌమత్వం. అలాగే ప్రతి వ్యక్తి, కుటుంబమూ ఆ విధంగా ఎదగటం సోషలిస్టు విధానం. ఈ లక్ష్యాలు సాధించటానికి సాతంత్ర్యానంతరం కొంత కృషి జరిగి ఫలితాలు సాధించాము. కానీ 1990 నుండి సరళీకరణ విధానాలతో ఈ క్రమానికి గండి పడింది. జాతి సంపదలన్నీ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధానం పైచేయి సాధించింది. బీజేపీ పాలనలో ఇది మరింత పరాకాష్టకు చేరింది. ఇప్పుడు ముఖ్యమైన అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, రైళ్లు, విమానాలు, గనులు, అడవులు, భూమి, స్టీల్‌ప్యాక్టరీలు, భీమా సంస్థలతో సహా కార్పొరేట్ల వశం అవుతున్న తీరు మనం చూస్తున్నాం. అదికూడా తమకిష్టమైన పెట్టుబడుదారుల (క్రోనీలు - అదాని, అంబానీలు)కే మొత్తం జ్యేష్ఠ వాటాను కట్టబెట్టే వికృత రూపం మన ముందున్నది. ఇక ఇప్పటి వరకూ కాస్త స్వతంత్రంగా బతుకీడుస్తున్న వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు తీసుకు వచ్చిన వ్యవసాయ చట్టాల గురించి ఇంకా మనం మర్చిపోలేదు కదా. ఆ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది.

3. సామాజిక న్యాయం : బీజేపీ పాలనలో తీవ్ర అన్యాయాలకు గురైన అంశాలలో 'సామాజిక న్యాయం' ఒకటి. ఈ కాలంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగాయి. దళితులు, మైనారిటీలపై దాడులు ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయి. ఆహార అలవాట్లు, వస్త్రదారణ, యుక్తవయసులోని యువతీయువకుల హక్కులు నేరాలుగా మారిపోయాయి. భూమి, వేతనాలు, ఆత్మగౌరవం లాంటివి అంటరాని పదాలుగా మారిపోయాయి. ప్రయివేటు గుండాల దాడులు, ఖాప్ పంచాయతీలు, గ్రామీణ భూస్వామ్య రాజ్యాలు యదేచ్ఛగా వర్థిల్లుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ చట్టాలు అమలు లేదు. నిధుల కేటాయింపు నామమాత్రమైంది.

4. ఫెడరల్ వ్యవస్థ : రాజ్యాంగంలో దేశ వైశాల్యమూ, వైవిధ్యతను దృష్టిలో ఉంచుకుని, పాలన అనేది కేంద్రంతో పాటు రాష్ట్రాల ప్రాధాన్యతతో ఉండాలని చెప్పబడింది. ఇందుకోసం ఏ అంశాలు కేంద్రం అదీనం ఉండాలి, ఏ అంశాలు రాష్ట్రం అదీనంలో ఉండాలి, ఏఏ అంశాలు ఉభయులు సంప్రదించుకోవాల్సినవి అనేది స్పష్టంగా పేర్కొనబడింది. కానీ ఈ 76 సంవత్సరాల కాలంలో రాష్ట్రాల హక్కులు, అధికారాలన్నీ క్రమేణా కుదించబడుతుండగా, నేటి బీజేపీ పాలనలో రాష్ట్రాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజార్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా, పార్లమెంటులో చర్చే లేకుండా చట్టాలను మార్చేసింది.



సంపూర్ణ స్వాత్రంత్యం : మన దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొదట డిమాండ్ చేసింది కమ్యూనిస్టులే. స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ చాలా కాలం వరకు భారతీయులకు ముఖ్యంగా పెట్టుబడిదారులకు కొన్ని హక్కులు, అవకాశాలు కల్పించాలని కోరారు తప్ప బ్రిటిష్ పాలనను వ్యతిరేకించలేదు. 1920లో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ 21లో జరిగిన గయ కాంగ్రెస్‌లో సంపూర్ణ స్వరాజ్యం కావాలనే తీర్మానం ప్రవేశపెట్టింది. కానీ కాంగ్రెస్ దానిని తిరస్కరించింది. ఆ తరువాత వరుసగా జరిగిన కాంగ్రెస్ మహాసభలలో కమ్యూనిస్టులు ఈ అంశంపై పోరాడుతూనే వచ్చారు. చివరకు 1937లో జరిగిన లాహెూర్ కాంగ్రెస్ సభలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయక తప్పలేదు.

లౌకిక ప్రజాస్వామ్యం : 1919లో జరిగిన జలియన్‌వాలాబాగ్ ఊచకోత తరువాత బ్రిటిష్ పాలకులు విభజించి పాలించాలనే కుతంత్రాన్ని పాటిస్తూ దేశంలో పెద్దయెత్తున మత కలహాలను రెచ్చగొట్టారు. ఆ తరువాత దేశం భారత్, పాకిస్థాన్‌లుగా విడిపోవటానికి కూడా బ్రిటిష్‌వారి ఈ కుట్రలే కారణం. సువిశాల భారత దేశంలో అనేక మతాలు కలిసి ఉండాల్సిన నేపథ్యంలో లౌకిక విధానమే ప్రభుత్వ విధానంగా ఉండాలని కమ్యూనిస్టులు ఆనాటి నుండీ పోరాడుతూ వచ్చారు. ఆ విధంగా లౌకిక ప్రజాస్వామ్యం అనేది ఒక ముఖ్యమైన విలువగా రాజ్యాంగంలో చేరింది.

ఆర్థిక సార్వభౌమత్వం: వెనకబడిన భారత ఆర్థిక వ్యవస్థను స్వయం సమృద్ధిగా అభివృద్ధి పర్చాలంటే పెట్టుబడిదారీ ఆదిపత్యం కాకుండా ప్రభుత్వ రంగం పాత్ర ప్రధానంగా ఉండాలనే వాదనను ఆనాడు కమ్యూనిస్టులు ముందుకు తెచ్చారు. వాస్తవానికి భారత పెట్టుబడిదారులు కూడా వారి ప్రయోజనాలకోసం ఈ విధానాన్నే సమర్థించారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో భారీ పరిశ్రమలు నెలకొల్పటానికి, రైల్వేలు, విద్యుత్తు, స్టీల్ వగైరా రంగాలలో పెట్టుబడులు పెట్టేంత ఆర్థిక శక్తి ఆనాటి పెట్టుబడిదారులకు లేకపోయింది. అందువల్ల ప్రభుత్వం రంగాన్ని అభివృద్ధి పర్చాలని వారూ కోరుకున్నారు. ఆ తరువాత కాలంలో తమ చేతుల్లో భారీగా పెట్టుబడి పోగుబడ్డాక ఆ ప్రభుత్వ రంగాన్ని కాజేయటానికి తెగబడ్డారు.

సామాజిక న్యాయం : స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించింది పెట్టుబడిదారీ వర్గమే అయినా ఆ పోరాటంలో విశాల ప్రజానీకాన్ని సమీకరించే ఎజండాను ముందుకు తెచ్చింది కమ్యూనిస్టులే. దళితులు, గిరిజనులు, మహిళల సమస్యలపై పెద్దయెత్తున పోరాటాలు కమ్యూనిస్టుల నాయకత్వంలో నడిచాయి. తెలంగాణలో భూమి, వెట్టి చాకిరీ సమస్యలపై సాగిన సాయుధ రైతాంగ పోరాటం, కేరళలో జరిగిన పున్నప్ర వాయిలార్ పోరాటం, బెంగాల్‌లో జరిగిన తెభాగా పోరాటం, మహారాష్ట్రలో జరిగిన వర్లీ ఆదివాసీ పోరాటాలు స్వాతంత్ర పోరాటంలో మహెూజ్వల ఘట్టాలు. బొంబాయి కేంద్రంగా కార్మికోద్యమం పెద్దయెత్తున రంగంలోకి వచ్చింది. సామాన్య ప్రజలందరూ సామాజిక సమస్యలపై ఉవ్వెత్తున కదిలిన ఈ పోరాటాలన్నీ కమ్యూనిస్టుల నాయకత్వంలోనే జరిగాయి.

ఫెడరల్ వ్యవస్థ : స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఇప్పటి రాష్ట్రాలు లేవు. ఆనాటికి బాంబే, మద్రాస్, కలకత్తా వగైరా కేంద్రాలుగా ప్రెసిడెన్సీలు ఉండేవి. అనేక భాషలు మాట్లాడే ప్రజలందరూ వాటిల్లో కలిసే ఉండేవారు. మన తెలంగాణ ఉన్న నిజాం సంస్థానంలో తెలంగాణతోపాటు కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాలు కూడా కలిసి ఉన్నాయి. స్వాతంత్ర్యం పోరాటంలోనే భాషాప్రయుక్త రాష్ట్రాల డిమాండ్‌ను కమ్యూనిస్టులు ముందుకు తెచ్చారు. విశాలాంధ్ర, ఐక్య కేరళ, సంయుక్త మహారాష్ట్ర, బీహార్ ఉద్యమాలలో కమ్యూనిస్టులు కీలక పాత్ర వహించారు. కాంగ్రెస్‌పార్టీ చాలాకాలం దాకా ఈ డిమాండ్‌ను అంగీకరించలేదు. తరువాత అంగీకరించినా తాను అధికారంలోకి వచ్చాక పాటించలేదు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. రాష్ట్రాల హక్కులు, అధికారాల గురించి రాజ్యాంగంలో ప్రత్యేకంగా ప్రస్తావన చేయబడింది. మన దేశ వైవిధ్యం రీత్యా అన్ని రాష్ట్రాలకు ఒకే అభివృద్ధి నమూనాలు సాద్యపడవు. ఆయా రాష్ట్రాల ప్రత్యేకతలను బట్టి ప్రాధాన్యతలను నిర్ణయించుకోవాలి. అందువల్ల అత్యధిక అంశాలను రాష్ట్రాల పరిథిలోకి చేరుస్తూ రాజ్యాంగం రూపొందింది. కానీ కాలక్రమంలో రాష్ట్రాలను బలహీన పరుస్తూ కేంద్రంలో అధికారాలను కేంద్రీకరింపజేసే దోరణి బలపడింది. బీజేపీ పాలనలో ఈ దోరణి విపరీత స్థాయికి చేరింది.

రాజ్యాంగ మౌలిక స్వభావాన్నే తిరగదోడుతున్న బీజేపీ ప్రయత్నాలను అడ్డుకోవటం, లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సామాజిక న్యాయం, రాష్ట్రాల హక్కులు లాంటి ముఖ్యమైన రాజ్యాంగ విలువలను కాపాడుకోవటం నేటి మన కర్తవ్యం.

జెండాను గుండెల్లో ఎగరేద్దాం...

వందల సంవత్సరాల బానిస సంకెల్లనుండి విడిపడి 76సంవత్సరాల కిందట స్వాతంత్ర్య పతాకను ఎగరేసిన మన పూర్వీకుల ఘనతను స్మరించుకోవడం నేడు మనందరి కర్తవ్యం. మూడురంగుల జండా మన అస్తిత్వానికి ప్రతీక. ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్ అంటే ప్రస్తుత ఏలికలవలె కేవలం మూడురంగుల జండాను ఎగురేయడం, సంబరాలు చేసుకోవడం ఎంతమాత్రం కాదు. ఆ జండా రెపరెపల వెనుక దాగున్న లక్షలాది గుండెల తపనను, వేలాది జీవితాల త్యాగాలను గుర్తుచేసుకోవడం. మన స్వాతంత్రం ఎంతవిలువైనదో, రక్తతర్పణలు చేసిన నాటి త్యాగధనుల దేశభక్తి ఎంతగొప్పదో స్మరించడం, ఆలోచించడం, వారి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం. ఇదే త్రివర్ణపతాకానికి మనమిచ్చే నిజమైన గౌరవం.

మనం గొప్పగా చెప్పుకుంటున్న ఈ కాలంలో కూడా ఒంటరిగా పోలీసుస్టేషన్‌కు వెళ్ళడానికి జంకుతున్నాం, వ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తడానికి భయపడుతున్నాం, సామాజిక మాధ్యమంలో కూడా స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే సాహసం చేయలేకపోతున్నాం. అటువంటిది వందల సంవత్సరాల బానిసపాలనలో, దేశం బ్రిటిష్ కబంధహస్తాలలో విలవిలలాడుతున్న కాలంలో దేశ స్వాతంత్రం కోసం ఎలుగెత్తడమే కాదు, తమ ధన మాన ప్రాణాలను తృణప్రాయంగా భారతమాత పాదాలముందు నిండు భక్తితో సమర్పించిన నాటి స్వాతంత్ర యోధుల ఘనతను, వారి నిష్కళంక దేశభక్తిని అందిపుచ్చుకోవడమే నేడు మనముందున్న కర్తవ్యం. ప్రపంచ చరిత్రలో అత్యంత పాశవిక ఘటనగా నిలిచిపోయిన 'జలియన్ వాలాబాగ్' సంఘటన ప్రపంచానికి తెలియడానికి నెలరోజులకుపైగా పట్టిందంటే నాటి నిర్బంధాన్ని ఏమని వర్ణించాలి!

నేడు సువిశాల భారతదేశం మన కండ్లముందు సుస్పష్టంగా కనిపిస్తున్నది. కానీ, నాడు 500 సంస్థానాల రూపంలో చిన్నాభిన్నంగా ఉన్న ప్రాంతాన్ని ఒక దేశంగా ఊహించుకుని, మాతృదేశ విముక్తికోసం ఎలుగెత్తిన నాటి తరాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సింది పోయి మనలో కొందరు వారి చిత్తశుద్ధిని ప్రశ్నించడం, వికృత ఉద్దేశాలను నాటి మహనీయులకు ఆపాదించడం విడ్డూరం, దురదృష్టకరం. సర్వసత్తాక ఘనతంత్ర దేశంలో జీవిస్తూ కూడా విదేశీ పెట్టుబడులకు, సామ్రాజ్యవాదులకు దాసోహమంటున్న కొందరు నేటితరం నూడో దేశభక్తులనేమనాలి? నిర్బంధంలో కూడా రాజీపడకుండా గుండె ధైర్యాన్ని ప్రదర్శించిన, జీవితాలను తృణప్రాయంగా త్యాగంచేసిన నాటి స్వాతంత్ర యోధుల నిజాయితీని, నిష్కళంక దేశభక్తిని, ఔన్నత్యాన్ని దురుద్దేశంతో తూలనాడటం ఆకాశం మీద ఉమ్మేయడమే.

మువ్వన్నెల జండావెనుక దాగున్న మన పూర్వుల ఉద్దేశాలను, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, కులమతాలకతీతమైన శాంతి, సహనం, సామరస్యాల ఔన్నత్యాన్ని నిలబెట్టడం, కొనసాగించడంలోనే మన దేశభక్తి దాగున్నదనేది అక్షరసత్యం. ఏడున్నర దశాబ్దాల కిందట ఆ స్ఫూర్తిదాతలు మనకందించిన ఆ జయకేతాన్ని నిజంగా ఎగురేయాల్సింది మనింటి గోడలమీదనో, సందుచివర జండాగద్దెలమీదనో కాదు, మన గుండెల మీద.



59ఎకరాలు.. 166కోట్లు

- అత్యాధునిక సదుపాయాలతో వైద్య కళాశాల నిర్మాణం
- అభివృద్ధే లక్ష్యంగా మంత్రి కేటీఆర్ ముందుకు
- శరవేగంగా కళాశాల నిర్మాణం

నవతెలంగాణ-సిరిసిల్ల రూరల్

రాజన్న సిరిసిల్ల జిల్లాకు వైద్య కళాశాల మంజూరు చేయాలని 4 జులై 2021న సిరిసిల్ల పర్యటనకు ముఖ్యమంత్రి కేసీఆర్ రాగా ఆ వేదికపై మంత్రి కేటీఆర్ కోరగా వెంటనే వైద్య కళాశాలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేక దృష్టి సారించి కళాశాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేయగా పనులు తుదిదశకు చేరుకున్నాయి. ప్రస్తుతం వైద్య కళాశాల అనుబంధంగా ఉన్న రెండు వందల పడకల ఆస్పత్రిని 29ఎకరాల్లో నిర్మాణం చేస్తున్నారు.



తదుపరి 30ఎకరాల్లో వైద్య కళాశాల నిర్మాణాన్ని మొదలుపెట్టారు. రెవెన్యూశాఖ 60ఎకరాల భూమిని ఇవ్వగా రూ.166కోట్లతో ఈ నిర్మాణం మొదలైంది. ఈ సంవత్సరం విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడానికి నిర్మాణ పనులను వేగవంతం చేశారు. వైద్య కళాశాలను రెండవ బైపాస్ రోడ్ లోని అపెరల్ పార్కు సమీపంలో నిర్మాణం చేస్తున్నారు. 200పడకల ఆస్పత్రిని ఐదు అంతస్తుల్లో నిర్మాణం చేస్తున్నారు. వైద్య కళాశాల నిర్మాణం తుది దశకు వచ్చింది. వైద్య కళాశాల నిర్మాణంతో జిల్లా ప్రజలకు విద్యార్థులకు వైద్య సేవలు వైద్య విద్య అందుబాటులోకి రానున్నాయి.

మంత్రి చొరవతో వైద్య కళాశాల

మంత్రి కేటీఆర్ చొరవతో దవాఖానను కళాశాలకు అనుగుణంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఏరియా ఆసుపత్రి 200పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడు చేశారు. ల్యాబ్‌లు, డయాలసిస్, ఎంఆర్ఐ లాంటి అధునాతన పరికరాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు. వచ్చే విద్య సంవత్సరం వైద్య కళాశాల అందుబాటులోకి తెచ్చేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోంటోంది. 100సీట్లతో ఏర్పాటు చేస్తున్న కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ రోడ్డులోనే జేఎన్టీయూ, వైద్య కళాశాలను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో వెనుకబడ్డ కార్మిక క్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం ఎడ్యుకేషన్ కేంద్రంగా అభివృద్ధి పథంలోకి ముందుకు సాగుతోంది. ఉన్నత చదువుల కోసం హైదరాబాదు లాంటి పట్టణాల బాట పట్టిన రాజన్న సిరిసిల్ల జిల్లా యువతకు మంత్రి కేటీఆర్ వైద్య ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకు వస్తున్నారు. అంతేకాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన యువత కూడా సిరిసిల్లలో చదువుకోవడానికి ఈ కళాశాలలు ఎంతగానో ఉపయోగపడుతాయి. ఇప్పటికే రాజన్న సిరిసిల్ల జిల్లాను మంత్రి కేటీఆర్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసినట్లు చెప్పుకోవచ్చు.















'సెస్' సహకారం సూపర్

అన్నదాతల సేవలో డైరెక్టర్ అంజిరెడ్డి



నవతెలంగాణ - ముస్తాబాద్

ముస్తాబాద్ మండలంలో సహకార విద్యుత్ సరఫరా సంఘం(సెస్) సేవలు భేషుగ్గా అందుతున్నాయి. స్వతహాగా రైతు అయిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అన్నదాతలకు కరెంటు పరంగా ఏ లోటూ లేకుండా మనసు పెట్టి మండలంలో సెస్ కార్యకలాపాలలో నిమగ్నమయ్యారు. గృహావసరాలు, వ్యాపార వాణిజ్య కేటగిరీలు సహా ముఖ్యంగా వ్యవసాయం కోసం కరెంటు సంబంధ సౌలభ్యాలు, ఏర్పాట్లను కంటికి రెప్పలా చూసుకుంటున్నారు. తద్వారా రైతాంగం మెప్పు పొందుతున్నారు. మండలంలో మొత్తం సాగు 24వేల హెక్టార్లు ఉండగా, 23వేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.

రైతుల బోరు బావులు 15వేలకు పైమాటే. కర్షక లోకానికి ప్రతినిత్యం అంజిరెడ్డి అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. రైతులతో మమేకమైవారి సాధకబాధకాలు తెలుసుకుంటూ కావాలిసిన స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు వంటివి సమకూర్చుతున్నారు. విద్యుత్ సమస్యలు ఉత్పన్నమైన గ్రామానికి సెస్ యంత్రాంగాన్ని సత్వరం పంపించి వీలైనంత త్వరగా తీర్చుతున్నారని రైతులు ప్రశంసిస్తున్నారు.



జాప్యం లేకుండా కనెక్షన్లు ఇస్తున్నాం..

నూతన ఇళ్ళకు అడిగిన వెంటనే మీటర్లు మంజూరు చేస్తున్నాం. రైస్ మిల్లులు, కోళ్ల ఫారంలాంటి వ్యవసాయ అనుబంధ రంగాలకూ జాప్యం లేకుండా కనెక్షన్లు ఇస్తున్నాం. మొత్తంగా అన్ని సెక్టార్ల సెస్ వినియోగదారులకు మెరుగైన సేవలతో మండల ప్రజల కితాబు సొంతం చేసుకున్నాం.

- సందుపట్ల అంజిరెడ్డి,
సెస్ డైరెక్టర్



















'మల్కపేట'తో మెట్టకు పుష్కలంగా సాగునీరు

- ఏకకాలంలో రెండు పంపుల ట్రయల్ రన్ సక్సెస్‌తో డ్యామ్‌లోకి నీళ్లు..
- వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల రైతులకు లబ్ధి
- 26,150 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సహా కొత్తగా 60వేల ఎకరాలకు సాగునీరు
- ఎత్తిపోతల్లో భాగంగా ఎగువమానేరుకూ గోదావరిజలాలు



నవతెలంగాణ - కోనరావుపేట

కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్‌లోభాగంగా ప్యాకేజీ -9కింద నిర్మించిన మల్కపేట రిజర్వాయర్‌తో చుట్టుపక్కల సుమారు 90వేల ఎకరాల మెట్ట రైతులకు సాగునీరు పుష్కలంగా అందనుంది. ఇప్పటికే రెండు పంపులు నిర్విరామంగా నీటి ఎత్తిపోసే ట్రయల్ రన్ కూడా సక్సెస్‌కావడంతో ఇదివరకే ఉన్న 21వేలా 150 ఎకరాలు స్థిరీకరణకానుండగా.. కొత్తగా 60వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందనుంది. ఈ రిజర్వాయర్ నుంచి నీటిని సింగసముంద్రం ట్యాంక్‌కు, ఎగువమానేరు జలాశయంలోకి కూడా గోదావరి జలాలు చేరనున్నాయి. ఏదేమైనా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని గ్రామాలకు ఈ మల్కపేట రిజర్వాయర్ వరప్రదాయినిగా మారబోతోంది.

మల్కపేటలోకి కాళేశ్వర జలాలు

రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో కాళేశ్వరం ప్యాకేజీ-9లో భాగంగా రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కాగా, రెండు పంపుల ట్రయల్ రన్‌ను ఇప్పటికే వేర్వేరుగా చేపట్టిన విషయం తెలిసిందే. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ఈనెల 12నఉదయం 8:30 గంటలకు ట్రాన్స్ కో పవర్ గ్రిడ్ ప్రత్యేక అనుమతితో 6 గంటల పాటు ట్రయల్ నిర్వహించి గోదావరి జలాలను మల్కపేట రిజర్వాయర్‌లోకి ఎత్తి పోస్తున్నారు. ఒక పంపును (మొదటిది) మాత్రం 72 గంటల పాటు నిరంతరాయంగా నడుపనున్నారు. తద్వారా భవిష్యత్తులో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడనున్నారు. ఆ తర్వాత రెండో పంపును కూడా 72 గంటల పాటు నిరంతరాయంగా నడుపనున్నారు. ఇలా చేసిన తర్వాత పంప్‌హౌస్ సింక్రనైజ్ కానున్నది. ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ ఎన్ వెంకటేశ్వర్లు, ఎత్తిపోతల సలహాదారు పెంటారెడ్డి ఆదేశాలతో ప్యాకేజీ-9 కార్యనిర్వాహక ఇంజినీర్ శ్రీనివాస్‌రెడ్డి ట్రయల్స్ సమన్వయ సక్సెస్ బాధ్యతలు చూస్తున్నారు. ఎంఆర్‌కేఆర్, డబ్ల్యూపీఎల్ ఏజెన్సీల ప్రతినిధులు దగ్గరుండి ట్రయల్ రన్ సజావుగా జరిగేలా మార్గనిర్దేశం చేశారు.

జలాశయం ప్రయోజనాలివే..

మల్కపేట రిజర్వాయర్ నిర్మాణంలో 60 వేల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందడంతోపాటు 26,150 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కానున్నది. మల్కపేట రిజర్వాయర్ నిర్మాణంతో వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాలలోని రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనున్నది. దీంతో బీడు భూములు సస్యశామలం కానున్నాయి. రూ.504 కోట్లతో చేపట్టిన మల్కపేట రిజర్వాయర్‌ను త్వరలోనే సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

మల్కపేట డ్యామ్ స్వరూపమిదే..!

ప్రాజెక్టులో భాగంగా మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి గోదావరి నీటిని 12 కిలోమీటర్ల దూరంలోని మల్కపేట జలాశయానికి తరలించనున్నారు. సిరిసిల్ల మొదటి బైపాస్ రోడ్డు, చంద్రంపేట, రాగుడు, కొలనూరు, మల్కపేట మీదుగా భూగర్భ సొరంగం ద్వారా నీటిని తీసుకెళ్తున్నారు. ఇందుకోసం ఎంఎండీకి 2.5 కిలోమీటర్ల దూరంలోని రామప్పగుట్టలు వద్ద హెడ్ రెగ్యులేటర్‌ను కూడా నిర్మించారు. 3 టీఎంసీల నిల్వ సామర్థ్యం గల మల్కపేట రిజర్వాయర్‌ను ఏడు కొండల మధ్య ఐదు కిలోమీటర్ల మేర అభివద్ధి చేశారు. 130 మీటర్ల లోతు నుంచి 1,100 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసేందుకు పంప్ హౌస్‌లో 30 మెగావాట్ల చొప్పున రెండు మోటార్లు కూడా అమర్చారు. సర్జ్ పూల్ పంప్ హౌస్ ద్వారా నీటిని రిజర్వాయర్‌లోకి పంప్ చేస్తారు. అనంతరం గ్రావిటీ కాలువల ద్వారా గంభీరావుపేట మండలం సింగసముద్రం ట్యాంకు, బత్తలచెరువుకు గోదావరి నీటిని తీసుకెళ్తారు. అనంతరం మరో కాలువ ద్వారా ఎగువ మానేరు జలాశయానికి నీటిని తరలిస్తారు. మోటార్లు ఆపరేట్ చేయడానికి 33/11కేవీ సబ్ స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేశారు.

మలిసంధ్యలో భరోసా..
అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ వృద్ధాశ్రమం





నవతెలంగాణ - తంగళ్లపల్లి

కంటికి రెప్పలా కన్న పిల్లల్ని పెంచి, పెద్దచేసి ప్రయోజకులను చేస్తే చివరకు పిల్లల నిరాధరణకు గురైన వారు కొందరైతే.. జీవితాంతం కష్టపడి కూడబెట్టి కడుపున పుట్టిన వారిని గారభంగా పెంచి పెద్దచేస్తే తమకు డబ్బే కావాలి మీరొద్దు అని బయటకి గెంటేసిన వారు మరికొందరూ. కారణం ఏదైతేనేమి ఇంటి నుంచి బయటకు గెంటి వేయబడి రోడ్డుపై చేరుతున్న వృద్ధుల సంఖ్య క్రమేనా పెరుగుతూ వస్తోంది. ఇలాంటి వృద్ధులకు అండ గా ఉండేందుకు మానవతా దృక్పథంతో ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమాలే బాసటగా నిలుస్తున్నాయి. కానీ ఇప్పుడు నిరాశ్రయులైన వృద్ధులకు ప్రభుత్వం అండగా నిలబడింది. మహిళాభివృద్ధి, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో తొలి ప్రభుత్వ వృద్ధాశ్రమం ఏర్పాటు చేశారు.

వృద్ధులకు అండగా...

మండలంలోని మండెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సుమారు నాలుగు ఎకరాల స్థలంలో ప్రభుత్వ వృద్ధాశ్రమం నిర్మించారు. ఈ భవనంలో కిచెన్, హాల్, డైనింగ్ హాల్, రెండు పడక గదులు, ర్యాంపులు, టాయిలెట్స్, చుట్టూ పచ్చదనం కనిపించేలా వందల సంఖ్యలో మొక్క లు ఏర్పాటు చేశారు.

అన్ని వసతులతో..

ఇన్నాళ్లు ప్రభుత్వం నుంచి వృద్ధాశ్రమం లేక అనేక మంది వృద్ధులు ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన వృద్ధాశ్రమాల్లోనే తలదాచుకుంటున్నారు. కొన్ని చోట్ల అన్ని వసతులు, సౌకర్యాలు ఉన్నప్పటికీ, చాలావరకు వృద్ధాశ్రమాల్లో నిధుల లేమితో సరైన వసతులు కల్పించలేకపోతున్నారు. ప్రభుత్వమే వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడంతో ఇకపై జిల్లాలో నిరాధరణకు గురైన వృద్ధులకు అన్ని వసతులతో కూడిన ఆశ్రయం అందుబాటులోకి వచ్చింది. వృద్ధాశ్రమంలో వృద్ధులకు ప్రతిరోజు పౌష్టికాహారం అందించడం, వ్యాయామం (ఫిజియో థెరపీ) చేయించడం, వైద్యులు అందుబాటులో ఉండడంతో వృద్ధులు ఆరోగ్యకరంగా ఉంటున్నారు.

అడ్మిషన్లు..

వారిలో 13మంది పర్మినెంట్‌గా, ఐదుగురు మహిళలు, 8 మంది పురుషులు ఉన్నారు. ఐదుగురు డేకేర్ ఉండగా వారిలో ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. హెూమ్ కోఆర్డినేటర్ ఎం.మమత ఆధ్వర్యంలో 12మంది సిబ్బంది వారిని కంటికి రెప్పలా కాపాడుతున్నారు. ఈ వృద్ధాశ్రమంలో అడ్మిషన్లు ప్రారంభం అయినట్లు జిల్లా ఉన్నతాధికారికి తెలిపారు.

వృద్ధులను గౌరవించాలి : పడిగెల మానస, ఎంపీపీ, తంగళ్లపల్లి

నేటి తరానికి, రేపటి తరానికి మార్గదర్శకులు వృద్ధులే. వారిని మలి సంధ్యలో ఇంటి నుంచి గెంటేయడం హేయమైన చర్య, వారి బా గోగులు చూసుకోవడం వారిని గౌరవించడం. సమాజం యొక్క బాధ్యత. ప్రభుత్వం ముందుకు వచ్చి వృద్ధాశ్రమాలు నెలకొల్పడం గొప్పవిషయం.

ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషం : పుర్మాని మంజుల, జెడ్పీటీసీ, తంగళ్లపల్లి

మండెపల్లిలో వృద్ధాశ్రమం ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషకరం. మేము కూడా తరుచూ వృద్ధాశ్రమానికి వెళ్లి పిల్లల నిరాధరణకు గురైన వృద్ధులకు సేవ చేసుకునే భాగ్యం కలుగుతుంది. వారికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం.



పేదల సొంతింటి కల సాకారం..

- 1320డబుల్ బెడ్రూంలు పేదలకు పంపిణీ
- రాష్ట్రంలోనే మొదటిదైన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు...

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్ల కాలంలో సిరిసిల్ల ప్రాంతం అభివృద్ధి పథం దూసుకెళుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాగా ఏర్పడిన తరువాత పాలన ప్రజలకు మరింత చేరువైంది. మంత్రి కేటీఆర్ చొరవతో జిల్లా రూపురేఖలు మారాయి. ఆకలి చావులు, ఆత్మహత్యలు, గల్ఫ్ గాయాలతో విలవిలలాడిన ఈ ప్రాంతంలో నేడు ప్రగతిపరవళ్లు తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో దాదాపు వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేశారు.ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్, కలెక్టరేట్ కార్యాలయం, నర్సింగ్ కళాశాల,1320 డబుల్ బెడ్ రూం లు నిర్మించారు.వాటన్నింటినీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు.రాష్ట్రంలోనే సిరిసిల్ల జిల్లా అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు స్థానిక ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కృషి చేశారు. వందల కోట్ల రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలోని అగ్రగామిగా నిలిపేందుకు మంత్రి కేటీఆర్ వేల కోట్ల రూపాయలను అభివృద్ధి కోసం వెచ్చించారు. సిరిసిల్ల జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు మంత్రి కేటీఆర్ తనదైన ముద్ర వేశారు.


ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్

రాష్ట్రంలోనే మొదటిదైన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్...

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ మొట్టమొదటి సారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటు చేశారు. మండలంలోని మండేపల్లిలో 20ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వం రూ.21.48 కోట్లతో నిర్మించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్యంతో ఐడిటిఆర్ కు 2016లో శంకుస్థాపన జరిగింది. సంవత్సరంలోగా పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి వచ్చింది. త్రీడీ డిజిటలతో తరగతి గదులు, ఐదు రకాల వాహనాలు, వాటి విడిభాగాలను విభాగాల వారీగా గదుల్లో ఏర్పాటు చేసి విద్యార్థుల కు శిక్షణ ఇస్తున్నారు.కిలో మీటర్ల పరిధిలో 4.6 వరుస రహదారులు శిక్షణలో ఉపయోగపడే వివిధ రకాల ఆకారాల్లో నిర్మాణం పూర్తి చేసి. వాహనాలతో ర్యాంప్ పైన విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నారు. తరగతుల్లోని పాఠ్యాంశాల రూపకల్పన నిర్వహణ అశోక్ లేలాండ్ సంస్థకు అప్పగించారు. ఇక్కడ 180 మంది విద్యార్థులకు వసతితో కూడిన శిక్షణ తీసుకునే సదుపాయం ఏర్పాటు చేశారు. ఏడాదిలో సగటున నాలుగు వేల మంది శిక్షణ " పొందే అవకాశం ఉంది. అవుట్ హెల్మెన్ అభ్యర్థులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఎంపిక చేస్తున్నారు. దీనికి చైర్మెన్ గా.కలెక్టర్ వ్యవహరించనున్నారు.


డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

పేదల సొంతింటి కల... సాకారం...

తంగళ్లపల్లి మండలం మండేపల్లిలో 26ఎకరాల విస్తీర్ణంలో రూ.86కోట్లతో 110 బ్లాకులుగా ఏర్పాటు చేశారు. ఒక్కో బ్లాకును జీ ప్లస్ టు గా ఏర్పాటు చేసి అందులో 12 ఇళ్ళను నిర్మించారు. 2017లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ భూమి పూజ చేశారు. 2019లోనే ఈ డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం. పూర్తయింది. ఒక్కొక్క ఇంటికి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. మంచినీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం,విద్యార్థులు,పిల్లలు ఆడుకోవడానికి రెండు పార్కులు ఏర్పాటు చేశారు. మౌలిక వసతుల కోసం రూ.6.05 కోట్లు.వెచ్చించారు. గృహ సముదాయానికి చుట్టూ ప్రహారీ గోడ,ముఖద్వారం గేటు, రహదారికి డివైడర్, ఫుట్పాత్ నిర్మాణానికి ప్రత్యేకంగా రూ.8.12 కోట్లతో ఏర్పాటు చేశారు.ఇక్కడివారు గ్రేటర్ సిటీలో నివసిస్తున్న విధంగా ఆహ్లాదాన్ని పొందే విధంగా రూపొందించారు. పారిశుధ్యం మౌలిక వసతులతో పాటు ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు నిరంతరం విద్యుత్ సదుపాయం కల్పించారు. ప్రతి ఇంటికి విద్యుత్ తీగలు వేలాడదీయకుండా ప్రధాన స్తంభం నుండి భూగర్భం ద్వారనే విద్యుత్ తీగలను నేరుగా బ్లాకులకు.అమర్చారు. రూ. 30 లక్షలతో పిల్లలు పెద్దలకు ఆహ్లాదాన్ని పంచేలా ఆట వస్తువులతో పాటు రెండు వేర్వేరు ఉద్యానవనాలను ఏర్పాటు చేయడమే కాకుండా మూడు. ఓపెన్ జిమ్ములు కూడా ఏర్పాటు చేశారు.

వారం రోజుల్లో రోడ్డు నిర్మాణం..

తంగళ్లపల్లి మండలంలోని మండపల్లిలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్రూం ఇల్లు, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కోసం అధికారులు వారం రోజుల్లో 2.5 కిలోమీటర్ల రోడ్డు మార్గాన్ని త్వరితగతిన పూర్తి చేశారు. ఈ రోడ్డు పనులు వారం రోజులుగా అధికారులు రోజు 20 గంటలు పనిచేస్తూ పూర్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ..

- మనఊరు-మనబడిలో మారుతున్న పాఠశాలల రూపురేఖలు..
- దశలవారీగా మౌలిక వసతుల రూపకల్పన
- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మనఊరు-మనబడి కార్యక్రమమంలో ఆధునీకరణ పనులతో ప్రభుత్వ పాఠశాలల దశ దిశ మారనుంది. కేసీఆర్ ప్రభుత్వం ఓమంచి కార్యక్రమం తీసుకుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల్లో చేపట్టేందుకు అధునాతన పనులు నిధులు దశలవారీగా ప్రభుత్వం కేటాయిస్తుంది. మండలంలోని 15 పాఠశాలలకు మొదటి విడతలో ప్రాధాన్యం కల్పించారు. అందులో బద్దెనపల్లిలోని ఆర్టిజన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తో పాటు దేశాయిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశారు. గ్రామాల్లోని పాఠశాలలకు మొదటి విడత నిధులు మంజూరు చేయగా వాటి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. బద్దెనపల్లి ఆర్టిజన్ కాలనీ పాఠశాలకు రూ.13లక్షలు మంజూరు కాగా అందులో రూ.3.40లక్షలతో కిచెన్ షెడ్, రూ.4లక్షలతో ప్రహరీ నిర్మాణం, రూ.3.10లక్షల ఈజీఎస్ నిధులతో అధునాతనమైన మరుగుదొడ్లు నిర్మించారు. రూ.2.99లక్షలతో విద్యుత్ సౌకర్యం, తాగునీరు, 5వేల లీటర్ల నీటి ట్యాంకు, తరగతి గదుల్లో ప్యాన్లు,ట్యూబ్ లైట్లు, డెస్క్ తో పాటు ఇతర సౌకర్యాలు కల్పించారు. న్యాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు





కొడుకు సాకేతిరావు సహకారంతో పాఠశాలకు రంగులు, గోడలపై అందమైన చిత్రాలు వేయించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండలంలో ఎంపిక చేసిన పాఠశాలలకు కావలసిన పనులను బట్టి నిధులు కేటాయిస్తున్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ, కిచెన్ షెడ్, మరుగుదొడ్లు అవసరం ఉన్న పాఠశాలకు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు కేటాయించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులతో పాటు విద్యుత్ సౌకర్యం, డెస్కులు,బల్లాలు, త్రాగునీరు తదితర వాటికి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ ఎం సి చైర్మన్ జాయింట్ ఖాతా అకౌంట్ లోకి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. అన్ని పాఠశాలలకు ప్రధానద్వారం (గేటు) ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం,చిన్న పెద్ద రిపేర్లు చేయించడంతోపాటు భవనాలకు కలర్ వేయించి అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎస్ఎంసి చైర్మెన్లు ప్రత్యేక శ్రద్ధ వహించి అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తూ పనులు నాణ్యమైన పనులు చేయించడంలో నిమగ్నమయ్యారు.

విద్యార్థులకు చూడ ముచ్చటగా పాఠశాల ఆవరణలుఅహ్లాదకరంగా మారాయి. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్నచోట ఉపాధ్యాయులు అవసరం ఎంతైనా ఉంది. అందుకోసం విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో, విద్యా కమిటీ చైర్మన్ సహకారంతో ఆయా ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం విద్యాబోధనలను అందిస్తున్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను కూడా ప్రారంభించింది. కేవలం పేద విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలలకు వెళ్తారనే అపోహను కొట్టివేసి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. అతి త్వరలోనే ఆయా పాఠశాలల్లోని పనులు పూర్తి కాగానే పాఠశాలలు ప్రారంభం చేయనున్నట్లు ప్రజా ప్రతినిధులు అధికారులు వివరించారు.

అన్ని హంగులతో.. విద్యార్థులకు మౌలిక వసతులతో ప్రారంభం

బద్దేనపల్లి ఆర్టిజన్ కాలనీలో ఉన్న ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలను మొదటి విడుతలో పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి అన్ని హంగులు, ఆర్భాటాలతో విద్యార్థులకు మౌలిక వసతులతో పాటు కావలసిన సదుపాయాలను కూడా ఏర్పాటు చేశారు. త్రాగునీటి సౌకర్యం,విద్యుత్ సౌకర్యం, తరగతి గదిలో విద్యార్థులకు కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయడమే కాకుండా అధునాతనమైన మరుగుదొడ్లు, ప్రత్యేకమైన వంటగది ఏర్పాటు చేశారు. చుట్టూ ప్రహరీ గోడల నిర్మించి మంచి మంచి అందమైన రంగులతో గోడలపై తరగతి గదులపై బొమ్మలను అక్షరాలను ఏర్పాటు చేశారు. రంగులతో ప్రభుత్వ పాఠశాలను అందంగా తీర్చిదిద్దారు. కొద్ది రోజుల క్రితమే ఈ ప్రభుత్వ పాఠశాలను మన ఊరు మనబడి కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ ,జడ్పిటిసి చేతుల మీదుగా ప్రారంభించారు.



నవతెలంగాణ 1
కరీంనగర్
మంగళవారం 15 ఆగస్టు 2023

వేతనాలు పెంచాలని కలెక్టర్‌కు వినతి


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నవతెలంగాణ-కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్ సిబ్బందికి జీఓ 60 ప్రకారం వేతనాలు పెంచాలని జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకవెళతానని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ..హాస్టల్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు వేతనాలు పెంచి నిర్దిష్ట డ్యూటీ చార్ట్ అమలు చేయాలన్నారు. వీరితో పాటు అదనపు సిబ్బందిని నియమించడం వల్ల ఉపయోగం ఉంటుందన్నారు. మోడల్ స్కూల్ తరహాలోనే జీఓ 60 ప్రకారం కేర్ టేకర్‌కి రూ.22,750లు, ఏఎన్ఎంకి రూ.19,500లు, వాచ్‌మెన్, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, స్కావెంజీర్‌కి రూ.15600లు వేతనాలు పెంచాలన్నారు. హాస్టల్ స్కావెంజర్లకి జీఓ ప్రకారం వేతనాలు నిర్ణయించాలని ఆగస్టు 16 నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు కృష్ణవేణి, సునీత, అంజలి, మానస తదితరులు పాల్గొన్నారు.

'గహలక్ష్మి' దరఖాస్తుల పరిశీలన ప్రారంభం


మాట్లాడుతున్న తహసీల్దార్

నవతెలంగాణ - ఇల్లందకుంట
మండలంలో ఇప్పటివరకు వచ్చిన గృహలక్ష్మి స్కీం దరఖాస్తుల పరిశీలన ప్రారంభించామని ఇల్లందకుంట తహశీల్దార్ గంట్ల రమేష్ బాబు తెలిపారు. స్థానిక మండలాధికారులతో సోమవారం సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడారు. మండలంలో 3014 గహలక్ష్మి దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిశీలన చేసేందుకు 17 బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలని, ఈ నెల 18 లోపు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఇల్లందకుంట ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి రజిత, ఏఈఓ దివ్య, పంచాయతీరాజ్ శాఖ ఏఈఓ రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఎగురవేయడం దేశభక్తికి నిదర్శనం

రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్



నవతెలంగాణ - హుజురాబాద్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ జాతీయ పతాకాన్ని ఎగురవేయడం దేశభక్తికి నిదర్శనమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు సోమవారం హుజురాబాద్ పట్టణంలోని 28వ వార్డులో ఆజాదీ కా అమత్ మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఉచితంగా జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. ఆయన వెంట ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమాజ శాస్త్ర విభాగంలో తొలి డాక్టరేట్



నవతెలంగాణ - కరీంనగర్ : శాతవాహన యూనివర్సిటీలోని సమాజ శాస్త్ర విభాగంలో డాక్టరేట్ సాధించిన తొలి వ్యక్తిగా బండి ఆదినారాయణ నిలిచారు. సోషియో ఎకనామిక్ ఇంపాక్ట్ స్టడీ ఆన్ హెల్త్ స్కీమ్స్ ఆఫ్ స్టేట్ అండ్ సెంట్రల్ గవర్నమెంట్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు ఓల్డ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై డాక్టర్ వన్నాల రమేష్ పర్యవేక్షణలో పరిశోధన చేసి సమర్పించిన గ్రంథానికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించిందని కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్స్ డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన ఆదినారాయణను యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ అభినందించారు.

చీఫ్ ఇంజినీర్‌ను కలిసి ఆర్అండ్‌బీ ఉద్యోగులు

నవతెలంంగాణ-కరీంనగర్ : స్థానిక కరీంనగర్ జిల్లాకు డిపార్ట్‌మెంటల్ తనిఖీ కోసం కోసం విచ్చేసిన చీఫ్ ఇంజినీర్ పింగళి సతీష్‌ని ఆర్ అండ్ బీ ఉద్యోగులు సోమవారం కలిశారు. రోడ్లు భవనాల శాఖలోని ప్రమోషన్లకు సంబంధించి గెజిటెడ్ పోస్ట్ ఎన్‌టీపీఏ, ఉద్యోగాల జీతాలకు సంబంధించిన సమస్యలను వారికి విన్నవించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్ స్పందిస్తూ ప్రతి సమస్యనూ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మారోజు రఘు, కార్యదర్శి బి.శ్రీనివాస్, టీఎన్జీవోల సంఘం రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు బి.దేవేందర్ రెడ్డి, ఎస్.కరుణాకర్, అరిగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

16 నుండి 2వ ఏఎన్ఎంల నిరవధిక సమ్మె


పట్టణ సీఐ రమేష్‌కు వినతిపత్రం ఇస్తున్న రెండవ ఏఎన్ఎంలు

నవతెలంగాణ - జమ్మికుంట : ఈ నెల 16 నుండి 2వ ఏఎన్ఎంలు నిరవధిక సమ్మె చేస్తున్నట్లు 2 వ ఏఎన్ఎంల సంఘం ప్రతినిధులు సాజిదా పర్వీన్, శ్యామలలు తెలిపారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ అవరణలో సాజిదా పర్వీన్, శ్యామలలు మాట్లాడుతూ తమ సంఘం రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఈ నెల 16 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. తహశీల్దార్, ఎంపీడీఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, పట్టణ సీఐలకు సమాచార నిమిత్తం వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

సీన్ రివర్స్.. ఒక్కటైనా గెలిచే పరిస్థితి లేదు

కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-కరీంనగర్ : ఉమ్మడి జిల్లాలో 13 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని విర్రవీగుతున్న గంగుల కమలాకర్‌కు సీన్ రివర్స్ కాబోతుందని, ఒక్కటైనా గెలిచే పరిస్థితి లేదని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.132 కోట్లతో నగరంలో మట్టి రోడ్లు లేకుండా చేస్తున్నామని, అందులో ఇంకా రూ.25 కోట్లు మిగులుతున్నాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నగరంలో మట్టి రోడ్లు లేకుండా చేయాలంటే రూ.1032 కోట్లు ఖర్చు చేసినా ఇంకా మట్టి రోడ్లు, డ్రయినేజీలు మిగిలి ఉంటాయని అన్నారు. విలీన గ్రామాలు, శివారు కాలనీల్లో ఎంతో చేయాల్సింది ఉందని అన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

నవతెలంగాణ - కరీంనగర్ : జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం చెల్లించకుండా ప్రభుత్వం శ్రమ దోపిడీకి పాల్పడుతుందని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. 34రోజులుగా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేస్తున్న రిలే దీక్షా శిబిరానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేవలం రూ.5200ల వేతనంతో పూర్తి స్థాయి పని గంటలు పని చేయించుకోవడం శ్రమ దోపిడీయేనని, ఆ వేతనం కుటుంబ పోషణకు ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి స్వీపర్ల ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేసి, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

రసమయి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ - గన్నేరువరం : మానకొండూర్ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌కు హ్యాట్రిక్ విజయాన్ని సాధించిపెట్టాలని, అందుకు పార్టీ శ్రేణుల్లో ప్రజల్లో క్షేత్రస్థాయిలో తిరగాలని జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు గంప వెంకన్న ఆధ్వర్యంలో మండలంలోని మాదాపూర్, కాసింపేట గ్రామాల పార్టీ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న అభివద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి గడపగడపకూ వివరించాలన్నారు. గ్రామాల్లో ఇన్‌చార్జులే రసమయి గెలుపు కోసం కీలక పాత్ర పోషించాలని అన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ న్యాత స్వప్న సుధాకర్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ బద్దం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గుడెల్లి ఆంజనేయులు, ఎంపీటీసీ ఎలేటి స్వప్న చంద్రారెడ్డి, చింతల రవి, గ్రామ శాఖ అధ్యక్షులు కర్నె చంద్రయ్య, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కేబుల్ బ్రిడ్జిపై వీకెండ్ మస్తీ విజయవంతం చేయాలి

మంత్రి గంగుల కమలాకర్

ఏర్పాట్లు పరిశీలన

అధికారులతో సమీక్ష..


కేబుల్ బ్రిడ్జి వద్ద ఏర్పాట్లు పరిశీలించి సూచనలిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ - కరీంనగర్
ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సాయంత్రం కేబుల్ బ్రిడ్జిపై ప్రారంభించనున్న వీకెండ్ మస్తీ సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కేబుల్ బ్రిడ్జి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మేయర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఈవెంట్ మ్యానేజ్‌మెంట్లు, ఇతర అధికారులతో కలిసి కేబుల్ బ్రిడ్జిపై నిర్వహించనున్న వీకెండ్ మస్తి కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేబుల్ బ్రిడ్జిపై ప్రతి శని, ఆదివారాల్లో నిర్వహించనున్న వీకెండ్ మస్తి కార్యక్రమాన్ని, స్వాతంత్ర్య దినోత్సవం సాయంత్రం నుంచి ప్రారంభించనున్న తరుణంలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కేబుల్ బ్రిడ్జి ప్రారంభోత్సవం నిర్వహించిన కార్యక్రమాలను మరిపించేలా ప్రజలకు ఆనందంతో పాటు ఉత్సాహన్ని కలిగించేలా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఫుడ్ స్టాల్స్, ఇతర ఏర్పాట్లు జరగాలని సూచించారు. అలాగే పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని, స్టాళ్లను ఏర్పాటు చేసిన చోట, ఇతర ప్రాంతాలలో చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలన్నారు. ఫుడ్ స్టాళ్లు కచ్చితమైన నాణ్యమైన ఆహారాన్ని అందించేలా చూడాలని, స్టాళ్ల ఏర్పాటుకు ఎలాంటి ఫీజు వసూలు చేయరాదని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మేయర్ వై.సునీల్‌రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మెన్ జీవి.రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కరీంనగర్ ఆర్డీఓ మహేష్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, ఈఈ ఇరిగేషన్ సాంబశివరావు, చల్ల హరిశంకర్, ఆకుల ప్రకాష్, మున్సిపల్ ఎస్ఈ, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే కేసీఆర్ కిట్టు డబ్బులు ఇవ్వండి

డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి


వినతిపత్రం ఇస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-కరీంనగర్
గర్భిణులకు, బాలింతలకు కేసీఆర్ కిట్టు డబ్బులు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వెంటనే పెండింగ్ డబ్బులు చెల్లించాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.తిరుపతి డిమాండ్ చేశారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.నరేష్ పటేల్, జి.తిరుపతి, ఉపాధ్యక్షులు జి.లక్ష్మి, గిరిజన సంఘం నగర ప్రధాన కార్యదర్శి జి.రవీందర్ నాయక్ లతో కలిసి కలెక్టర్ గోపికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..2021 నుంచి ఇప్పటి వరకు బాలింతలు 16,442 మందికి ఇంకా ఇవ్వాల్సింది ఉందని, ప్రస్తుతం గర్భిణులు 38,226 మందికి చెల్లించాలని అన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు పలకలు, పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ - హుజురాబాద్ : హుజురాబాద్ పట్టణంలోని గ్యాస్ గోదాం ఏరియాలో గల అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు సోమవారం కల్కి భగవాన్ సేవాసమితి సభ్యులు పుస్తకాలు, పలకలు పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, కల్కి భగవాన్ సేవా సమితి కమిటీ సభ్యులు కిషన్‌రెడ్డి, అంగయ్య, కొమురయ్య తిరుపతిరెడ్డి లక్ష్మి కళావతి, తదితరులు పాల్గొన్నారు.

మతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-వీణవంక : మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గట్టు సమ్మయ్య, తాళ్లపల్లి కాంతమ్మలు ఇటీవల మతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు వొడితల విప్లవ్ సోమవారం మతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి మతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రెడ్డిపల్లి సర్పంచ్ పోతుల నర్సయ్య, వార్డు సభ్యుడు చింతల రాజయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇట్టవేన రాజయ్య, బీఆర్ఎస్ నాయకుడు పోతుల సురేష్, గ్రామస్తులు కటుకోజుల సంపత్ కుమార్, కొమిరె రాజు తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం విలాసాగర్ అధ్యక్షునిగా శ్రీకాంత్

నవతెలంగాణ - జమ్మికుంట : మండలంలోని విలాసాగర్ గ్రామ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా రాచపెల్లి శ్రీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు రత్నం మహేష్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాచపెల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా రాచపెల్లి సుమన్, రాచపెల్లి చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా రాచపెల్లి రాజా శేఖర్, సంయుక్త కార్యదర్శిగా గణేష్, కుమార్, రజినీకాంత్, కోశాధికారిగా సమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా కుమారస్వామి, రాజయ్య, ఎల్లయ్య కార్యవర్గ సభ్యులుగా సందగల్ల రవి, సంపత్, రాజ్ కుమార్, అంకూస్, సంతులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తుల పాండు, రాష్ట్ర ప్రచార కార్యదర్శిమైస సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపెల్లి వంశీ పాల్గొన్నారు.

కేడీసీసీ బ్యాంకు మేనేజర్ దేవరాజ్‌కు సన్మానం

నవతెలంగాణ - గన్నేరువరం : మండలంలోని కేడీసీసీ బ్యాంకు మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన జి.దేవరాజ్‌ను మండల డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు బోడ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. శాలువా కప్పి సత్కరించారు. ఉమ్మడి బెజ్జంకి మండల కేడిసిసి బ్యాంకు మేనేజర్‌గా విధులు నిర్వర్తించి గన్నేరువరం బ్రాంచికి వచ్చారని అన్నారు.యాల రామ్‌రెడ్డి ఉన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ - కరీంనగర్ : గ్రూప్-2 పరీక్షలను రీ షెడ్యూల్ చేస్తూ తేదీలను టీఎస్పీఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రూప్-2కి సన్నద్ధమవుతున్న విద్యార్థులందరూ 'థాంక్యూ సీఎం కేసీఆర్' అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. పటాసులను కాలుస్తూ ప్రభుత్వానికి, సీఎం కటౌట్‌కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ - కరీంనగర్ : బీఆర్ఎస్ యువజన విభాగం కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన నగరానికి చెందిన నేతికుంట హరీష్‌ను బీసీ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని శాలువా, పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషి లక్ష్మి, ఇమ్మడోజు స్వరూప, ఇమ్మడోజు జయశ్రీ, ఇమ్మడోజు రజిత, రావత్తుల శారద, జింక ప్రతిభ, బొల్లోజు అవంతి తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫొటో మేళా

నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ జోనల్ ఆఫీస్ ఇండియన్ బ్యాంకు ఆధ్వర్యంలో స్థానిక విద్యానగర్ శాఖలో కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి 1947 విభజన కారణంగా ఉత్పన్నమైన భయాందోళనల జ్ఞాపకార్థం ఫొటో మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడారు. ఇండియన్ బ్యాంకు 117వ స్థాపక దినోత్సవ సందర్భంగా హరితహారం, వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేపట్టినట్టు తెలిపారు. అలాగే ఇండియన్ బ్యాంకు అందిస్తున్న సేవలు, గృహ, వాహన రుణాల ప్రాసెసింగ్ చార్జీలు రద్దు గురించి వివరించారు. చేనేత, జౌళి విభాగం ఉప సంచాలకుడు సంపత్ మాట్లాడుతూ.. కలిసి కట్టుగా అభివృద్ధి కోసం పాటుపడితేనే దేశం ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమానికి కోరా హై స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్‌రెడ్డిని విద్యార్థులతో పాటు విచ్చేసారు. విద్యానగర్ శాఖాధికారి శివరామ్ పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్‌ల వినియోగంపై ఓటర్లకు అవగాహన

నవతెలంగాణ - మానకొండూర్ : మానకొండూర్ మండలంలోని ఉటూర్, వన్నారం గ్రామాలలోని ఓటర్లకు సోమవారం ఈవిఎం, వివిప్యాట్ ల వినియోగంపై స్థానిక ఎన్నికల నోడల్ అధికారులు అవగాహన నిర్వహించారు. ఓటింగ్ ప్రక్రియ, ఓటును ఎలా వినియోగించాలనే అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఉటూర్ సర్పంచ్ ఎలగందుల సుదర్శన్, ఎన్నికల నోడల్ అధికారులు యూనిస్ పాషా, వీరన్న, బిల్వోలు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగించుకోవాలి

నవతెలంగాణ - తిమ్మాపూర్ : ముఖ్యమంత్రి సహాయ నిధిని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి కోరారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గడ్డి రాజు కు మంజూరైన రూ.60 వేల చెక్కును సోమవారం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ దుంద్ర నీలమ్మ రాజయ్య యాదవ్, వార్డు సభ్యులు రామంచ రాంరెడ్డి, ఎడ్ల బుచ్చిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు మాతంగి అంజయ్య,యువజన విభాగం మండల అధ్యక్షులు మాదన రాజేందర్ పాల్గొన్నారు.

ఇంటింటికీ జెండాలు పంచిన మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ - కొత్తపల్లి : నేడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా(ప్రతి ఇంటికి మూడు రంగుల జెండా) అన్న నినాదంతో పట్టణంలో ప్రతి ఇంటికీ జాతీయ జెండాలను మున్సిపల్ చైర్మెన్ రుద్ర రాజు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మమత, రుద్ర రాధా,సాయిరాం, రుద్ర రాజేందర్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

బేడ బుడగ జంగాల హక్కుల దండు నియోజకవర్గ అధ్యక్షులుగా టేకు అనిల్



నవతెలంగాణ - గన్నేరువరం : మండల కేంద్రంలోని బేడ బుడగ జంగాల కాలనీకి చెందిన టేకు అనిల్ ను తెలంగాణ ఎస్సీ బేడ బుడగ జంగాల హక్కుల దండు నియోజకవర్గ అధ్యక్షులుగా నియమిస్తూ ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చింతల రాజలింగం సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ బేడ బుడగ జంగాల సమస్యలను పరిష్కరించడంలో ముందంజలో ఉండాలని కోరారు. టేకు అనిల్ నియామకం పట్ల బేడ బుడగ జంగాల కాలనీలో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

పంచాయతీ అవసరాలకు ట్రాక్టర్ కొనుగోలు



నవతెలంగాణ - రామడుగు : మండలంలోని గోపాల్‌రావుపేట పంచాయతీ ప్రజల అవసరాల కోసం ట్రాక్టర్ కొనుగోలు చేసినట్లు ఉపసర్పంచ్ ఎడవెల్లి మధుసుధన్ రెడ్డి తెలిపారు. గ్రామంలోని వెంకటేశ్వర ఆలయంలో సోమవారం పూజలు చేసి ట్రాక్టర్‌ను ప్రారంభించారు. మేజర్ గ్రామపంచాయతీ గోపాల్‌రావుపేటలో ప్రజల అవసరాలు సహా ఇతర అవసరాలకు ఈ ట్రాక్టర్‌ను వినియోగిస్తామని తెలిపారు.

కలెక్టర్‌కు భూనిర్వాసితుల వినతి



నవతెలంగాణ-మానకొండూర్
జగిత్యాల నుంచి వరంగల్ వరకు చేపడుతున్న ఎన్ హెచ్ 563 నాలుగు వరుసల రహదారిలో భాగంగా మండలంలోని గట్టుదుద్దేనపల్లి గ్రామంలో భూములు కోల్పోతున్న భాదితులు సోమవారం సర్పంచ్ దేవ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో తమకు న్యాయం చేయాలంటూకరీంనగర్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. స్పందించిన కలెక్టర్ వారికి న్యాయం జరిగేలా కషి చేస్తానని హామీ ఇచ్చారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, డాక్టర్ తేజస్విని



నవతెలంగాణ - జమ్మికుంట : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, డాక్టర్ తేజస్విని సూచించారు. మండలంలోని మడిపల్లి గ్రామంలో హన్మకొండ లక్ష్మి నరసింహ హాస్పిటల్ వైద్యులతో కలిసి బాలవికాస ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ఆస్పత్రి వైద్యులు 169 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజస్విని, నిక్కత్ మాట్లాడుతూ వానాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున, ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో నీటి నిల్వ లేకుండా చూసుకుని తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వైద్య శిబిరంలో మడిపల్లి సర్పంచ్ మూగల పరుశరాములు, హన్మకొండ లక్ష్మీనరసింహ ఆసుపత్రి పీఆర్వోలు సుభాష్, శ్రీకాంత్, కోఆర్డినేటర్లు సంధ్య, సరోజన, సుమలత, గ్రామస్తులు పాల్గొన్నారు.

తడులు తక్కువ.. దిగుబడి ఎక్కువ..

నవతెలంగాణ - గన్నేరువరం : పద్మపాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే తడిపొడి విధానం లో 'తడులు తక్కువ.. దిగుబడి ఎక్కువ' సాధించవచ్చని క్లస్టర్ కోఆర్డినేటర్ కొండల్ రెడ్డి తెలిపారు. గన్నేరువరం రెవెన్యూ పరిధిలోని రైతులకు తడి, పొడి విధానం పై పద్మపాణి స్వచ్ఛంద సంస్థ మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ ఓరుగంటి సంపత్ ఆధ్వర్యంలో సోమవారం సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ వరి సాగులో తడి, పొడి విధానం వల్ల నీటి వినియోగం తక్కువ, కరెంటు పొదుపు తో పాటు అధిక దిగుబడి పొందవచ్చని అన్నారు. ఈ విధానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వానాకాలం, ఎండాకాలంలో ఈ పద్ధతి పాటించిన రైతులకు పద్మపాణి స్వచ్ఛంద సంస్థ తరపున ప్రోత్సాహకంగా రెండు పంటలకుగాను ఎకరాకు రూ.800 చొప్పున ఇవ్వనున్నట్టు తెలిపారు. సదస్సులో సర్పంచ్ పుల్లల లక్ష్మి-లక్ష్మణ్, ఆదర్శ రైతు బొడ్డు బాలయ్య, జువ్వాడి మాధవరావు, తాటి కంటి రాజయ్య, జీల ఎల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

'ప్రజావాణి'కి 227 ఫిర్యాదులు

నవతెలంగాణ - కరీంనగర్ : జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 227 దరఖాస్తులను స్వీకరించినట్టు కరీంనగర్ జిల్లా కలెక్టర్ బి.గోపి తెలిపారు. అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించినవి 26, కరీంనగర్, తహసీల్దార్ కరీంనగర్ రూరల్ 25, జిల్లా పంచాయతీ కార్యాలయం 16, తహసీల్దార్ మానకొండూర్ కార్యాలయానికి 15, శంకరపట్నం తహసీల్దార్ కార్యాలయానికి 14 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 131 ఫిర్యాదులను స్వీకరించినట్టు చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తహశీల్దార్లకు సన్మానం

నవతెలంగాణ-కరీంనగర్ : స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో డిప్యూటీ తహశీల్దార్లుగా పని చేస్తున్న 12 మందికి తహశీల్దార్లుగా ప్రమోషన్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్లుగా ఉద్యోగోన్నతి పొందిన శ్రవణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ రావు, హరి కిరణ్, రవికుమార్, రమేష్, చంద్రశేఖర్ లను సన్మానించారు. అలాగే కలెక్టర్ ఆఫీసులో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పదవీ బాధ్యతలు పొందిన గడ్డం సుధాకర్‌ని సత్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, అసోసియేట్ అధ్యక్షులు రాగి శ్రీనివాస్, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, అర్బన్ అధ్యక్షులు సర్దార్ హర్మిందర్ సింగ్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు పాల్గొన్నారు.

కరాటే పోటీలలో పారడైజ్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - కొత్తపల్లి : హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన 'ఓపెన్ హైదరబాద్ కరాటే ఛాంపియన్ షిప్ 2023' పోటీల్లో కొత్తపల్లి మండలంలోనిపారడైజ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించినట్లు ఆ విద్యాసంస్థ చైర్మెన్ డాక్టర్ ఫాతిమారెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి సిహెచ్. పునీత్ చంద్ర, 6వతరగతికి చెందిన ఏ. కషిత్, 3వ తరగతి విద్యార్థి ఎ.రిషితేజ గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించినట్లు చెప్పారు. పాఠశాలలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ టి.వసంత, వైస్ ప్రిన్సిపాల్ ఎ.మధు, ఏవో కె.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిస్వార్థ నాయకులనే సమాజం గుర్తిస్తుంది



నవతెలంగాణ - తిమ్మాపూర్ : ప్రజల సంక్షేమం కోసం నిస్వార్థంగా పనిచేసే రాజకీయ నాయకులనే సమాజం గుర్తిస్తుందని జాతీయ కిసాన్ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది పొల్సాని సుగుణాకర్‌రావు, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, తిమ్మాపూర్ మండలం మక్తపెల్లి కి చెందిన తమ్మిశెట్టి మల్లయ్య ఈ నెల 9న మృతిచెందారు. మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంస్మరణ సంతాప సభ ఏర్పాటు చేశారు. మల్లయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కళ్లెం వాసుదేవారెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, అధికార ప్రతినిధులు జానపట్ల స్వామి, బొంతల కళ్యాణ్ చంద్ర,రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,సొల్లు అజయ్ వర్మ, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి బాల్ రెడ్డి, మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి,గన్నేరువరం అధ్యక్షులు నగునూరి శంకర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చొప్పదండి తహశీల్దార్ నరేందర్‌కు సన్మానం



నవతెలంగాణ - చొప్పదండి : చొప్పదండి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జక్కని నరేందర్‌ను సోమవారం చొప్పదండి మండలంలోని పద్మశాలీ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చొప్పదండి పద్మశాలి సంఘం అధ్యక్షులు దండే రాజయ్య, మండల అధ్యక్షులు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కష్ణ హరి, మండల గౌరవ అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి రమణయ్య, మండల కోశాధికారి ఎలిగేటి మల్లేశం, మండలకార్యదర్శి మల్లేశం, చొప్పదండి పద్మశాలి సంఘం నాయకులు పచ్చునూరి తిరుపతి, భక్తు విజయ్ కుమార్, కదారి వెంకటేష్ పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'కి దరఖాస్తు గడువు పెంచాలి

నవతెలంగాణ - రామడుగు : గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువు పెంచాలని రామడుగు మండల బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రామడుగు ఎంపీడీవోకు సోమవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కట్ట రవిందర్,జిట్టవేణి అంజిబాబు,మ్యాడారం సత్యనారాయణ,మాదం ఎల్లయ్య,మునిగంటి శ్రీనివాసచారి,మర్రి దేవయ్య పాల్గొన్నారు.

ఆస్పత్రిలో ఆహారం పంపిణీ



నవతెలంగాణ - కరీంనగర్ : లయన్ ముత్యాల సంజీవరెడ్డి కూతురు ముత్యాల శ్రీహితరెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మాతా శిశు హాస్పిటల్‌లో అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో 180మందికి అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో కరీంనగర్ శ్రీనిధి లయన్స్ క్లబ్ సభ్యులు, లోకల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన సిరవేన స్వప్న

నవతెలంగాణ - పెద్దపల్లిటౌన్

పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో టీడీపీకి చెందిన బీసీ నాయకురాలు సిరవేన స్వప్నపలు పార్టీలకు చెందిన నాయకులు, యువకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, తాండూరి శ్రీమాన్, భుషణవేని సురేష్ గౌడ్, సయ్యద్ మస్రత్, కడార్ల శ్రీనివాస్, ఆరె సంతోష్, ఈర్ల స్వరూప, కట్కూరి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి

సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మంథని



పాలాభిషేకం చేస్తున్న మంథని తెలంగాణ ఉద్యమకారులు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 20న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ఆత్మగౌరవ సదస్సు పోస్టర్‌ను ఉద్యమకారులు సోమవారం ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, పెద్దపెల్లి జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు బత్తుల శంకర్, ఈశ్వరమ్మ, అక్కపాకలక్ష్మి, పల్లె రాజన్న, కాసిపేట సాంబయ్య, గుర్రం దేవేందర్, కురుల లక్ష్మీనారాయణ, మంథని విజయకుమార్, లక్కేపూర్ సంపత్, పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

ముఖ్య అతిథిగా మండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్‌రావు

నవతెలంగాణ -పెద్దపల్లి

నేడు పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణంలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12-35 గంటల వరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతాయని, ప్రజలు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకలలో ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్‌రావు ఉదయం 11 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించి,ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారని తెలిపారు.

హమాలీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు సత్కారం

నవతెలంగాణ-మంథని

మంథని హమాలీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులను విద్యార్థి యువత కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సోమవారం గౌతమీ కార్మిక సంఘం సౌజన్యంతో జరిగిన సన్మానోత్సవానికి కొండేల మారుతి అధ్యక్షత వహించారు. హమాలీ సంఘం అధ్యక్షుడు గుర్రాల సమ్మయ్య,కార్యదర్శి రంగు.శంకర్,సీనియర్ సభ్యులు బుక్క పుల్లయ్యలు ప్రసంగిస్తు తమ సంస్థ గత అంశాలను ప్రస్తావించారు. బిఆర్ఎస్, బీజేపీ సంఘాల నాయకులు తాటి బుచ్చన్న గౌడు, యం.డిషరీఫోద్దీన్,మాడిశెట్టి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

జిల్లాలో విద్యార్థుల కోసం గాంధీ సినిమా ప్రదర్శన

నవతెలంగాణ -పెద్దపల్లి

స్వాతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గాంధీ సినిమా ప్రదర్శన సోమవారం ప్రారం భమైందని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మధుమోహన్ అన్నారు.సోమవారం పెద్దపల్లి లోని సంగీత థియేటర్, శ్రీనివాస్ థియేటం లలో ప్రదర్శించిన గాంధీ చిత్ర ప్రదర్శనను పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మధుమోహన్ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లాలో ఉన్న విద్యార్థులకు థియేటర్లలో గాంధీ సినిమా చూపించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. 15వ తేదీన ఇండిపెండెన్స్ డే సందర్భంగా, 20 వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదన్నారు. 16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు గాంధీ సినిమా ఉచితంగా ప్రదర్శిస్తారనీ అన్నారు.

గల్ఫ్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్

నవతెలంగాణ-మేడిపల్లి



పరామర్శిస్తున్న ఆది శ్రీనివాస్

భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సాయిలు అనే వ్యక్తి ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లి 25 రోజుల క్రితం గల్ఫ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వారి కుటుంబానికి రాజన్న సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు ఆది శ్రీనివాస్ తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆర్థిక సాయం అందజేశారు. అలాగే వారి పిల్లల పై చదువుల కోసం అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉరుమడ్ల లక్ష్మణ్, మధు, యువజన నాయకులు జీవన్, ప్రేమ్, విజయ్, రమేష్,లవన్, అరుణ్ పాల్గొన్నారు.

మంథని ఎస్ఐకి సన్మానం

నవతెలంగాణ-మంథని



ఎస్సై ని సన్మానిస్తున్న సర్పంచ్‌లు

మంథని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కిరణ్‌కుమార్‌ను మంథని మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో అన్ని గ్రామాల సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్, మంథని మండలంలోని అయ గ్రామల సర్పంచ్‌లు సిద్ద రాజయ్య, అలుగువెల్లి స్వరూప-వీరారెడ్డి, కొరెంగల సుధాకర్, కనవేనపద్మ కొమురయ్య, బుద్దార్తి రవి,పోగుల సదానందం,పుట్ట వెంకటమ్మ-రామయ్య, కుంటరాజు, ఎరుకల తిరుతమ్మ-రవి,తోకల శైలజ-నర్సయ్య, మంథనిదుర్గమ్మ-లింగయ్య, బండెలలక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల మెసేజ్‌లకు స్పందించొద్దు

పెద్దపల్లి ఏసీపీ ఏడ్ల మహేశ్

నవతెలంగాణ-పెద్దపల్లి

అపరిచిత వ్యక్తుల మెసేజ్‌లకు స్పందించొద్దని పెద్దపెల్లి ఏసీబీ ఎడ్ల మహేష్ సూచించారు. సోమవారం బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడీనగర్‌లో ఏసీపీ ఏడ్ల మహేష్ పర్యవేక్షణలో పెద్దపల్లి సీఐ అనిల్‌కుమార్, బసంత్ నగర్ ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యం 30 మంది అధికారులు, సిబ్బందితో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ప్రజలకు అవగాహన కల్పించారు.వాహన పత్రాలు సరిగా లేని 46 బైక్స్ ,01 ఆటోను సిజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి సీఐ అనిల్, బసంత్ నగర్ ఎస్ ఐ వెంకటేష్, పెద్దపల్లి ఎస్ఐ మహేందర్, ధర్మారం ఎస్ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ ఫారుకు సన్మానం

నవతెలంగాణ- పెగడపల్లి

పెగడపల్లి మండల తహసీల్దార్‌గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఫారుక్‌ను సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం కో ఆప్షన్ సభ్యుడు ఎండి రహీం ఘనంగా సన్మానించారు.

ప్రజా కోణంలో వార్తలు ఉండాలి

- పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్
- నవతెలంగాణ 8వ వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ

నవతెలంగాణ -పెద్దపల్లి



సంచిక ఆవిష్కరిస్తున్న పెద్దపల్లి కలెక్టర్



సంచిక ఆవిష్కరిస్తున్న పెద్దపల్లి డీసీపీ

ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా వార్తలు రాయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నవతెలంగాణ దినపత్రిక ఎనిమిదవ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ప్రజలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నవతెలంగాణ ప్రజల సమస్యల వైపే ప్రత్యేకంగా వార్తలు రాస్తుందని, విషయం తనకు గతం నుండి తెలుసు అని చెప్పారు. మంచి విలువలతో కూడిన జర్నలిజాన్ని కొనసాగుతూ వస్తున్న నవతెలంగాణ దినపత్రిక మేనేజ్మెంట్ సిబ్బంది విలేకరులకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్ తెలిపారు. అలాగే స్థానిక సంస్థల అదన కలెక్టర్ అరుణశ్రీ తన చాంబర్‌లో నవతెలంగాణ దినపత్రిక పత్రిక వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించి మాట్లాడుతూ.. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా మేనేజ్మెంట్ సిబ్బంది, విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రెవెన్యూ విభాగం అదనం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ తన చాంబర్‌లో సంచికను ఆవిష్కరించారు. నవ తెలంగాణ దినపత్రిక ప్రజల కోసం పనిచేస్తుందని పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకర్షించారు. పెద్దపల్లి డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తన కార్యాలయంలోని చాంబర్లో నవ తెలంగాణ 8వ వార్షికోత్సవ ఆగస్టు 15 సందర్భంగా తీసిన ప్రత్యేక సంచులను తన చేతిలో మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమలో పెద్దపెల్లి ఆర్డీవో, కలెక్టరేట్ ఏవో తోపాటు నవ తెలంగాణ ఏడీవీటీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి ఎం. శోభన్ బాబు, నవతెలంగాణ పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బండెల రాజశేఖర్, పెద్దపల్లి టౌన్ రిపోర్టర్ పోగుల విజయ్ పాల్గొన్నారు.

పేద విద్యార్థుల చదువు ఆర్థిక భారం కావొద్దు

- పెద్దపల్లి జడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మంథని



పాసులు పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్

పేదింటి బిడ్డల చదువులు తల్లిదండ్రులకు ఆర్థికబారం కావద్దన్నదే మా ఆలోచన అని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా బస్సు పాస్‌లను మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి పంపిణీ చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే పేద బిడ్డల ఆకలి తీర్చేలా మధ్యాహ్న బోజనం, ట్యూషన్ ఫీజు ఇతరత్రా సేవలు అందించామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, ఎంఈఓ దాసరిలక్ష్మి, వైస్ ఎంపీపీ స్వరూప్, వార్డు కౌన్సిలర్లు వీకేరవి,కుర్ర లింగయ్య, నక్కశంకర్, గర్రెపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార విషయంలో పోరాట స్పూర్తి కలిగిన నాయకుడు మాచిడి సత్యనారాయణ గౌడ్ అని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు.ఇటీవల మృతి చెందిన సత్యనారాయణ గౌడ్, చంద్రయ్యగౌడ్‌ల సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కులు,సమస్యల విషయంలో ముందుండి పోరాటంచేసే వాడని,ప్రజా సేవ చేయాలనే తపన కూడా సత్తన్నలో ఉందన్నారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలి

ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలని, జాతీయ జెండాలను తమ ఇంటిపై ఎగురవేయాలని జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం మంథని మండలం భట్టుపల్లి గ్రామంలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయ జెండా ఉంచాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

నవతెలంగాణ-మంథని



ర్యాలీ తీస్తున్న బీజేపీ నాయకులు

ప్రతి పౌరుడు దేశభక్తిని చాటుతూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఉంచాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి తెలిపారు. సోమవారం అజాది కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈనెల13 నుంచి15వ వరకు ఇంటింటికీ జాతీయ జెండా కార్యక్రమంలో భాగంగా బిజెపి పార్టీ మండలశాఖ, పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో చంద్రుపట్ల సునీల్‌రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఈ ర్యాలీ మంథని రాంరెడ్డి కాంప్లెక్స్ నుంచి మంథని పురవిధులగుండ కష్ణవేణి, కాకతీయ,అలోక్ పాఠశాలల విద్యార్థులు,బీజేపీ నాయకులతో కలిసి 200 మీటర్ల జాతీయ జెండాతో తిరంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కొ కన్వీనర్ నాంపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పోతర వేణి క్రాంతికుమార్, బిఎస్‌పి నియోజకవర్గం ఇన్‌చార్జ్ చిలువరి సతీష్,మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్,కోరబోయిన మల్లిక్, ఎడ్ల సదశివ్, సబ్బాని సంతోష్, బోయిని నారాయణ,రేపాక శంకర్, బుర్ర రాజుగౌడ్, షరీపుద్దీన్, గురువేష్,కనుకుంట్ల సుధాకర్, బోసెల్లి శంకర్, దీకొండ రవి, అలవెని సమ్మయ్య,పార్వతి విష్ణు, ఆఇంటి మల్లేష్, తోటనాగరాజు, ఉప్పు వరుణ్, ఇసంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బిజెపిలో పలువురి చేరిక

మంథని మండలంలోని అడవి సోమన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు సోమవారం బీజేపీ పార్టీలో చేరారు. వారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి మున్సిపాలిటీలోని 23 వార్డులో రూ.4లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ సుజాత సత్య నారాయణ ప్రారంభించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో మున్సిపాలిటీలోని వార్డులలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి, నాయకులు ఓజ్జల శ్రీనివాస్, స్వర్ణకార సంఘ అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి, ఇల్లెందుల శ్రీధర్, నాంపల్లి మారుతి, భూమేశ్వర్, రాంబ్రహ్మం, శ్రీధర్ , రామబ్రహ్మం, బోరోల్ల రాజశేఖర్, గొల్లరెడ్డి, రాజ గంగారం పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంల వినతి

నవతెలంగాణ -సుల్తానాబాద్‌రూరల్



వినతి పత్రం అందజేస్తున్న ఏఎన్ఎంలు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు సబ్ సెంటర్లలో ఏండ్లుగా పని చేస్తున్నామని, తమను రెగ్యులర్ చేయాలని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంలు సమ్మెలో భాగంగా సోమవారం సుల్తానాబాద్ తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సెకండ్ ఏఎన్ఎంలు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానమే అనేది ఉండదని అందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి ఇంతవరకు రెండవ ఏఎన్ఎమ్లను రెగ్యులర్ చేయలేదన్నారు. ఈనెల 16వ తేదీ వరకు సమ్మె నోటీసు ఇచ్చి వివిధ రకాల ఆందోళన కార్యక్రమాలతో సమ్మె చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు స్వరూప రాణి, వీణ, శారద, కవిత, రమాదేవి ,రజిత ,రాజేశ్వరి, భూలక్ష్మి, పద్మాంజలి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కార్పేట్ అందజేత

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



కార్పెట్ అందజేస్తున్న కొలిపాక చిరంజీవి

చందపల్లి ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు 18 వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీను సూచనల మేరకు 17 వార్డ్ కౌన్సిలర్ కొలి పాక సంధ్య చిరంజీవి ఆధ్వర్యంలో సోమవారం కార్పెట్‌ను విద్యార్థు లకు అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొలిపాక సంధ్య చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొని మంచి స్థాయిలో ఉండాలని, విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో 17 వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు రాజం శంకర్ ,యూత్ అధ్యక్షులు గడ్డం శ్రీను, కామిరెడ్డి సతీష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, ఉపాధ్యాయులు సిహెచ్ సదాశివ, ఉమారాణి, అర్చన ,పద్మజ ,జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే హెచ్ -143 మల్లాపూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ముత్యాల రమేష్

నవతెలంగాణ-మల్లాపూర్



టీయూడబ్ల్యూజే హెచ్-143 మల్లాపూర్ మండల ప్రెస్‌క్లబ్ మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, మల్లాపూర్ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా నవతెలంగాణ రిపోర్టర్ ముత్యాల రమేష్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఉపాధ్యక్షుడు ఉడుగుల గంగాధర్,ప్రధాన కార్యదర్శి నూనె ఆంజనేయులు, కార్యదర్శి మోర సతీష్,జాయింట్ సెక్రెటరీ బజారు శ్రీధర్ యాదవ్,క్యాషియర్ పెంటి మహేష్ ,జిల్లా సెక్రటరీగా మల్లాపూర్ మండల సీనియర్ పాత్రికేయుడు రుద్ర రాంప్రసాద్‌ను నియమించారు. అనంతరం అధ్యక్షుడు ముత్యాల రమేష్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దోమ్మటి అంజుగౌడ్, కోరుట్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ హాజరయ్యారు.నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ కనుక సంజీవ్, సభ్యులు తోకల ప్రవీణ్ కుమార్, తోకల రాజకుమార్, ఆదరి రాజేందర్, కొత్తపల్లి నరేందర్,ఆకుతోట నరసయ్య,దామెర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

దళితబంధుపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం మానుకోవాలి

- బిఆర్ఎస్ అడ్వైజర్ కమిటీ మండల అధికాం ప్రతినిధి ఇరుగురాల ఆనందం,

నవతెలంగాణ -పెగడపల్లి

దళితబంధుపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలు మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ అడ్వైజర్ కమిటీ మండల అధికార ప్రతినిధి ఇరుగురాల ఆనందం అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులు దళిత బంధు పథకంపై దళితులను తప్పుదో పట్టిస్తున్నారన్నారు. విడతలవారీగా ప్రతి ఒక్క దళితుడికి దళిత బంధు అందేలా మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసిందన్నారు.దళితుల పట్ల చిత్తశుద్ధితో దళితుల అభ్యున్నతే ధ్యేయంగా కషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొమ్మెన స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ మాదారపు కరుణాకర్ రావు, కార్మిక విభాగం మండల అధ్యక్షుడు నలువాల లక్ష్మణ్, కుంటాల శ్రీనివాస్, రౌట్ల లచ్చయ్య పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుపై స్పందిస్తాం

- జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్

నవతెలంగాణ-జగిత్యాల



ఫిర్యాదుల స్వీకరిస్తున్న ఎస్పీ

గ్రీవెన్స్ డే ద్వారా వచ్చే ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వరమే న్యాయం అందించే విధంగా పని చేయడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ ఎక్కడి భాస్కర్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి వద్ద 31 అర్జీదారులను స్వీకరించి ఆయా పోలీస్‌స్టేషన్‌ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

నవతెలంగాణ -పెద్దపల్లి

ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్‌లాల్‌లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 45 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 16 దరఖాస్తులు, మొత్తం 61 దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించామని కలెక్టర్ తెలిపారు.

సమయస్ఫూర్తిని ప్రదర్శించిన జీడీకే టూ టౌన్ కానిస్టేబుల్

నవతెలంగాణ-లైటింక్లైన్ కాలనీ



వృద్ధున్ని బయట తీసుకొస్తున్న బ్లూ కోట్ కానిస్టేబుల్

గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ చల్లూరి రాంచందర్ సమయస్ఫూర్తిని చాటుకున్నాడు.జీడీకే టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందిళ్ల గ్రామ శివారులో ఓ వ్యక్తి బురదలో కోరుకుపోయి ఉన్నాడని 100 డైలకి ఫోన్ రాగా వెంటనే స్పందించిన బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ అక్కడి స్థానికుల సహాయంతో బురదలోకి దిగి బురదలో చిక్కుకున్న వృద్దుడిని బయటకు తీసి స్నానం చేయించి వెంటనే 108 అంబులెన్స్‌లో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. నిత్యం శాంతి భద్రతల విధులతో అలసట లేకుండా గడిపే పోలీసులు నిస్సహాయులకు సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. సమయానికి వచ్చి ఆపదలో ఉన్న వద్దున్ని కాపాడిన కానిస్టేబుల్ రాంచందర్‌ని స్థానికులు అభినందించారు.

గాంధీ చిత్ర ప్రదర్శన

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా నేటి నుండి 24వ తేదీ వరకు జగిత్యాల జిల్లాలోని సినిమా థియేటర్‌ల్లో జాతిపిత మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. సోమవారం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వీక్షించేందుకు హాజరయ్యారు. విద్యార్థుల కోసం పాఠశాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నిర్వహణ ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-మేడిపల్లి



సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మేడిపల్లి, భీమారం మండలంలో నూతనంగా వచ్చిన తహసీల్దార్‌లను మర్యాద పూర్వకంగా బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. మేడిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వంగ వెంకటేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రభాకర్, ఆది రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-సుల్తానాబాద్ రూరల్



పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ భాను ప్రసాద్

సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గౌడకులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ ఆలయ పనులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూల స్వరూప, కొదురుపాక గ్రామ సర్పంచ్ సాగర్‌రావు, ఉపసర్పంచ్ రామారావు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేణుగోపాలరావు, బిఆర్ఎస్ నాయకులు హరీష్‌గౌడ్‌లతోపాటు గౌడ కులస్తులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

నవతెలంగాణ సుల్తానాబాద్ రూరల్

సుల్తానాబాద్ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు మల్లేష్, మమతలకు బీసీలోను చెక్కును సుల్తాన్ బాద్ ఎంపీపీ బాలాజీరావు, సర్పంచ్ బండారి రమేష్ ఎంపిటిసి గట్టు శ్రీనివాసులు అందజేశారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పూరం ప్రేమ్ చందర్‌రావు, రైతు సమితి కన్వీనర్ బోయిని రాయ మల్లయ్య, కాట్నపల్లి సర్పంచ్ మోహన్‌రెడ్డి, గట్టపెల్లి ఎంపీటీసీ శీలం శంకర్ పాల్గొన్నారు.

బీటీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ -ఎండపల్లి



ప్రారంభిస్తున్న మంత్రి కొప్పుల

ఎండపల్లి మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ నుండి కొత్తపేట రోడ్డు వరకు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణం పనులకు మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధర్మపురి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు ప్రజాప్రతి నిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

నవతెలంగాణ -పెద్దపల్లి

కుష్టు వ్యాధి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు.సోమవారం సమీకృత పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్టు వ్యాధి నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుష్టు వ్యాధిపై ప్రజలలో ఉన్న అపోహలు తొలగించేందుకు అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలని, కుష్టు వ్యాధి నియంత్రణపై ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని కుష్టు రోగుల నిర్ధారణ కోసం ఆగస్టు 16 నుంచి ఆగస్టు 31 వరకు 517 బందాలతో కుష్టు రోగుల గుర్తింపు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, ప్రతి వైద్య బందంలో ఒక ఆశ కార్యకర్త సభ్యులుగా ఉంటారని, 107 సూపర్ వైజర్లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని, 2,02, 297 ఇండ్లలో గుర్తింపు క్యాంపెయిన్ జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ విజయ నిర్మల కుష్టు వ్యాధి రోగుల గుర్తింపు క్యాంపెయిన్ ఏర్పాట్ల గురించి వివరాలు తెలుసుకొని పలు సూచనలు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, డిప్యూటీ డీఈ.ఎం.ఓ.- ఎస్. వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
రాజన్న సిరిసిల్ల
మంగళవారం 15 ఆగస్టు 2023

అన్ని విధాలుగా గ్రామాభివృద్ధి

- ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు
- రూ.50లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ



నవతెలంగాణ - రుద్రంగి

రుద్రంగి గ్రామాన్ని దత్తత తీసుకుని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు తెలిపారు. రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం పర్యటించిన ఆయన రూ.3లక్షలతో గంగపుత్ర సంఘ భవనం బ్యాలెన్స్ వర్క్‌కు భూమిపూజ చేశారు. అనంతరం రూ.40లక్షలతో మండల వనరుల కేంద్ర భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.6 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదిని ప్రారంభించారు. అనంతరం 12మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ రుద్రంగి గ్రామంలో మిగిలివున్న రోడ్లకు, డ్రైనేజీల నిర్మాణాలకు త్వరలో నిధులు మంజూరు కానున్నాయని, ప్రధాన రోడ్డు త్వరలో పూర్తి అవుతుందని తెలిపారు. రోడ్డుకు అవసరం అయిన సైడ్ డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. అంబేద్కర్ నుండి ఇందిరా చౌక్ వరకు హనుమాన్ టెంపుల్ మీదుగా బీటీ రోడ్ నిర్మిస్తాం అన్నారు. డబల్ బెడ్ రూం, బీసీ, దళిత, మైనారిటీ బంధులను పారదర్శకంగా ఎంపిక చేస్తామన్నారు. రుద్రంగి ప్రజలు నాలుగుసార్లు తనవెంట ఉండి గెలిపించారని ముచ్చటగా ఐదవ సారి కూడా ప్రజలు తన వెంట ఉంటారని అలాగే వేములవాడ నియోజకవర్గంలో, రాష్ట్రంలో బీఆరెస్ జెండా ఎగురవేసి కేసీఆర్ ను ఐదవసారి ముఖ్యమంత్రి ని చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో,ఎంపిపి గంగం స్వరూప మహేష్,జడ్పిటిసి గట్ల మీనయ్య,సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం,ఎంపిటిసి మంచే లావణ్య రాజేశం,సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్,ఆలయ చైర్మన్లు కొమిరె శంకర్, అల్లూరి రాజిరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్,వైస్ చైర్మన్ కంటే రెడ్డి,కో అప్షన్ జమిలా బేగం,మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి,గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్,యూత్ అధ్యక్షుడు కోడిగంటి శ్యామ్,సభ్యులు చెప్యాల గణేష్, గొళ్ళెం నర్సింగ్,మార్కెట్ డైరెక్టర్లు,తలారి నర్సయ్య,శ్యామ్ సుందర్,ఎండి బాబా, నాయకులు పుదారి శ్రీనివాస్,నగులపెల్లి రవీందర్,తర్రె గంగారెడ్డి,గెంటే ప్రశాంత్,బొడ్డు మల్లేశం,పొగుల నర్సయ్య,అంబటి రాములు, దయ్యాల నారాయణ,పెద్దులు,సింగరపు గంగరాజం,గంగారెడ్డి,కదాసు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- అడవి పదిర గ్రామనికి బస్సు సౌకర్యం కల్పించాలి
- ఎల్లారెడ్డిపేట వెళ్లే ప్రధాన రోడ్డుపై ధర్నా



నవతెలంగాణ - వీర్నపల్లి : విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామనికి బస్సు రాకపోవడంతో విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎల్లారెడ్డిపేట మద్రిమడ్ల ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామానికి బస్సు రాకపోవడంతో విద్యార్థులు పాఠశాల, కళాశాలలకు వెళ్లాలి అంటే 2కిలోమీటర్ల దూరం నడిచి ప్రయాణించాల్సి ఉందని, ప్రతిసారి అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. సమస్య పరిష్కారం చేయాలని అడిగితే అక్రమ కేసులు పెడతామనిపోలీస్‌లు, అధికారులు బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ బస్సు రాకపోవడానికి ప్రధాన కారణం వంతెన లేకపోవడమేనని, బ్రిడ్జి మంజూరై ఏడాదైనా నిర్మాణం చేపట్టలేని, వెంటనే పనులు ప్రారంభించి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వాగు సాకుతో గ్రామానికి బస్సు రావడంలేదని, లాలొసింగ్ తండా నుంచి వయా రూట్ ద్వారా బస్ సౌకర్యం కల్పించాలన్నారు. పోలీస్ అధికారులు వచ్చి సాయంత్రం బస్సు వచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్, జాషువా, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎస్ఆర్టీసీ గుడ్ న్యూస్

స్వాతంత్ర్య దినోత్సవం రోజు సీనియర్ సిటిజన్స్‌కు రాయితీ

నవతెలంగాణ - కరీంనగర్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు టికెట్ ఛార్జీలో 50శాతం రాయితీ కల్పిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ప్రకటించింది. ఈ రాయితీ ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం ఒక్క రోజు మాత్రమే ప్రయాణికులకు కల్పిస్తున్నామ, ఈ అవకాశాన్ని సీనియర్ సిటిజన్లు వినియోగించుకోవాలని కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఎస్.సుచరిత పేర్కొన్నారు.

ఆర్టీసీ కరీంనగర్-1

డిపో మేనేజర్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ - కరీంనగర్

ఆర్టీసీ కరీంనగర్-1 డిపో నూతన డిపో మేనేజర్‌గా ఎల్.మల్లేశం సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మల్లేశం గతంలో కామారెడ్డి డిపో మేనేజర్‌గా పనిచేసి బదిలీపై కరీంనగర్ 1 డిపోకు వచ్చారు. ఇక్కడ డిపో మేనేజర్‌గా పనిచేసిన ప్రణీత్ పదోన్నతిపై డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్)గా ఆదిలాబాద్ రీజియన్‌కు బదిలీ అయ్యారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మల్లేశం రీజనల్ మేనేజర్ ఎస్.సుచరితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

బీజేపీ నాయకులకు స్వాతంత్ర్యం గురించి చెప్పే అర్హత లేదు

నైట్ విజిల్ నిర్వహించిన ప్రజా సంఘాలు



నవతెలంగాణ - కరీంనగర్ : దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధంలేని బీజేపీ నాయకులు ఆగస్టు 15న ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ కపట దేశభక్తిని ప్రదర్శించడాన్ని నిరసిస్తూ సోమవారం గీత భవన్ చౌరస్తాలో రాత్రి 7 నుండి 9.30 వరకు నైట్ విజిల్ కార్యక్రమం సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహించాయి. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డి, ఎడ్ల రమేష్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వాసుదేవా రెడ్డి, అధ్యక్షుడు వర్ణ వెంకట్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం ఉపధ్యక్షుడు రయికంటి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. నాటి స్వాతంత్ర ఉద్యమానికి అణువంత సంబంధంలేని బీజేపీ ప్రభుత్వం నేడు కేంద్రంలో పరిపాలిస్తున్నది. స్వతంత్ర ఉద్యమకారుల ఆశయాలను నిర్వీర్యం చేసిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశ సంపదను లూటీ చేయడాన్ని భరించలేక అనేకమంది దేశభక్తులు ఆ పోరాటంలో భాగస్వాములయ్యారు.బీజేపీ మాతృ సంఘం ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో 2002వరకు జాతీయ జెండా ఆవిష్కరణ చేయలేదన్నారు. స్వతంత్ర ఉద్యమంలో పాల్గొంటున్న ప్రజలను కులాలు, మతాల పేర్లతో విభజన సృష్టించి స్వతంత్ర ఉద్యమ ఐక్యతను దెబ్బతీశారన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఉద్యమాలు అంటే గౌరవం లేదని, కార్మికులను, రైతులను, వ్యవసాయ కార్మికులను కుల, మత వైశ్యమ్యాలను సృష్టించి బడా కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వరంగ సంస్థల అప్పజెప్పి వినియోగదారుల మీద భారాలు వేస్తున్నదని, మరోవైపు పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థలకు బ్యాంక్ లోన్ టాక్సీ తగ్గించి బ్యాంకు రుణమాఫీలను చేస్తున్నదన్నారు.దేశ సంపదను దోచి పెట్టేందుకే 44కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల శ్రమను యజమా న్యాలు దోచుకునేందుకు అవకాశాన్ని కల్పించిందన్నారు. రేపటి స్వతంత్ర దినోత్సవా లలో బీజేపీ నాయకులకు పాల్గొనే అర్హత లేదని, ప్రజలందరూ ఎక్కడికక్కడ ప్రశ్నించాల్సిన అవసరం ఉందని ఈ నైట్ విజిల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలి పారు. భారతదేశ ఔన్నత్యం జాతీయ పటంలో నిలబెట్టిన స్వతంత్ర ఉద్యమకారుల ఆశయాలను దేశ సహజ సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడడం కోసం ప్రజాసంఘాలు నిరంతరం పోరాటం చేస్తాయని, బీజేపీ ప్రభుత్వం గద్దెనెక్కకుండా ఎక్కడికక్కడ తిరుగుబాటు చేయాలని ఈ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షులు గుడికందుల సత్యం, జిల్లా సహాయ కార్యదర్శి జి.రాజేశం, గిరిజన సంఘం అధ్యక్షుడు జీ.భీమా సాహెబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రత్నం సురేష్, ఎలక్ట్రిసిటీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలవాల స్వామి, ఫార్మారంగం యూనియన్ నాయకులు జి.విద్యాసాగర్, ఎల్జే నరసింహారెడ్డి, నిరుపాల అంజయ్య, సదానందచారి, రోడ్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లెల మల్లయ్య సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ములకల శ్రీనివాస్, కూర అంజిరెడ్డి, ఎడెల్లి సంపత్ కుమార్, మల్లారెడ్డి జగదీష్, లింగారెడ్డి, నాయకులు కొండి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శీలం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అడవిని తలపిస్తున్న 'రైతు బజార్'



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ :

వరినరాలను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాల్సిన సిరిసిల్లా మున్సిపల్ సంస్థ రోజురోజుకీ వారి మూలాలనే మర్చి పోతున్నది. రైతు బజార్‌లోని దుకాణ సముదాల మధ్య ఏపుగా పిచ్చి మొక్కలు పెరిగినా పట్టించుకొనే వారే లేకుండా పోయారు. సిరిసిల్లాలో ఇలాంటి దృశ్యాలు పలు వార్డులలో సైతం ఉన్నా స్వచ్ఛ సర్వేక్షన్‌లో మనకు జాతీయ స్థాయిలో అవార్డ్ ఎలా వచ్చిందబ్బా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

విద్యార్థులలో దేశభక్తి, జాతీయ భావం పెంపొందించాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్.


థియేటర్లో విద్యార్థులతో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14నుంచి 24వ తేదీ వరకు సినిమా థియేటర్‌లలో మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించనున్నట్టు జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్ తెలిపారు. సోమవారం సిరిసిల్ల విమల థియేటర్‌లో గాంధీ చిత్ర ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్, ఆర్డీఓ ఆనంద్ కుమార్, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, విద్యార్థులతో కలిసి గాంధీ చిత్రాన్ని వీక్షించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు కూడా ఈ చిత్రాన్ని ఉచితంగా వీక్షించవచ్చని తెలిపారు. విద్యార్థులను థియేటర్‌ల వద్దకు ఉచితంగా తీసుకెళ్ళి క్షేమంగా, వారి గమ్యస్థానాలకు చేర్చినట్టు తెలిపారు. ముగింపు ఉత్సవాల సందర్భంగా కూడా దేశ స్వాతంత్రం కోసం ఎంతో పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా వీక్షించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ నెల 14న ప్రారంభమైన ఉచిత గాంధీ సినిమా 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 20వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదన్నారు. 16నుంచి 24వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని, జిల్లాలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ చిత్రాన్ని తిలకించి జాతీయతా భావాన్ని చాటాలని కోరారు.

గ్రామ అభివృద్ధిలో సర్పంచ్‌ల సేవలు మరువలేనివి



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : గ్రామ అభివృద్ధిలో సర్పంచ్‌ల సేవలు మరువలేనివని, మాజీ సర్పంచ్‌ల సేవలను గుర్తించి, ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లకు చేయూత నివ్వాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మాజీ సర్పంచ్ రిలే దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారికి పింఛన్, హెల్త్ కార్డు ఇవ్వాలన్నారు. నిరుపేదలైన మాజీ సర్పంచులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలన్నారు. దీక్షలు నేటికీ 7రోజులు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మాజీ సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు రుద్రవేణి కుమార్, నాయకులు కృష్ణ, నవీన్, నరేష్ పాల్గొన్నారు.

జనహితకు ఒక్క దరఖాస్తు రాలే

తహసీల్దార్ ఉమారాణి



నవతెలంగాణ - వీర్నపల్లి

తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే జనహిత కార్యక్రమానికి ఒక్క దరఖాస్తు రాలేదని తహసీల్దార్ ఉమారాణి తెలిపారు. అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసమే జన హిత కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ ప్రవీణ్, ఎఫ్ఎస్ఓ రంజిత్ కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ తుల సిరాం, హెల్త్ సూపర్ వైజర్ కొమురయ్య, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

ట్రినిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హర్ ఘర్ మే తిరంగా



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మేరీ మెట్టి మేరీ దేశ్, హర్ ఘర్ మే తిరంగాలో భాగంగా సోమవారం మండలంలోని పెద్దబొంకూర్ గ్రామంలో ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వాలంటీర్స్ 78 మొక్కలు నాటారు. హర్ ఘర్ మే తిరంగా నినాదం తో గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గ్రామ ప్రజలకు దేశభక్తిని చాటే విధంగా స్వాతంత్ర సమరయోధులు వారు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ ప్రతి ఇంటికి జెండాలు పంచుతూ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 78 చెట్లు నాటడం జరిగిందని, హర్ ఘర్ మే తిరంగా పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన పెద్ద బొంకూర్ సర్పంచ్ కారుపాకల మానస సంపత్, సెక్రటరీ అంకం రవి లకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగ అధిపతులు డాక్టర్ నటరాజ్ స్వాతి, ప్రభాకర్, చొప్పరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్ష వాయిదా బీఎస్పీ విజయం



నవతెలంగాణ - ఇల్లంతకుంట

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ -2 పరీక్షలను వాయిదా వేయడం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సత్యాగ్రహ దీక్ష వల్లనే సాధ్యమైందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మండల కమిటీ మండల అధ్యక్షుడు అమర్ మంకాలి ఆధ్వర్యంలో విద్యార్థినులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల పోటీ పరీక్షలను ఒకేసారి నిర్వహించడం వలన నిరుద్యోగులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనౌతారన్నారు. సుమారు ఆరు లక్షల మంది ప్రభుత్వానికి మొర పెట్టుకున్న స్పందించలేదని అన్నారు. గ్రూప్ -2 అభ్యర్థులు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులను కలిసి న్యాయం చేయమని కోరగా సత్యాగ్రహ దీక్ష చేయగా ప్రభుత్వం దిగి వచ్చి ఒక్క రోజులోనే పరీక్షలు వాయిదా వేసిందన్నారు. టీఎస్పీఎస్సి బోర్డు పై సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలపై కోట్ల రూపాయల లంచాలు తీసుకుని ఉద్యోగాలు అమ్ముకున్న వారితోనే పరీక్షలు నిర్వహించడం సిగ్గు చేటన్నారు. బహుజన రాజ్యంలో పారదర్శకంగా ప్రతి ఏటా ఐదు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువత నిరుద్యోగులు ఈ అవినీతి ముఖ్య మంత్రిని గద్దె దించి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల లింగన్న పటేల్, మండల అధ్యక్షుడు అమర్ మాంకాలి, మండల కోశాధికారి జుట్టు విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దొంతి జాన్, సెక్టార్ అధ్యక్షులు ర్యాగటి వెంకటేష్, ఇల్లంతకుంట బూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసుపాక శ్రీనివాస్, బూత్ మెంబర్ కొదాని దిలీప్, విద్యార్థినులు పాల్గొన్నారు.

నిరుపేదల అభివృద్ధే కేసీఆర్ ధ్యేయం

- 300 మంది లబ్ధిదారులకు 3 కోట్ల బీసీ బంధు
- చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దాసరి



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

బీసీ కులాలు, నిరుపేదల అభివృద్ధి కోసమే సీఎం కేసీఆర్ బీసీ బంధు ప్రవేశపెట్టారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో 300 మంది బీసీ, ఎంబీసీ కులవృత్తి లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన బీసీలందరికీ రూ.లక్ష సాయం అందుతుందన్నారు. మొదటి విడుతగా నియోజకవర్గానికి 300 మందికి అందిస్తున్నామని, విడతల వారీగా అందరికీ చెక్కులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ఎంపీపీ లు,జడ్పీటీసీ లు,మున్సిపల్ చైర్మెన్ లు, మండల పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు, ఛైర్మెన్‌లు, వైస్ ఛైర్మెన్‌లు, డైరెక్టర్ లు, పట్టణాధ్యక్షులు,రైతు సమితి మండల కో ఆర్డినేటర్, జిల్లా డైరెక్టర్ లు,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు,సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

చర్చి పంచాయతీ



నవతెలంగాణ - చందుర్తి : తమ గ్రామంలో చర్చి నిర్మాణం చేపట్టవద్దని తిమ్మాపూర్ గ్రామస్తులు కొందరు సోమవారం కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో అందరు హిందువులే ఉన్నారు. క్రిస్టియన్‌లు లేరు వేరే గ్రామానికి చెందిన క్రిస్టియన్‌లు చర్చి నిర్మాణం చేపట్టడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు అనుమతి ఇవ్వకూడదని కోరారు.

ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా కంప్యూటర్ పరికరాలు అందజేత



నవతెలంగాణ - బోయినిపల్లి

మండలంలోని మల్లాపూర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన బొల్లం వెంకటేశ్వర రెడ్డి జీవన్ రెడ్డిలు ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా కంప్యూటర్ పరికరాలు ప్రింటర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా తీర్చడానికి తమ ముందు ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉమా కొండయ్య, ఎంపీపీ నాగయ్య, సర్పంచ్ ఇల్లందుల శంకరయ్య, ఎంపీటీసి ఐరెడ్డి గీత మల్లారెడ్డి, కొండగట్టు డైరెక్టర్ బెంద్రం మాధవ్ రెడ్డి, 6వ వార్డు సభ్యులు ఐల శివరాం, రెడ్డి సంఘం అధ్యక్షులు వేసిరెడ్డి లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల పట్ల ప్రభుత్వం వివక్ష

ముదిరాజ్ నేత ఉస్తెం శ్రీనివాస్ హెచ్చరిక



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్ : 60లక్షల జనాభాతో అత్యధిక ఓటర్లు కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గం పట్ల ప్రభుత్వం చూపెడుతున్న వివక్షను ఖండిస్తున్నట్టు ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వుస్తెం శ్రీనివాస్ అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజులను ఆర్థికంగా, రాజకీయంగా, విద్య ఉపాధిపరంగా అణగదొక్కాలని చూస్తే భంగపాటు తప్పదని హెచ్చరించారు. ముదిరాజుల పట్ల ప్రభుత్వం కనబరుస్తున్న కపట ప్రేమను 4కోట్ల మంది తెలంగాణ ప్రజలు చూస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల కిస్తులు చెల్లిస్తూ, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడంలో మత్స్య కార్మిక సొసైటీలు చేస్తున్న కృషి గొప్పదన్నారు. ఈ సమావేశంలో నాయకులు తాటికొండ స్వరూప, కారుపాక రమేష్, లెల్లి శంకర్, గుడెల్లి మల్లేష్, కలవేని రాజయ్య, మల్లేషం, శ్రీనివాస్, రవి, భీమయ్య, కలవేన శ్రీనివాస్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళాకు విశేష స్పందన

ఐటిఐ ప్రిన్సిపాల్ ఎ.నరసింహచారి

నవతెలంగాణ -పెద్దపల్లి : ఐటిఐలో నిర్వహించిన ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళాకు విశేష స్పందన లభించిందని ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ.నరసింహచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూరిషిప్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు పెద్దపెల్లిలోని ప్రభుత్వ ఐటిఐలో ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ మేళాలో 7 కంపెనీలు పాల్గొని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాయని తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళాకు 244 మంది అభ్యర్థుల హాజరయ్యారని, వీరిలో 152 మంది అభ్యర్థులు 7 కంపెనీలలో సెలక్టయ్యారని తెలిపారు.

లక్ష్మీరాజం హత్య కేసు సిబిఐకి అప్పగించాలి

పట్టణంలో ముదిరాజ్‌ల ధర్నా



నవతెలంగాణ-కోరుట్ల : బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీరాజం హత్య కేసు సిబిఐకి అప్ప గించాలంటూ ముదిరాజ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఐలాపూర్ రోడ్డు పెద్దమ్మ దేవాలయం నుంచి కొత్త బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం మీదుగా కార్గిల్ చౌక్ వరకు వందల సంఖ్యలో ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లక్ష్మీరాజంను సుపారి తీసుకుని హత్య చేశారని, హత్య చేసిన నిందితులను శిక్షిం చాలంటూ, కేసు సిబిఐకి అప్పగించాలని పలువురు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతుడి భార్య 9వ వార్డు కౌన్సిలర్ పోగుల ఉమారాణి మాట్లాడుతూ.. తన భర్తను సుపారీ తీసుకొని హత్య చేశారని హత్య వెనక చాలామంది ఉన్నారని, వారిని బయటకు తీయాలని, కేసును సీబీఐకి అప్పగించాలని తనకు న్యాయం జరిగేంతవరకు ముదిరాజ్ మహాసభ నాయకులు నాకు తోడుంటానన్న నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్ర నాయకులు బాధిత కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్‌లో అసలైన వారిని గుర్తించి శిక్షించాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర కార్యదర్శి కూరపాటి అరుణ జ్యోతీ, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు, బల్ల సత్తయ్య, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పెద్దులు, పులి నర్సయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షుడు పండుగ బాలు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కోడి అంతయ్య, కరీంనగర్ జిల్లా మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షులు పోలు లక్ష్మణ్, కోరుట్ల మండల సమైక్య సంఘం అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ కార్యదర్శి జంగిలి గంగ నరసయ్య, ఎడ్ల రమేష్, కలల భూమసాయిలు పాల్గొన్నారు.

గాయత్రి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా



నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

గాయత్రి జూనియర్ కళాశాలలో హర్ ఘర్ తిరంగా జెండా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు, విద్యార్థులకు జెండాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో దేశభక్తిని ప్రబోధించడానికి భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని అఖండ భారత వాణి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఎంతో అభివృద్ధి చేశా

• మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సొమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:

ఒకసారి మున్సిపల్ చైర్మన్‌గా, తాను రెండు సార్లు ఎమ్మెల్యే తాను పదవీలో ఉన్న కాలంలోనే రామగుండంను ఎంతో అభివృద్ధి చేశానని మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ సొమారపు సత్యనారాయణ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జీడీకే 2ఎ గనిపై ఆయన సోమవారం బాయి బాట నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొలుగూరి వీరన్న, పిడుగు కృష్ణ, దీటి వెంకటస్వామి,



మంచికట్ల బిక్షపతి, సోమారపు అరుణ్ కుమార్, సంజీవ్, జనగామ రాయలింగు, కోదాటి ప్రవీణ్, డేవిడ్ రాజు, రాజ్ కుమార్, సురేందర్, అనురాగ్, నిఖిల్, వాసు తదితరులున్నారు.

సీపీఐ నాయకుల నిరాహార దీక్ష

నవతెలంగాణ-ఓదెల



సంఘీభావం తెలుపుతున్న నాయకులు

బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా కార్యాచరణ చేపట్టాలని ఓదెల మండల కేంద్రంలో సోమవారం సిపిఐ మండల కార్యదర్శి కోడెం స్వామి నిరాహార దీక్ష చేపట్టారు. కోడం స్వామికి జిల్లా కార్యదర్శి తండా సదానందం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తాండ్ర సదానంద మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదని, అధికారంలోకి వస్తే దళితున్ని సీఎం చేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. నిరుపేదలకు మూడెకరాల భూమిని ఇస్తానని చెప్పి మాట తప్పారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కోడం స్వామి మాట్లాడుతూ.. నేటికీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల స్వర కాలం గడుస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని, ఇచ్చిన దళిత బంధు హుజురాబాద్ నియోజకవర్గానికె పరిమితమైందన్నారు. సంక్షేమ కోసం తోడ్పడుతుందని వచ్చే ఎన్నికల్లో బీఆర్ ఎస్‌కి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఏఐవైఎఫ్ కార్యదర్శి పల్లె రాకేష్, హరిపురం గ్రామ కార్యదర్శి తుమ్మల సదయ్య, ఓదెల గ్రామ కార్యదర్శి స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మొబైల్ అప్పగింత

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ



8వ కాలనీకి చెందిన జీడి మహేందర్ అనే వ్యక్తి తన మొబైల్‌ను చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో పడి పోయింది. గోదావరిఖని టూ టౌన్ పీఎస్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్‌పోర్టల్లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ని గుర్తించి బాధితునికి సోమవారం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సూరం వేణుగోపాల్ అందజేశారు.

ఆర్జీ-2 ఏరియాలో ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

నవతెలంగాణ-యైటింక్లైన్‌కాలనీ

77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి సంస్థ అన్ని ఏరియాల నుంచి ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసి సన్మానిస్తుంది. ఆర్జీ -2 ఏరియా నుంచి ఒకరు ఉత్తమ ఉద్యోగిని కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రధాన వేడుకలలో సంస్థ ఎండీ శ్రీధర్ సన్మానించి బహుమతులు అందజేయనున్నారు. అలాగే ఆర్జీ-2 ఏరియాలోని కమ్యూనిటీ హాల్‌లో జరిగే వేడుకల్లో జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ చేతులమీదుగా ఏరియాలో ఉత్తమంగా పని చేసిన వారిని ఎంపిక చేసి సన్మానిస్తారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ- ధర్మపురి



ధర్నా పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ నాయకులు

ఉపాధ్యా యుల విద్యారంగా సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 19న చేపట్టనున్న మహాధర్నా పోస్టర్‌ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాద్యులు బండి మహేష్, కాశెట్టి రమేష్ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కాసెట్టి శ్రీనివాస్, దావన్ పెల్లి రమేష్ , చెరుకు రాజన్న బండి ప్రవీణ్ బుగ్గారపు హరీష్, బక్క శెట్టి రవీందర్, బి శ్రీనివాసరావు, కాసెట్టి వెంకటరమణ ,సాందరకారి రాజేష్ శీలం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలి

నవతెలంగాణ-గోదావరిఖని:



సన్మానిస్తున్న జనక్ ప్రసాద్

రామగుండం నియోజకవర్గం నుంచి ఐఎన్‌టియుసి కోటాలో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని తెలంగాణ ఎలక్షన్ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ సుబ్ర మణ్యంను హైదరాబాద్ గాంధీ భవన్‌లో సోమవారం కాంగ్రెస్ రామగుండం నాయకులు, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కలిసి కోరారు. రామగుండం నియోజకవర్గంలోనే కాకుండా కోల్ బెల్ట్ ఏరియాలో 7 అసెంబ్లీ,4 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నాయని, గతంలో కూడా కోల్ బెల్ట్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీకి అధిక స్థానాలు గెలిచాయని వారికి వివరించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని జనక్ తెలిపారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్ సందర్శన

నవతెలంగాణ-గోదావరిఖని:

అంతర్గాం మండలం మురుమూర్ గ్రామ శివారులో నిర్మిస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్‌నుమండల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తిరుపతి నాయక్ మాట్లాడుతూ.. సోమవారం సత్యనారాయణ వ్యాఖ్యలను ఖండించారు. మండల ఎంపీపీ దుర్గం విజయ రాజేష్, వైఎస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి, సర్పంచ్‌లు బండారి ప్రవీణ్, సందెల దివ్య మల్లేష్, మేరుగు పోచం, ధర్ని రాజేష్, గోలివాడ సమ్మక్క, గీట్ల శంకర్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు దొరిశెట్టి సాగర్ పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరికలు

నవతెలంగాణ-ఓదెల



బీఎస్పీలో చేరిన గ్రామస్తులు

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో వివిధ పార్టీల నుంచి యువకులు బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష సమక్షంలో బీఎస్పీలో చేరారు. వారికి ఆమె కండువా కప్పి ఆహ్వానించారు. అంతకు ముందు మన ఊరు మన ఉష కార్యక్రమంలో భాగంగా హనుహన్ ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా జోనల్ కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ కల్పన శోభ, ఆముదల అరుణ, మండల అధ్యక్షలు పల్లే ప్రశాంత్, ఓదెల మండల మహిళా కన్వీనర్ శోభ, మండల నాయకులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-ఓదెల

తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్‌లో పని చేస్తున్న రెండవ ఏఎన్‌ఎంలందరినీ బేషరతుగా రెగ్యులర్ చేయాలని రెండోవ ఏఎన్‌ఎంలను డిమాండ్ చేశారు. సోమవారం మండల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యాకయ్యకు, పీహెచ్ డాక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కృష్ణవేణి, రాజేశ్వరి,రాజ్యలక్ష్మి, మాధవి,వాజిద తదితరులు ఉన్నారు.

ఇసుక మేటలను తొలగించాలి

నవతెలంగాణ-ముత్తారం



వినతి అందజేస్తున్న రైతులు

గత నెల కురిసిన భారీ వర్షాలకు మానేరు పరివాహక ప్రాంతాల్లోని రైతుల పొలాల్లో నుంచి నీరు ప్రవహించడంతో పంట నష్టపోవడంతోపాటు ఇసుక మేటలు వేశాయని, ఇసుక మేటలను తొలగించేందుకు అనుమతించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన వంద మందికి పైగా రైతులు వినతి పత్రం అందజేశారు. మానేరు ఒడ్డున ఉన్న రైతుల పంటల భూములను ఎకరానికి 10వేల నుంచి 20వేల రూపాయల ఖర్చు చేసుకొని పంటలు వేసుకున్న రైతులకు గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వల్ల వేల ఎకరాల పంట భూముల్లో ఇసుక మేటలు వేశాయన్నారు. స్పందించిన కలెక్టర్ మైనింగ్ ఎడిఎ సోమనాథ్‌ను త్వరితగతిన సమస్య పరిష్కరించాలని ఆదేశించారని రైతులు తెలిపారు.

విద్యుద్ఘాతంతో గేదె మృత్యువాత

నవతెలంగాణ-ముత్తారం:



ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన బర్ల బుచ్చకు చెందిన గెదే కరెంట్ షాక్‌కు గురై సోమవారం మృత్యువాత పడింది. రోజూ లాగే మేతకు వెళ్లిన గెదే గ్రామ శివారులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ తీగలకు తగిలి విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్టు బర్ల బుచ్చయ్య తెలిపారు. దీని విలువ సుమారు 60వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని ఆయన కోరారు.

సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.22వేల కోట్ల బకాయిలతోనే ఏరియర్స్ సర్క్యులర్ ఆలస్యం

• సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల, మంద

నవతెలంగాణ-గోదావరిఖని:



మాట్లాడుతున్న తుమ్మల రాజారెడ్డి, మంద నర్సింహారావు

సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.22వేల కోట్ల బకాయిలతోనే ఏరియర్స్ సర్క్యులర్ ఆలస్యం జరుగుతుందని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నర్సింహ రావు ఆరోపించారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు ఆసరి మహేష్ అధ్యక్షతన సోమవారం జరిగిన గేట్ మీటింగ్‌లో వారు ముందుగా కార్మికులను కలుసుకున్న అనంతరం మాట్లాడారు. కోల్ ఇండియాలో ఆగస్టు నెల వేతనాలతో 11వ వేతన ఏరియర్స్ చెల్లించాలని సర్క్యులర్ ఇచ్చిన సింగరేణి యాజమాన్యం ఇప్పటివరకు ఎలాంటి సర్క్యులర్ జారీ చేయకపోవడం సరికాదన్నారు. మరోవైపు సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన రూ.22 వేల కోట్ల బకాయిలు పేరుకు పోతున్నందువల్ల సంస్థ వద్ద తగిన ఆర్థిక నిలువలు లేకనే ఏరియర్స్‌పై మల్లగుల్లలు పడడం వల్ల సర్క్యులర్ ఇవ్వడానికి వెనకడుగు వేస్తుందన్నారు. వెంటనే సర్క్యులర్ విడుదల చేసి కార్మికుల్లో అయోమయాన్ని కి తెరదించాలని డిమాండ్ చేశారు. కొత్తగా విధుల్లో చేరుతున్న బదిలీ వర్కర్ కార్మికులకి 190/240 నిండిన వెంటనే పర్మినెంట్ చేయటంలో ఆలస్యం వల్ల వారు పలు ప్రమోషన్లకు సీనియార్టీ కోల్పోతున్నారని అన్నారు. బిఎంఎస్ నాయకులు మా కృషి వల్లనే ఆర్జీవన్‌లో సర్ఫేస్ మజ్దూరు ఇస్తున్నారని ప్రచారం చేస్తున్నారన్నారు. కానీ వారికి చెల్లించే బేసిక్ ప్రొటెక్షన్‌పై ఎలాంటి వివరణ ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కంపెనీ అవసరాల నిమిత్తం సర్ఫేస్‌కు పెట్టుకోమని నోటీసు బోర్డులు వేస్తూ కార్మికుల బేసిక్లను తగ్గించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కార్మికుల వేతనాలను సర్ఫేస్‌కు వచ్చినప్పుడు తగ్గించడానికి అన్ని సంఘాలు ఏకమై యాజమాన్యంపై పోరాటం చేసి బేసిక్ ప్రొటెక్షన్ కల్పించేలా ముందుకు రావాలని అన్నారు. సింగరేణి నిధులను ఇతర ప్రాంతాల్లో అభివృద్ధికి మళ్లించు చుకునే ప్రజాప్రతినిధులు జీడీకే 2 ఇంక్లైన్ మోరి వద్ద కాలువ, రోడ్లు మరమ్మత్తులు చేయాలని సిఐటి యుగా గత సంవత్సర కాలంగా పోరాటం చేస్తున్న పట్టించుకోవడంలేదని కనీసం గుర్తింపు సంఘంగా ఇంకా కొనసాగే నాయకులైన యాజమాన్యంతో మాట్లాడి ఎందుకు చేయించడం లేదన్నారు. ఇలాంటి తప్పుడు ఒప్పందాల పై అన్ని సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ1 కార్యదర్శి మెండే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దాసరి మహేష్, తోట నరహరి రావు, వంగల రాములు, పి.శ్రీనివాసరావు, ఎస్కే గౌస్, వంగల శివరాంరెడ్డి, తనుగుల సతీష్, కె.నరేష్, పి.వెంకటేష్, పి.ఈశ్వర్, దేవేంద్ర, చందు, సంపత్, నాగేశ్వరరావు, రవి కిరణ్, ఎం.ప్రవీణ్ తదితరులున్నారు.

గంజాయి విక్రయితలు అరెస్ట్

నవతెలంగాణ- పెగడపల్లి



వెల్లడిస్తున్న సిఐ కోటేశ్వర్ ,ఎస్ఐ సతీష్.

గంజాయి విక్రయించడానికి సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్టు మల్యాల సిఐ కోటేశ్వర్ , ఎస్సై సతీష్ తెలిపారు. పెగడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల నిందితుల వివరాలను సిఐ కోటేశ్వర్ ఎస్సై సతీష్ తెలిపారు. మండల కేంద్రంలోని వైష్ణవి స్కూల్ క్రాస్ రోడ్ వద్ద ద్విచక్ర వాహనాలు సోమవారం సిబ్బందితో కలిసి సిఐ కోటేశ్వర్, ఎస్ఐ సతీష్ తనిఖీ చేస్తుండగా ఆరవెల్లి వైపు అనుమానస్పదంగా వెళుతున్న వెంగళాయిపేట గ్రామానికి చెందిన తోట అనిల్, ఆరవెల్లి గ్రామానికి చెందిన దూస సతీష్ అనే ఇద్దరు యువకుల్ని పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద నుండి 300 గ్రాముల గంజాయి , రెండు సెల్ ఫోన్లు, ఒక్క ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు సిఐ కోటేశ్వర్ ఎస్ఐ సతీష్ తెలిపారు.నిందితులని తహసిల్దార్ సమక్షంలో పంచనామ నిర్వహించి. నిందితులపై కేసు నమోదు చేసినట్లు సీఐ కోటేశ్వర్ తెలిపారు. గంజాయి రవాణా చేస్తున్న నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ కోటేశ్వర్ ,ఎస్సై సతీష్, ఏఎస్ఐ సత్తయ్య, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, సిబ్బంది సంపత్ ఎల్లయ్య, సంతోష్ ,రాజేందర్, ప్రవీణ్ లను డి.ఎస్.పి వెంకటస్వామి ఎస్పీ భాస్కర్ అభినందించారు.

జాతీయ జెండాలతో విద్యార్థులతో ర్యాలీ

నవతెలంగాణ-గోదావరిఖని:

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా బిజెపి ఆధ్వర్యంలో చేపడుతున్న మేరా మాటి మేరా దేశ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు సోమవారం స్కూల్ విద్యార్థులతో జాతీయ జెండాలు పట్టుకొని స్థానిక కళ్యాణ్ నగర్, అడ్డగుంటపల్లిలో వాడ వాడల ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ హాజరయ్యారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వడ్డేపల్లి రాంచందర్, బీజేపీ నాయకులు బూడిద రమేష్, మామిడి సంపత్, పంగ రవి, మంద శ్రీనివాస్, కన్నూరి భాస్కర్ తదితరులున్నారు.

అఖిలభారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుంపుల

నవతెలంగాణ-గోదావరిఖని

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోదావరిఖనికి చెందిన సీనియర్ నాయకులు గుంపుల ఓదెలు యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మహాసభ అధ్యక్షులు బొద్దుల బాబురావు యాదవ్ ఆయనను నియామకపు పత్రం అందజేశారు. గుంపుల నియామకం పట్ల గోదావరిఖని యాదవులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

సింగరేణి ఏరియా ఆస్పత్రిని సందర్శించిన డీసీసీ అధ్యక్షుడు

నవతెలంగాణ-గోదావరిఖని



కార్మికులను కలుస్తున్న మక్కాన్‌సింగ్

సింగరేణి రామగుండం ఏరియా ఆస్పత్రిని సోమవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సందర్శించారు. ఆసుపత్రి సిబ్బందిని, పేషంట్లకు కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. అనంతరం రాజ్‌ఠాకూర్ జన్మదిన వేడుకలను ముందస్తుగా కాంగ్రెస్ నాయకులు రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంలు తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

ఆల్ఫోర్స్‌లో అట్టహాసంగా కెప్టెన్, వైస్ కెప్టెన్ ప్రమాణస్వీకారం



పాల్గొన్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మల్యాల

విద్యార్థులకు బాధ్యతల పట్ల చక్కటి అవగాహన కల్పించాలని, బాధ్యతలను స్వీకరించే విధానాలను తెలియజేయాలని సమాజంలో ఉత్తమంగా ఉంచవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. మల్యాల క్రాస్ రోడ్ లోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వివిధ విభాగాల కెప్టెన్, వైస్ కెప్టెన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలలో ఇటీవల కాలంలో ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం జరిగినదని తెలిపారు. పాఠశాలలో తేజస్సు సరస్సు, ధ్రువ, లక్ష విభాగాల కెప్టెన్ వైస్ కెప్టెన్ ప్రమాణ ఉత్సవాలను చేశారు. తోటి విద్యార్థుల కేరింతల మధ్య అభినందనలు అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దపల్లి కలెక్టర్‌ను కలిసిన నగర కమిషనర్

నవతెలంగాణ-గోదావరిఖని:



పూలమొక్క అందజేస్తున్న కమిషనర్

రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్‌గా ఇటీవల భాద్యతలు స్వీకరించిన సిహెచ్.నాగేశ్వర్ సోమవారం పెదపల్లిలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు మొక్కను అందజేశారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమీషనర్ త్రయంబకేశ్వర్ ఉన్నారు.

వర్కర్స్ యూనియన్ 16వ కేంద్ర మహాసభలను విజయవంతం చేయాలి

• యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

నవతెలంగాణ-గోదావరిఖని:



మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 16వ కేంద్ర మహాసభలు గోదావరిఖనిలో ఆగస్టు 25 నుంచి 27 వరకు జరుగుతాయని మహాసభలను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్లో జరిగిన ఏఐటీయూసీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 25 న సాయంత్రం 4 గంటలకు ప్రదర్శన, 5 గంటలకు గోదావరిఖని చౌరస్తాలో బహిరంగ సభ జరుగుతుందని దీనిని రామగుండం రీజియన్ పరిధిలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, ఆరెల్లి పోషం, రంగు శ్రీనివాస్, కే.స్వామి, ఉప్పులేటి తిరుపతి, తాని రాజబాబు, సూర్య రమేష్‌గౌడ్, నరేష్ , రాజు, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ముత్తారం:



మాట్లాడుతున్న నాయకులు

ఈ నెల 18న గౌడ జాతి ఆణిముత్యం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతిని ముత్తారం మండలంలోని గౌడ జన బంధువు లంతా అన్ని వర్గాల వారిని కలుపుకొని ఒక పండగ వాతావరణంగా జయం తిని విజయ వంతం చేయాలి గౌడ సంఘం నాయకులు రవితేజ గౌడ్ పిలుపునిచ్చారు. గౌడ సంఘం నాయకులు కోల విజయ్, తాళ్లపల్లి విష్ణు వర్ధన్, దాసరి చంద్రమౌళి, బుర్ర రవీందర్, మల్యాల స్వామి, భూషణవేణ దేవేందర్, గడ్డం సంపత్, గోపగోని తిరుపతి, మొగిలి, నేరెళ్ల కుమార్, అగ్గి రవీందర్, బొంగోని కుమార్, గోపగోని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-రాయికల్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ-తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా వృద్ధులు, వికలాంగుల, ట్రాన్స్ జెండర్ ఆరోగ్య సంరక్షణ,సంచార వాహనం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలతో ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలో ఇందిరా నగర్,వడ్డెర కాలనీ లో ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకంలో రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి మంచాలకృష్ణ ,రెడ్ క్రాస్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ పర్యవేక్షణలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. మున్సిపల్ చైర్మెన్ మోర హన్మాండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమేదేవి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రాణి, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కౌన్సిలర్ సాయి కుమార్,త్ శ్రీధర్ రెడ్డి,మ్యాకల కాంతారావు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలోని 4,5 వార్డుకు చెందిన 40 మంది యువకులు,మహిళలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి,వల్లకొండ మహేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

లైబ్రేరీయన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:



గోదావరిఖని శాఖ గ్రంథాలయ లైబ్రేరీయన్ యం.భారతి ఇటీవల విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రంథ పాలక పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా సోమవారం పాఠకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, పూలమొక్క అందజేసి, అభినందించారు. గ్రంథాలయ పురోభివృద్ధికి భాధ్యతల్లో భారతి అందిస్తున్న సేవలను కొని యాడారు. సీనీయర్ పాఠకుడు మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సంఘాల సలహదారులు దయానంద్ గాంధీ, గ్రంథాలయ పాఠకులు రాజు, మోహన్, రాజేష్, వంశీ, శంకర్, ప్రవీణ్, తిరుపతి, కిషోర్, క్రాంతి, రమేష్, సంతోష్, వినోద్ తదితరులున్నారు.

బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులుగా నార్కుల్ల మోహన్‌రావు

నవతెలంగాణ-గోదావరిఖని:



నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులుగా నార్కుల్ల మోహన్ రావు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆయనను నియమిస్తూ నియామకపు పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అదర్ సండే సమ్మారావు, తోడేటి శంకర్‌గౌడ్, చెలకలపల్లి శ్రీనివాస్, నారాయణ దాసు మారుతి, వీరయ్య, రాజేశ్వర్‌రావు, దొమ్మేటి వాసు, కాంపల్లి సతీష్ తదితరులున్నారు.

అందరూ కలిసి పని చేయాలని ఆదేశాలు

• రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:

బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కొంతమంది నాయకులు సిద్ధపడడం, వారితో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొప్పుల ఈశ్వర్ వారితో మాట్లాడటం జరిగిందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటిచందర్ తెలిపారు. ఇందులో ఏటువంటి లోపాయి కార ఒప్పందాలు లేవని ఆయన స్పష్టం చేశారు. కొంత మంది సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తూ తమ నాయకుల గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు.

ముందస్తుగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గోదావరిఖని:



జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న మహిళా కార్మికులు

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 2, 2ఎ, 11ఎ, ఓసిపి 5, వర్క్‌షాప్‌లలో కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి రసమల్ల కిరణ్, కొండ శ్రీనివాస్, పార్టీ నాయకులు వేముల సంపత్ ఆధ్వర్యంలో వేర్వేరుగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ జన్మదిన వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో ఎం.మల్లేష్, డి.కిష్టయ్య, రాజిరెడ్డి, సిహెచ్.జంపయ్య, రఘు, సంపత్, యాకుబ్ పాషాతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

బీసీ కులవృత్తులకు చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి కొప్పుల

నవతెలంగాణ-ధర్మపురి

అన్ని వర్గాలు బాగుం డాలన్న గొప్ప లక్ష్యమేతో సీఎం కేసీఆర్ నిరాదరనకు గురవు తున్న చేతి కులవృత్తుల వారికి బీసీ బంధు పథకం అమలు చేశారని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం బీసీ బంధుపథకాన్ని స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్‌లో మంత్రి కొప్పుల, కలెక్టర్ యస్మిన్ భాషా,జెడ్పి చైర్ పర్సన్ దావా వసంతలతో కలిసి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మొదటి దశలో మంజూరైన 400 మందికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో డీసీఎమ్మెస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్, ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, జడ్పీటీసీ బత్తిని అరుణ, మునిసిపల్ చైర్‌పర్సన్ సంఘీ సత్యమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ - కథలాపూర్



మండలంలోని సిరికొండ గ్రామంలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పాల్గొని ప్రసంగించారు. కార్యకర్తల సమిష్టి కృషితోనే పార్టీ గెలుపు సాధ్య మౌతుందన్నారు. అనంతరం బీసీ, సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎంపీపీ జవ్వాజి రేవతి, జెడ్పీటీసీ నాగం భూమయ్య, మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోకపపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య గంగాధర్, వైస్ చైర్మన్ దేవేదర్, మండల అధ్యక్షుడు గనగ్ ప్రసాద్, నాగేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు.

గంజాయి మాఫియాను అరికట్టండి

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో యువత గంజాయి వైపు మరలకుండా చర్యలు తీసుకో వాలని, అలాగే గంజాయి మాఫి యాను అరికట్టాలని గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస రావును అఖిలభారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రామగుండం నగర సమితి పక్షాన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కపురి సూర్య కోరారు. గోదావరిఖని ఎసిపిగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న తులా శ్రీనివాస రావును ఆయన సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి మాఫియాను అరికట్టాలని, అలాగే అమా యకపు యువత చెడు మార్గాల వైపు పయనించకుండా, గంజాయికి అలవాటు కాకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని ఏసిపిని కోరారు. కలిసిన వారిలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి ఆసాల నవీన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం, వినయ్, దబ్బేటి గోపికృష్ణ తదితరులున్నారు.

